25-04Pg1exHMNWJQEBPRCKLT.qxd:25-04Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 5:57 AM Page 1


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 83 పేజీలు: 16 వెల: 6.50





25-4pg2exHMNWJQE.qxd:25-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:21 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసి పహల్గాం ఉగ్రదాడి వివరాల నివేదిక ఇస్తున్న హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగమంత్రి జయశంకర్‌లు

# ప్రధాని మోడీ సభకు భారీ ఏర్పాట్లు

>> జంక్షన్, గోరంట్ల, లామ్‌తాడికొండ క్రాస్‌రోడ్లు, పెదపరిమి మీదుగా వచ్చేవారు ఇ6, ఎన్11, ఇ8, ఎన్10 రహదారుల ద్వారా వేదిక వద్దకు చేరతారు. నరసరావుపేట, సత్తెనపల్లి, అమరావతి, గుంటూరు, పెదమద్దూరు, వైకుంఠపురం, హరిశ్చంద్రపురం, దొండపాడు మీదుగా వచ్చేవారు ఇ3, ఎన్11, ఇ8 రహదారుల ద్వారా వేదిక వద్దకు చేరతారు.

**నేడు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని ఆహ్వానించనున్న చంద్రబాబు దంపతులు!**

సిఎం చంద్రబాబు శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చంద్రబాబు వెంట ఆయన అర్థాంగి నారా భువనేశ్వరి కూడా ఢిల్లీ వెళ్లనున్నారు. చంద్రబాబు దంపతులు రేపు మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరి వెళతారు. అనంతరంసాయంత్రం 4:30 గంటలకు మోదీతో సమావేశం అవుతారు. మే 2వ తేదీని రాజధాని అమరావతిలో చేపట్టనున్న కార్యక్రమానికి ప్రధానిని అధికారికంగా ఆహ్వానించడమే ఈ భేటీ ప్రధాన అజెండాగా తెలుస్తోంది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంకల్పించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా మే 2వ తేదీన అమరావతిలో నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, పనులకు శంకుస్థాపన చేయాల్సిందిగా ప్రధాని మోదీని చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనలో కోరనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు శ్రీకారం చుట్టాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అమరావతిలో జరగనున్న బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పి.నారాయణ మీడియాకు వెల్లడించారు. సభా స్థలికి ప్రజలు సులభంగా చేరుకునేందుకు జాతీయ రహదారికి అనుసంధానంగా 8 రోడ్లను, వాహనాల పార్కింగ్ కోసం 11 విశాలమైన ప్రదేశాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సభా ప్రాంగణంలో మొత్తం మూడు వేదికలను ఏర్పాటు చేయనున్నామని, ప్రధాన వేదికతో పాటు మరో వేదికపై రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు, మహిళలు, రాజధాని పరిరక్షణ, ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులు ఉంటారని మంత్రి నారాయణ వివరించారు. అంతేకాకుండా హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు సుమారు 1.1 కిలోమీటర్ల మేర ప్రధాని మోదీ రోడ్ షో కూడా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన, ప్రధానితో భేటీ అనంతరం మే 2 నాటి కార్యక్రమంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# పహల్గాం దాడికి నిరసనగా దేశవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ

## ఎఐసిసి వర్కింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** జమ్ము కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇందులో పాకిస్థాన్ ప్రధాన సూత్రధారని దుయ్యబట్టింది. ఇది నేరుగా ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించిన కాంగ్రెస్, ఉగ్రదాడిపై సమగ్ర విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఐక్యంగా ఉండాల్సిన ఇలాంటి సమయంలో విభజనను ప్రోత్సహించేలా బిజెపి వ్యవహరిస్తుందని విమర్శించింది. జమ్ము కశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో కాంగ్రెస్ అత్యున్నత విధాయక మండలి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించింది. ఇందులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పాల్గొన్నారు. సీడబ్ల్యూసీ వివరాలను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో 25న అంటే శుక్రవారం దేశవ్యాప్తంగా కొవ్వత్తులతో ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. త్వరలో ప్రారంభమయ్యే అమర్

నాథ్ యాత్ర నేపథ్యంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలని సూచించారు. కాంగ్రెస్ డిమాండ్‌ను అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ అంశం తీవ్రత దృష్ట్యా దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరు కావాలని ఆశిస్తున్నాం. ఇది నేరుగా మన ఐక్యత, భద్రతపై దాడిగా భావించాలి. ఈ క్రమంలోనే దాడిపై అన్ని కోణాలపైనా సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించామని కాంగ్రెస్‌నేత పవన్ ఖేడా తెలిపారు. మరోవైపు జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అ ఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన పార్లమెంటు భవనంలో ఈ భేటీ జరగనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఉగ్రదాడి ఘటన, తీసుకున్న చర్యలను కేంద్ర ప్రభుత్వం వివరించనుంది. ఉగ్రదాడి ఘటనపై అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేసిన నేపథ్యంలో ఈ భేటీ జరగనుంది.

# పుణ్య స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** పుణ్య స్నానానికి వెళ్లి ఇరువురు మృతి చెందినఘటన వెలుగులోకి వచ్చింది. ఏలేశ్వరం మండలంలోని ఎర్రవరం జాతీయ రహదారి సమీపంలో ఏలేరు కాలువలోకి స్నానానికి దిగి అమ్మమ్మ మనవడు మృతి చెందిన సంఘటన గురువారం తెలిసింది. ఈ మేరకు ఏలేశ్వరం ఎస్సై ఎన్. రామలింగేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన అరటకోట్ల సత్యవతి (52) తన కూతురి కొడుకు ఆయన ఐదో తరగతి చదువుతున్న గోర్స వీర మనోజ్ (12)ను తీసుకుని బుధవారం సాయంత్రం ఏలేరు కాలువలో స్నానానికి దిగింది. ప్రమాదవశాస్తూ కాలువలో పడిఊపిరి ఆడక పోవడంతో ఇద్దరు మునిగి చనిపోయారని తెలిపారు.గురువారం సత్యవతి మృతదేహం నీటిలోతేలింది. స్థానికులుగుర్తించి గుర్తు తెలియని మృత దేహంగా పోలీసులకు ఫిర్యాదుచేశారు. కాలువ గట్టుపై ఇరువురి చెప్పులు ఉండడం వలన అనుమానం వచ్చి గాలింపు చర్యలు చేపట్టగా మనోజ్ మృతదేహం లభించింది. వీరి ఇంటి సమీపంలో ఉన్న గ్రామ దేవత ఉత్సవాలు ఉండడంతో పవిత్ర స్నానం చేసేందుకు ఏలేరు కాలువలో స్నానానికి బుధవారం సాయంత్రం వెళ్ళినట్టు కుమార్తె గోర్స రమణమ్మ తెలిపింది. రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# భారత్‌పైనా పాక్ ఆంక్షలు!

## జలయుద్ధాన్ని ప్రకటిస్తున్న భారత్: పాక్ ఆరోపణలు

**న్యూఢిల్లీ:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో వాఘా బోర్డర్‌ను మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. నేషనల్ సెక్యూరిటీ కమిటీ(ఎన్ఎస్సీ) సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. కశ్మీర్‌లో జరిగిన దాడి తర్వాత భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్ అత్యవసరంగా ఎన్సీసీ మీటింగ్‌ను నిర్వహించింది. పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది. ఆ భేటీలో టాప్ సివిల్, మిలిటరీ నేతలు పాల్గొన్నారు. పెహల్గామ్ ఘటన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలకు కౌంటర్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. పాక్ ప్రధాని కార్యాలయం తన ప్రకటనలో ప్రాంతీయ భద్రతా, జాతీయ భద్రతా పర్యావరణం గురించి పేర్కొన్నది. 1972లో కుదిరిన సిమ్లా ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. దీంతో వాఘా బోర్డర్‌ను మూసివేశారు. పాక్ తీసుకున్న నిర్ణయాలు ఇవే. సింధూ జలాల ఒప్పందం రద్దును వ్యతిరేకించిన పాకిస్తాన్. నీటి మళ్లింపును యుద్ధ చర్యగా భావిస్తామని పేర్కొంది. వాఘా బోర్డర్ మూసివేస్తున్నట్లు తెలిపిన పాక్ సార్క్ వీసా మినహాయింపులు భారత్‌కు కూడా తాము రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. పాక్‌లో ఉన్న భారతీయులు 48 గంటల్లో వెళ్లిపోవాలి. పాక్‌లో భారత హై కమీషన్ సభ్యుల సంఖ్య 30కి కుదిస్తున్నట్లు తెలిపింది. భారతీయ విమానాలకు తక్షణమే పాక్ ఎయిర్‌స్పేస్ మూసివేస్తున్నట్లు ప్రకటించిన పాక్ భారత్‌తో అన్ని రకాల వాణిజ్యం నిలిపివేస్తున్నట్లు తెలిపింది. పెహల్గామ్ దాడిలో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు చూపాలని పాకిస్థాన్ కోరింది. ప్రపంచ దేశాలకు ఆ ఆధారాలను వెల్లడించాలని పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ ధర్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇతరులతో కలిసి మాట్లాడారు. శ్రీనగర్‌లోకి కొందరు విదేశీయులు ఆయుధాలతో ప్రవేశించారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని డిప్యూటీ ప్రధాని దార్ తెలిపారు. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆ వ్యక్తులను శ్రీనగర్‌లో దాచినట్లు పాక్ డిప్యూటీ పిఎం ఆరోపించారు. భారతీయ నిఘా సంస్థలు విదేశీయులకు సపోర్టు ఇస్తున్నాయని, ఆ విదేశీయులు భారత్‌కు ఐఈడీలు సరఫరా చేస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఒకవేళ భారత్ తమపై ఎలాంటి చర్యలకు దిగినా, దాన్ని ఎదుర్కొనేందుకు పాక్ సైనిక దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి భారత్ జలయుద్ధానికి పాల్పడుతోందని వ్యాఖ్యానించింది. భారత్ నిర్ణయాన్ని చట్టవిరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో జరిగిన ఈ ఒప్పందం నుంచి భారత్ ఏకపక్షంగా బయటకు రాలేదని తెలిపింది. సింధూ జలాల్లోని ప్రతి నీటి బొట్టుపై తమకు హక్కు ఉందని వ్యాఖ్యానించింది. ఈ చర్యను చట్టబద్ధంగా సవాల్ చేస్తామని ప్రకటించింది.

# నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిందే

>> ఆచరిస్తారని అడిగి మరీ ఉగ్రవాదులు ఘోరంగా, కిరాతకంగా తుపాకీగుళ్లతో చంపేశారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికో ఇక్కడికి రాలేదు. ఆ కుటుంబాలకు, ఆ బిడ్డలకు తోడుగా ఉంటామని భరోసా కల్పించేందుకే తాను కావలికి రావడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం ఉందని ఈ భరోసాతోనే పర్యాటకులు కాశ్మీర్ అందాలను చూసేందుకు వెళుతున్నారని పవన్‌కల్యాణ్ తెలిపారు. 1986-89 మధ్యకాలంలో సినిమా షూటింగ్‌ల కోసం తాను కాశ్మీర్‌కు ప్రతి సంవత్సరం వెళ్లేవాడినన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఉగ్రవాదులు దారుణాలకు తెగబడడంతో వారిని పూర్తిస్థాయిలో ఏరివేయాల్సిన సమయం మళ్లీ ఆసన్నమైందన్నారు. ఉగ్రవాదుల దారుణాలపై మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేస్తారన్నారు. విశాఖపట్నానికి వెళ్లి అక్కడ పరామర్శించి వస్తానన్నారు. ఉగ్రవాదుల అణచివేతకు భారతప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. ఈ సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఆర్టీసి ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో పాక్ హైకమిషన్‌వద్ద నిరసన ప్రదర్శన

**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల భారీగా జనం గుమిగూడి నిరసన తెలిపారు. భారత్‌లో ఉగ్ర దాడులకు పాల్పడుతున్న ఆ దేశంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ భారీ నిరసన నేపథ్యంలో పాకిస్థాన్ హైకమిషన్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా పోలీస్ బలగాలను మోహరించారు.

జాతీయ జెండాలను చేతపట్టి నిరసన చేస్తున్న జనాన్ని శాంతింపజేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య దౌత్య సంబంధాలు మరింతగా దెబ్బతిన్నాయి. పాకిస్థాన్ ప్రభుత్వ అధికారిక ఎక్స్ ఖాతా వినియోగాన్ని భారత్ నిలిపివేసింది. దశాబ్దాల నాటి సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. పాకిస్థాన్ దౌత్య సిబ్బందిని బహిష్కరించింది. భారత్, పాకిస్థాన్ హైకమిషన్లలోని సిబ్బంది సంఖ్యను 55 నుంచి 30కు తగ్గించింది.

మరోవైపు ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ నుంచి రక్షణ, నౌకాదళం, వైమానిక సలహాదారులందరినీ భారత్ బహిష్కరించింది. వారంలోగా దేశం విడిచి వెళ్లాలని వారికి సూచించింది. అలాగే ఇస్లామాబాద్ లోని భారత హైకమిషన్ నుంచి సైనిక సలహాదారులను ఉపసంహరించింది. ఇరు దేశాల రాయబార కార్యాలయాల్లో సేవా సలహాదారులకు కేటాయించిన ఐదుగురు సహాయక సిబ్బందిని కూడా భారత్ రీకాల్ చేసింది.

# గోపి అరెస్ట్

>> రజినిపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలోనే గోపీని అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో అతడిని ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. క్రషర్ యజమానిని బెదిరించారని గోపీపై ఆరోపణలు రావడంతో అరెస్టు చేశారు. ఈ కేసులో అతడు ఏ3గా ఉన్నారు. గోపీని తదుపరి చర్యల నిమిత్తం ఏపీ తరలించనున్నట్లు సమాచారం. ఆయనను విచారణ అనంతరం రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

**తేది : 25-04-2025, శుక్రవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**చైత్రమాసం, ఉత్తరాయణం,**
**వసంత ఋతువు, కృష్ణ పక్షం**
కృ.ద్వాదశి ఉ.11.45
పూర్వాభాద్ర ఉ.8.53
వర్జ్యం మ.3.34-సా.5.13
దు.ఉ.8.19-9.10, 2) మ.12.32-1.23
రాహుకాలం – ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శనం.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**సింహం:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. విందు వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగాలు ఆశాజనకంగా ఉంటాయి. వస్తు సేకరణ.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. శ్రమ తప్పదు. ఆధ్యాత్మిక చింతన.

**మకరం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాల విషయంలో జాగ్రత్త అవసరం. ఉద్యోగాలలో చికాకులు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మానవీయ కోణం ప్రధానం

>> దోహదపడుతుంది. రాష్ట్రంలో ఈ అంశంపై ఇప్పటికే 200 లకు పైగా కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి 9000 మందికి పైగా అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి ప్రభుత్వ శాఖలోను నూతన ఆలోచలను వెలికి తీసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ) మరియు సంబంధిత సాంకేతికతలు వినియోగపడతాయి.

**రెండు రోజుల పాటు వర్క్‌షాప్**

రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో గుడ్ గవర్నెన్స్ కోసం ఎఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఎఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ జరుగుతాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్‌ను అధికారులు పరిశీలిస్తారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ద్వారా నిపుణులు విశ్లేషిస్తారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని వివరిస్తారు. వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు హాజరుకాగా, రెండోరోజు విభాగాధిపతులు పాల్గొంటారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత సాంకేతికతలపై నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల వర్కుషాపు మంచి ప్రయత్నం అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక వినియోగం మరియు కృత్రిమ మేథ ద్వారా సకాలంలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందజేసేందుకు ఈ వర్కుషాపు దోహదపడుతుంది. రాష్ట్రంలో ఈ అంశంపై ఇప్పటికే 200 లకు పైగా కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి 9000 మందికి పైగా అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి ప్రభుత్వ శాఖలోను నూతన ఆలోచలను వెలికి తీసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత సాంకేతికతలు వినియోగపడతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ఐటి కార్యదర్శి, లీని.గి్ర దీ్నగి మాజీ సెక్రటరీ ఆర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ.దేశంలోనే తొలిసారిగా 1996లో ఐటి గురించిన మాట్లాడిన ముఖ్యమంత్రి ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే అన్నారు.రాష్ట్ర స్థాయిలో విజనరీ లీడర్షిప్ ఉండటంతోనే ఇటు వంటి ఇనిషియేటివ్ లకు అవకాశం కలిగింది. గుడ్ గవర్నెన్సులో భాగంగా ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేథ మరియు సాంకేతికత వహించే కీలకత పాత్రను ఆయన వివరించారు..ఈ వర్కుషాపు ప్రారంభానికి స్వాగతం పలికిన కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ద్వారా నాణ్యమైన సేవలను ప్రజలకు అందజేసేందుకు ఈ వర్కుషాపు ఎంతో దోహదపడుతుందన్నారు. శిక్షణ అనేది నిరంతరమైన ప్రక్రియ అని, దాదాపు 300కు పైగా యూజ్డు కేసులను ఈ వర్కుషాపులో వివరించడం జరుగుతుందన్నారు. టూ వే కమ్యునికేషన్ విధానంలో ఈ వర్కుషాపు నిర్వహించడం జరుగుతుందని, అధికారులకు తలెత్తే సందేహాలను, సమస్యలను నివృత్తి పర్చుకునేందుకు ఈ వర్కుషాపు ఎంతగానో దోహదపడుతుంది, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ వర్క్‌షాప్‌కు సిఎస్, డిజిపి, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్,వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్ హాజరయ్యారు .



న్యూఢిల్లీలో గురువారం పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అయిన దృశ్యం

# తిరుపతిలో హై అలర్ట్!

>>యాత్రికుల వసతి సముదాయాలు, స్టార్ హోటళ్లు, నగరశివార్లలోని స్టార్ హోటళ్లు, స్టేహోమ్‌లు, లాడ్జీలు ఇలా దాదాపు వెయ్యిమంది పోలీసులు తనిఖీల్లో నిమగ్నమయ్యారు. తిరుమలకు వచ్చే అలిపిరి తనిఖీ కేంద్రంలోనేగాక ఘాట్‌రోడ్ల మధ్యలోనూ, తిరుమలలోనూ యాత్రికుల వసతి సముదాయాలు, ఆర్టీసి బస్టాండు, పాపవినాశనం, గోగర్భం, పసుపుధార,కుమారధార జలాశయాల ప్రాజెక్టులు ఉన్న అటవీప్రాంతాలను జల్లెడ పడుతూన్నారు. అనంతపురం రేంజి డిఐజి బాజ్‌పేయి షిమోషి ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో అడిషనల్ ఎస్పీలు రవిమనోహరచారి. వెంకట్రావు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రలు నిశితంగా భక్తులను తనిఖీ చేస్తున్నారు. వాహనాల్లో వస్తున్న వారు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, వారి ఆధార్‌కార్డులను పకడ్బందీగా తనిఖీ చేసి పంపుతున్నారు. ఉగ్రముప్పు పొంచి ఉందనే నిఘా వర్గాల హెచ్చరికలతో తనిఖీలు ముమ్మరం చేశారు. సాధారణంగానే మూడంచెల తనిఖీలు జురుగుతుంటాయి. ఈ హెచ్చరికల నేపథ్యంలో ముష్కరుల కోసం పోలీసులు జల్లెడపడుతున్నారు. తిరుమలకు వస్తున్న భక్తులను మాత్రం మరింతగా అలర్ట్‌గా తనిఖీ చేస్తున్నారు.అలిపిరి వద్దనుండే భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడంతోబాటు ఘాట్‌రోడ్లలో మధ్యలోనూ వాహనాల తనిఖీ జరగడం మరింతగా అప్రమత్తమయ్యారు. తిరుమల ఘాట్‌రోడ్లపై విజిలెన్స్ మరింత ఫోకస్ పెట్టింది. ఏ మాత్రం అనుమానం ఉన్నా వారి గుర్తింపుకార్డులు, ఆధార్‌కార్డులను ప్రత్యేక యాప్‌లద్వారా తనిఖీ చేస్తున్నారు.ఎవరైనా అనుమానంగా కనిపిస్తే విచారణ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. తిరుమలలో 90వేలమంది వరకు యాత్రికులు ఉంటున్నందున ప్రధాన ప్రాంతాలు, అతిధిగృహాలు, శ్రీవారి ఆలయం పరిసరాలు, ఆలయ మాఢవీధులుల్లో పోలీసులు, విజిలెన్స్ నిఘాతో బాటు ఆక్టోపస్ బలగాలు మొహరించి కాపలా కాస్తున్నారు. తిరుమలను గతంలో ఎన్నడూలేని విధంగా హైఅలర్ట్ జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా, అనుమానితులను విచారణ చేసిన తరువాతే పంపాలని కూడా పోలీసు ఉన్నతాధికారులనుండి స్పష్టమైన ఆదేశాలందాయి.

# ఊహించని రీతిలో శిక్షిస్తాం

>> నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ తమకు అండగా నిలిచారని అన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలుకొట్టలేరని మోడీ స్పష్టం చేశారు. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసే సమయం వచ్చింది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్లమంది ప్రజలు విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి ట్రాక్‌చేసి శిక్షిస్తామని భారతీయులకు హామీ ఇస్తున్నానని మోడీ పేర్కొన్నారు. ఈ విపత్కర స్థితి ఎదుర్కొనేందుకు దేశం మొత్తం ఏకతాటిపై ఉందని అన్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు జరిపిన దాడిలో 26 మంది మరణించిన విషయం తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు ముష్కరులు.

# పహల్గాం దాడిపై విదేశీ మద్దతు కూడగడుతున్న భారత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జర్మనీ, జపాన్, పోలాండ్, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఖతర్‌తో సహా అనేక దేశాల రాయబారులతో విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌత్ బ్లాక్‌లోని కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. పహల్గాం దాడి ఘటన ఆయా దేశాల రాయబారులకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వివరించారు. పాక్ అండతో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డ తీరును ఆయా దేశాలకు వివరించి దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు ఉగ్రదాదుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది. చైనా, కెనడాతో సహా జీ20 దేశాలు, ఎంపిక చేసిన దేశాల రాయబారులకు పహల్గాం ఉగ్రవాద దాడి గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖ వివరించింది. సమావేశం దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగింది. పహల్గాంలో ఉగ్రవాదులు ఎలా మారణకాండ సృష్టించారో వివరించి.. అంతర్జాతీయంగా ఆయా దేశాల మద్దతును కూడగట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ అత్యున్నత దౌత్యవేత్త సాద్ అహ్మద్‌ను సైతం పిలిపించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం ఆయనకు 'పర్సన్ నాన్ గ్రాటా' నోట్‌ను జారీ చేసింది. పర్సన నాన్ గ్రాటా అంటే ఒక దౌత్యవేత్త లేదంటే.. ఓ విదేశీ వ్యక్తికి ఒక నిర్దిష్ట దేశంలో ప్రవేశం లేదంటే.. బస నిరాకరించినట్లుగా అర్థం. భారతదేశం ఈ నోట్‌ను పాకిస్తాన్ దౌత్యవేత్తలకు అందజేసింది. వారంతా వారంలోగా భారత్‌ను విడిచి వెళ్లాల్సి ఉండనున్నది. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన సీసీఎస్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా ఇతర సీనియర్ మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉగ్రవాద దాడిని తీవ్రంగా పరిగణించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో నియామకమైన రక్షణ, నావికాదళం, వైమానిక దళ సలహాదారులను పర్సన నాన్ గ్రాటా గా ప్రకటించాలని సీసీఎస్ నిర్ణయించిందని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. ఈ క్రమంలో ఆయా దౌత్యవేత్తలను వారం రోజుల్లోగా భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు.

# విసిగా డాక్టర్ చంద్రశేఖర్

>> యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవిని ఇన్చార్జిలతో నడిపారు. కాగా సదరు వైస్ ఛాన్సలర్ పదవి విషయంలో రాష్ట్రంలోని ప్రముఖుల పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆసక్తితో డాక్టర్ చంద్రశేఖర్‌కు వైస్ ఛాన్సలర్‌గా అవకాశం ఇచ్చినట్లు సమాచారం. రాయలసీమకు చెందిన ఆయనకు వైస్ ఛాన్సలర్ పదవి ఇవ్వడంతో రాయలసీమలోని పలువురు నాయకులు, వైద్యులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమలోని పలు జిల్లాల్లో వైద్య సేవలు అందించిన ఆయన.. గత ప్రభుత్వ హయాంలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అణచివేతకు గురయ్యారు. దీంతో ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు న్యాయం చేసిందనే చర్చ జరుగుతోంది. ఆయన సేవలను గుర్తించి ఆయనకు వైస్ ఛాన్సలర్ పదవి ఇవ్వడం పట్ల డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ పులాల చంద్రశేఖర్ 1960లో జన్మించారు. 1987లో చిత్తూరు జిల్లా రంగరాజపురంలో వైద్యునిగా ప్రస్థానం ప్రారంభించారు. తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలో ఏడు సంవత్సరాలు పనిచేశారు. అటు తరువాత కర్నూలు మెడికల్ కళాశాలలో వివిధ హోదాలలో పనిచేశారు. కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గాను, కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గాను, అడిషనల్ డిఎంఈ గాను పనిచేసి 2023లో పదవీ విరమణ చేశారు. అనంతరం రీ అపాయింట్మెంట్ మేరకు కర్నూలు జనరల్ ఆస్పత్రికి కార్డియాలజీ విభాగం హెచ్ఓడిగా పనిచేస్తున్నారు.

# 26 నుంచి మత్స్యకార భరోసా

>> ఏళ్ల కిందటి వరకు బియ్యం ఇచ్చేవారు. ఆ తర్వాత నగదు అందిస్తూ వస్తున్నారు. అర్హత కలిగిన వారికి మత్స్యకార భరోసా కింద రూ.20 వేల చొప్పున ఇవ్వనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఇంజిన్ తెప్పకు ఆరుగురు, పెద్ద మర పడవలకు 8 మంది ఉంటారు. చేపల వేట నిషేధానికి సంబంధించి గ్రామాల వారీగా ఉద్యోగులకు సూచనలు చేశామని అధికారులు తెలిపారు. మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించి చేపల వేటకు వెళ్తే కేసులు నమోదు చేయడంతోపాటు సంక్షేమ పథకాల లబ్ధికి దూరమవుతారని హెచ్చరించారు. ఈ నెల 26న అమరావతి నుంచి విశాఖ మీదుగా బుడగట్లపాలెం వెళ్లనున్న సిఎం మత్స్యకారులకు భృతిని అందజేసి వారితో ముఖాముఖి నిర్వహించనున్నారు. ప్రజావేదిక నిర్వహణతో పాటు పార్టీ నేతలతోనూ సిఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం తిరిగి విశాఖ మీదుగా అమరావతికి ముఖ్యమంత్రి రానున్నారు.

వనిత
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 83 పేజీలు: 16 వెల: 6.50

## భారత్‌పైనా పాక్ ఆంక్షలు

పహాల్గాం దాడికి నిరసనగా దేశవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ: కాంగ్రెస్

2లో



## ఉగ్రముష్కరులు ఊహించని రీతిలో శిక్షిస్తాం

### ప్రధానిమోడీ హెచ్చరికలు

**మధుబని(బీహార్), ఏప్రిల్ 24:** పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ ముష్కరులకు ఊహించని రీతిలో శిక్షిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని, వారిని మట్టిలో కలిపి సమయం ఆసన్నమైందన్నారు. ఇది పర్యటకులపై జరిగిన దాడి కాదని, భారత్ ఆత్మపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, వెంటాడి భారత్ హతమారుస్తుందని స్పష్టం చేశారు. గురువారం బిహార్ మధుబనిలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న మోడీ, పహల్గాం ఉగ్రదాడిపై తొలిసారి మాట్లాడారు. ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఉగ్రదాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోడీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు.

కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉందని మోడీ తెలిపారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయిందని, ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడని అన్నారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం చేసేందుకు ప్రతి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని చెప్పారు. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని మోడీ హెచ్చరించారు. ఏఉగ్రవాది ఎక్కడ నక్కినాసరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానిమోడీ నొక్కిచెప్పారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్నవారికి కలలోకూడా ఊహించనివిధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. అదే సమయంలో భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని >>2

## కృత్రిమ మేధ వినియోగంలో మానవీయ కోణం ముఖ్యం

### టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్‌లోసేవలు డెలివరీ

### స్మార్ట్ పాలనకు, ప్రాధాన్యం.. త్వరలో భారీ డేటా లేక్: సిఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్ 24 :** పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(కృతిమ మేధస్సు)కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయ కోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని అన్నారు. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని... రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ అంశంపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో జరిగిన వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. 30 ఏళ్లనాడు చేసిన ప్రయత్నంతో నేడు ఎపి టెక్నాలజీలో కీలకంగా ముందుందని ప్రస్తావించారు. మన ప్రభుత్వ వ్యవస్థల్లో మేథాసంపత్తి ఉన్నవారు ఉన్నప్పటికీ ఇంకా పాత విధానాలు అనుసరిస్తున్నారన్నారు. పాలనలో తీరు మారాలన్నారు. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ జరగాలన్నారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ.30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని, దీంతో ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్ దేశానికి ఒక నమూనాగా నిలుస్తుందని, డిజిటల్, డైనమిక్, ప్రజల కోసం పని చేసే పాలనకు ఇది ఆరంభమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత సాంకేతికతలపై నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల వర్కుషాపు మంచి ప్రయత్నయం అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక వినియోగం మరియు కృత్రిమ మేథ ద్వారా సకాలంలో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందజేసేందుకు ఈ వర్కుషాపు >>2

## ప్రధాని మోడీ సభకు భారీ ఏర్పాట్లు

### ఢిల్లీకి వెళ్లి ఆహ్వానించనున్న సిఎం చంద్రబాబు దంపతులు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్ మే 2వ తేదీన ఖరారైంది. ఈ క్రమంలో పర్యటన ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. 15 నిమిషాల పటు రోడ్డుషో, గంట పాటు సాగే ఈ పర్యటనకు అమరావతి చరిత్ర తెలిపే పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ప్రధాని సభకు చేరుకునేందుకు దాదాపు 8 మార్గాలను గుర్తించారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలు విలువ చేసే ప్రాజెక్టు పనులకు మోడీ శంకుస్థాపన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా రాజధాని పనుల పునర్నిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ క్రమంలో అమరావతి పర్యటనకు ప్రధానిని ఆహ్వానించేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం దిల్లీ వెళ్లనున్నారు.

**పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన:**
మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి ప్రధాని చేరుకుని హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్‌కి వస్తారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర 15 నిమిషాలపాటు రోడ్డు షోలో పాల్గొంటారు. 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుంది. అనంతరం అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. సభ అనంతరం అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని 5.20కి గన్నవరం నుంచి దిల్లీకి వెళతారు. ప్రధాని సభ కోసం 3 వేదికలు సిద్ధం చేస్తున్నారు. ప్రధాన వేదికపై మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులవుతారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేశారు. దానిపై 100మందిఉంటారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఒక వేదికఉంటుంది. అమరావతి చరిత్ర, సాంస్కృతిక ప్రాధాన్యం, నిర్మాణ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణ, భూసమీకరణ విధానం వంటి అంశాల్ని ప్రధానికి వివరించేందుకు ప్రధాన వేదికకు వెనకవైపు అమరావతి పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇటు విజయవాడ, అటు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, సత్తెనపల్లి మీదుగా ప్రధాని సభకు చేరుకునేందుకు 8 మార్గాలను గుర్తించారు. మొత్తం 9 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ప్రముఖులు ప్రకాశం బ్యారేజీ, ఉండవల్లి, రాజధానిలోని సీడ్‌యాక్సెస్ రోడ్డు, ఎన్10 రహదారుల మీదుగా వేదిక వద్దకు చేరుకుంటారు. హైదరాబాద్, ఏలూరు, విజయవాడ నుంచి వచ్చేవారు జాతీయ రహదారి బైపాస్ బ్రిడ్జిమీదుగా రాజధానిలోకి ప్రవేశించి ఇ8, ఎన్8 రహదారుల ద్వారా వద్దకు చేరతారు. విజయవాడ నుంచి కనకదుర్గ వారధి, తాడేపల్లి మీదుగా వచ్చేవారు భారతమాత విగ్రహం, ఉండవల్లి సెంటర్, కృష్ణాయపాలెం మీదుగా ఈ8, ఎన్9 రహదారుల్లోకి ప్రవేశించి వేదిక వద్దకు చేరతారు.
గుంటూరు, తెనాలి, మంగళగిరి, ఎర్రబాలెం, కృష్ణాయపాలెం మీదుగా వచ్చేవారు ఇ8, ఎన్9 రహదారుల్లోకి ప్రవేశించి వేదిక వద్దకు చేరతారు. కాజా టోల్‌ప్లాజా సమీపంలోని మురుగన్ హోటల్‌వద్ద ఎన్‌హెచ్16 సర్వీసు రోడ్డు లోంచి, ఎన్‌హెచ్ బైపాస్ జంక్షన్, నిడమర్రు, కురగల్లు మీదుగా ఎన్9 రహదారిలోకి ప్రవేశిస్తారు. గుంటూరు అమరావతి రోడ్డు, ఐఆర్ఆర్ >>2

## ఎసిబి వలలో విద్యుత్ ఎఇ



**మక్కువ ( పార్వతీపురం మన్యం జిల్లా ) :** ఏప్రిల్ 24 ప్రభాతవార్త: అవినీతి నిరోధక శాఖ వలలో మక్కువ మండల విద్యుత్ ఎఇ జి జోగినాయుడు చిక్కారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ బి.వి.ఎస్.ఎస్. రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం విజయనగరానికి చెందిన రైతు బి. నరసింహరాజు (74) మక్కువ మండలంలో నగుళ్ళకు సమీపాన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే పదిహేడు వేలు ఇస్తే గాని విద్యుత్ కనెక్షన్ ఇవ్వనని జోగి నాయుడు భీష్మించాడు. ఈ నేపథ్యంలో సదరు రైతు విజయనగరంలోని ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు ఈనెల 22వ తారీఖున ఫిర్యాదు కూడా చేశారు. ఈక్రమంలో ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి గురువారం సాయంత్రం ఏడు గంటలకు స్థానిక విద్యుత్ కార్యాలయంలోనే పదిహేడు వేల లంచం పుచ్చుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. అనంతరం డీ ఎస్పీ మాట్లాడుతూ జోగి నాయుడిని ఎసిబి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ దాడిలో ఎసిబికి చెందిన శ్రీకాకుళం , విజయనగరం సిఐలు మహేష్, భాస్కరరావు, ఎస్సై వాసు, నారాయణతో పాటు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ముర్ముతో అమిత్‌షా, జైశంకర్‌భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్‌మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26 మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం పాక్‌తో సింధునదీజలాల ఒప్పందం తక్షణమే నిలిపి వేస్తున్నట్లు ప్రకటించింది. పాక్ జాతీయులకు అన్న కేటగిరీల వీసాలు రద్దుచేస్తున్నట్లు కూడా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్‌సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసి వేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలోకేంద్ర హోంమంత్రి అమిత్‌షా కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీకావడం కీలక ప్రాధాన్యతను సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీ ఫోటోలను రాష్ట్రపతి తన ఎక్స్‌ఖాతాలో పోస్టుచేసారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత విదేశాంగశాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపికచేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ సుమారు 30 నిమిషాల పాటుకొనసాగినట్లు సమాచారం.



## ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ విసిగా డాక్టర్ చంద్రశేఖర్

**కర్నూలు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా కర్నూలుకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పులాల చంద్రశేఖర్ ను నియమించారు. ఆ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన ఈరోజు నుంచి మూడు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న హెల్త్ >>2

## మాజీ మంత్రి విడదల రజిని మరిది గోపి అరెస్ట్

**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీకి చెందిన మాజీ మంత్రి విడదల రజిని మరిది గోపిని ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఆయన్ను అరెస్టుచేసి విజయవాడకు తరలిస్తున్నారు. యడ్లపాడులో కంకర క్వారీ యజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేశారని గోపీతో పాటు విడదల >>2

## ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిందే

### ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్


గురువారం కావలిలో మధుసూధన్ భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. చిత్రంలో మంత్రి నాదెండ్ల

**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** భారతదేశంలో ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడిలో అశువులుబాసిన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి ఆనాలవారివీధిలోని నివాసంలో సోమిశెట్టి మధుసూధన్ భౌతికకాయాన్ని గురువారం డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సందర్శించి నివాళులర్పించారు. భౌతికకాయంపై పూలమాల ఉంచారు. భార్య, బిడ్డలను ఓదార్చారు. ఇద్దరు పిల్లలను అక్కునచేర్చుకుని నేను న్నానంటూ భరోసా ఇచ్చారు. దాదాపు గంట పదినిముషాలపాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన దారుణాన్ని అడిగి తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.
మధుసూధన్ దారుణ హత్యోదంతం అత్యంత హృదయవిదారక సంఘటన అని ఆందోళన వ్యక్తంచేశారు. ఉగ్రవాదులు చేసినదాడిని భారతదేశం మర్చిపోద న్నారు. బాధిత కుటుంబసభ్యుల బాధ, వారు అనుభవిస్తున్న మానసిక క్షోభ మాటల్లో చెప్పనలవికాదన్నారు. మాటలు రావడంలేదని అంటూ భావోద్వేగానికి గురయ్యారు. జరిగినసంఘటనను తలచుకుంటే తనకడుపు రగిలిపోతుందని తెలిపారు. పర్యాటకులను మీది ఏమతంఅని, ఏ ధర్మం >>2

## పహల్గామ్ ఉగ్ర దాడితో తిరుమల, తిరుపతిలో హై అలర్ట్!

### తిరుమల ఘాట్‌లో ఆకస్మిక తనిఖీలు


అలిపిరి టోల్‌గేట్‌వద్ద వాహనాల తనిఖీలు చేస్తున్న దృశ్యం

**తిరుమల, ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడితో ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతిలో కేంద్ర నిఘావర్గాలు హైఅలర్ట్ ప్రకటించారు. దీంతో ఉన్నఫళంగా బుధవారం అర్ధరాత్రి నుండి తిరుపతి, తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రంతోబాటు తిరుమల రెండు, మొదటిఘాట్‌రోడ్లులో పలు చోట్ల ,లింకురోడ్డు వద్ద తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ భద్రత సిబ్బంది ఒక్కసారిగా రోడ్లపైకి చేరుకుని ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు.
తెల్లవారుజామున నుండి గురువారం రాత్రి వరకు ఈ తనిఖీలు కొనసాగాయి. పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేసి దేశంలోని ప్రధాన ప్రాంతాలకు రావచ్చనే అనుమానాలతో తిరుమల,తిరుపతిలో పోలీసు అధికారులు హైఅలర్ట్ ప్రకటించి ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా బస్టాండులు, రైల్వేస్టేషన్, విమానాశ్రయం, >>2

## రారెత్తిస్తున్న ఎండలు




**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి.రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు గురువారం 43 డిగ్రీలు పైనే ఉంటున్నాయి. విపరీతమైన ఉక్కపోత అధిక ఉష్ణోగ్రత తోపాటు పెద్దయెత్తున వడగాడ్పులు వీస్తున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా బుధవారం నంద్యాల జిల్లా గోనవరంలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ నెలలో ప్రస్తుతం నమోదైన ఉష్ణోగ్రతే అత్యధికమని ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రకాశం వైఎస్ఆర్ కడప జిల్లా, కర్నూలు, పల్నాడు జిల్లా నెల్లూరు జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, శ్రీకాకుళం,గుంటూరు, ఏలూరు,కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకు 45డిగ్రీల చొప్పున సగటు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంతేకాకుండా వైఎస్ఆర్ జిల్లాలో 28 ప్రాంతాలు, నంద్యాలలో 22, ప్రకాశంలో 17, పల్నాడు 14, కర్నూలు 10, ఇతర చోట్లతో కలుపుకుని 135 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు కూర్మనాథ్ తెలిపారు. గురువారం 30 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మరో 29 మండలాల్లో వడగాడ్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## 26 నుంచి మత్స్యకార భరోసా

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకార భరోసాను ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు సిఎం చంద్రబాబు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమాన్ని సిఎం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని స్వయంగా సిఎం అందజేయనున్నారు. 'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు ఈ విషయం వివరించారు. రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచారు. ఇప్పటికే ప్రభుత్వం మంత్రివర్గంలో ఆమోదించి ఉత్తర్వులు జారీ చేసింది.రొయ్యలు, చేపలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. ఇందుకు 2 నెలల సమయం పడుతుంది. తద్వారా ఇవి మత్స్యకారుల ఉపాధికి దారి చూపుతాయి. ఈ కారణంతోనే ఏటా చేపల నిషేధం అమలులో ఉంటుంది. ఈ సమయంలో మర, ఇంజిన్ బోట్లు వేటకు దూరంగా ఉండాలి. కర్ర తెప్పలకు ఎలాంటి ఆంక్షలు ఉండవు. మత్స్యకారులు నిబంధనలు అతిక్రమించకుండా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేస్తుంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 15 >>2

# వార్త

నేరం చేసిన వాడిని శిక్షించడమే ప్రధానం కాదు. ఆ నేరం చేయడానికి ఏ పరిస్థితులు అతన్ని పురికొల్పాయో వాటిని తొలగించడం ప్రధానం.

-ఎమ్.ఎస్.రాయ్

## తెలుగును నిర్లక్ష్యం చేయెుద్దు

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించి పెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియనివిషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడం విద్యారూపంలో అందించే ప్రయత్నం చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోయాయి. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ, ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాషను తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమావాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇదంతా తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తిచేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ మరొకపక్కతెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. ఇప్పుడు కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా తెలుగుకు బదులు సంస్కృత భాషను ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడంపట్ల తెలుగు భాషాప్రియులు ఆవేదన చెందుతున్నారు. పాఠశాల స్థాయిలో ఒక సబ్జెక్టుగా ఉన్న తెలుగుకు ఆపై ఉన్నతస్థాయి చదువుల్లో ఎలాంటి చోటు లేకుండాపోయింది. కేవలం మార్కుల కోసమే ఇంటర్మీడియేట్ స్థాయిలో తెలుగు స్థానంలో మరొక భాషను ఎంచుకునే ధోరణులు పెరిగిపోవడంతో విద్యార్థులకు ఏ భాషారాని పరిస్థితినెలకొంది. తాజాగా ప్రభుత్వజూనియర్ కళాశాలలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ ఇంట ర్‌బోర్డు నిర్ణయించింది. దీంతో ఇంటర్మీడియేట్ స్థాయి నుంచే తెలుగు పూర్తిగా కనుమరుగైపోతుందనే ఆందో ళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు అన్ని ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడి యేట్ కాలేజీల్లో మార్కుల కోసంఅంటూ పిల్లలను సంస్కృతం, ఇతర భాషలవైపు మళ్లిస్తున్నారు. మాతృభాషను పూర్తిగా విస్మరిస్తున్నారు. పోని ఆ భాషలైనా సమగ్రంగా నేర్చుకునే విధంగా బోధిస్తున్నారంటే అదికూడా లేదు. బట్టీ పట్టిన పది, పన్నెండు పదాలను పరీక్షల్లో రాసి మమ అనిపించినా నూటికితొంభై మార్కులకుపైగా వేసేస్తున్నారు. వాస్తవంగా ఆ భాషల్లో సొంతంగా నాలుగైదు వ్యాఖ్యలు సమగ్రంగా రాయడం, చదవడం రావడం లేదు. ఇది అందరికి తెలిసిందే. ఆసక్తి మేరకు ఏ భాష అయినా నేర్చుకోవచ్చు. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ కేవలం మార్కుల కోసమే అమ్మభాషను కనుమరుగు చేయడం న్యాయం కాదు. అంతేకాదు తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలుగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నదికాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచ బ్యాంకు గ్లోబల్ విలేజ్‌గా మారిపో యిన మాట వాస్తమే కావొచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమి తులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులు పెట్టొదని చెప్పడం లేదు. అన్య భాషలను ద్వేషించమని అనడంలేదు. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం తప్పుకాదు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధనక్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయనే చెప్పొచ్చు. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభు త్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరి పాటి అయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు దేశంలోనే అప్పట్లో రెండో అతిపెద్ద భాషగా గుర్తింపు పొందింది. తమిళ, కన్నడ, మళయా లం వంటి వాడుకలో ఉన్న భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యలేలిన భాషలు క్రమే పీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఇంతటి సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగును 1966 మే పధ్నాలుగు ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులో ఉండాలనినిర్దేశించారు. ప్రాథమిక స్థాయి నుంచే తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నోఉపన్యాసాలు ఇస్తారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగులో తమ భావాలనుస్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేం త పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయ త్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటం నమూషిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా అవి అమలుకు నోచుకోవడం లేదు. పేరుకు అధికార భాషాసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఏవో నామమాత్రపు అధికారాలు తప్ప కనీసం కార్యాలయంలో తెలుగును అమలుచేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికా రాలను కట్టబెట్టలేదు. ప్రభుత్వ శాఖలన్నింటిల్లోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యలకు ఎంతో మేలు జరుగుతుంది. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకోండి, కానీ ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.


# వివాదాల సుడిగుండంలో గవర్నర్ వ్యవస్థ!

*ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ నిర్ణయాలను కేవలం కేంద్రం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ నిరాకరిస్తున్నారు. ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యం మీద దాడి మినహా మరేమీ కాదు. గవర్నర్ల ద్వారా రాజ్యాంగంపై జరుగుతున్న ఈ దాడి సాధారణంగా జరుగుతున్న దాడికాదు. మన లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని తిరగరాయడానికి ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న దాడి. అందువల్ల ఈదాడిని ఇతర అంశాలతో సంబంధం లేకుండా చూడలేం. మన రాజ్యాంగంలోని అన్నిమౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది.*




నాదెండ్ల శ్రీనివాస్

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలూ వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకు చర్చనీయాంశం అవుతోంది. రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమోతోంది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. తరుచూ ఏవో ఒక ప్రకంపనలు చెలరేగుతూనే ఉన్నాయి. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కో రాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదం అవడంతో దేశవ్యాప్తంగా చర్చనడుస్తోంది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీతోసహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు. అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రిమండలిపై, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రుల మండలితో అధికారాన్ని పంచుకుంటారు. ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ అవసరం. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఐదేళ్ల కాలానికి భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కి కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా అధికారుల ద్వారా పరిపాలన చేయవచ్చనేది దీనర్థం. అయితే గవర్నర్ వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానికి పూర్వం అంటే బ్రిటిష్ పాలన నుండే ఉన్నది. అప్పట్లో వైశ్రాయ్ కీలకమైన పదవి. గవర్నర్ కేవలం కార్యనిర్వాహక అధిపతి. బ్రిటిష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశంతో దీనిని కొనసాగిస్తున్నారు. కానీ ఇదే గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్కు ఉంది. అయినా ఆ బిల్లును అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలో గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో గతంలో ఇలాంటి వివాదాలు తారాస్థాయికి వెళ్లాయి. మొన్నటిదాకా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి గవర్నర్ మధ్య వివాదం గతంలో నిత్యకృత్యంలో మారింది. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్‌వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. అయితే ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చినతీర్పు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్. ఎన్.రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్యవ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉందని, గవర్నర్ తన పదవి ద్వారా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించింది.



అలాగే బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది. అలాగే వైస్ ఛాన్సలర్లు, ఇతర విద్యా వ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదన్న సూచన కూడా ఈ తీర్పులో ఉంది. అయితే ఇది కేవలం తమిళనాడు గవర్నర్ విషయంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందనేది న్యాయ నిపుణుల అభిప్రాయం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు, ఫెడ రల్ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ వ్యవహార శైలి మారకపోతే, ప్రజాస్వా మ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దిగజారే ప్రమాదం ఉంది. గవర్నర్ ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, రాజ్యాంగ ప్రమాణాలను గౌరవించే వ్యక్తిగా ఉండాలన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడైన సందేశం. ఈ గవర్నర్ల వివాదమనేది మన తెలుగు నేలను కూడా గతంలో ఆవహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఎపి, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటి వరకు పనిచేసిన గవర్నర్లలో అత్యంత వివాదాస్పదుడు రామ్‌లాల్, 1984లో ఎన్.టి. రామారావు ప్రభు త్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనుమతించిన గవర్నర్‌గా ఆయన చరిత్రలో నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ సారథ్యంలో ఇందిరా గాంధీ అయినా, నేడు బిజెపి సారథ్యంలో నరేంద్రమోడీ అయినా కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థే ఇబ్బందికరంగా మారింది. దాని పర్యవసానంగానే నేడు గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆయా ప్రభుత్వాల నేతృత్వంలో అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయటం లేదు. దీనివల్ల గవర్నర్ వ్యవస్థ రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగిస్తుంది. ఇది రాష్ట్రాల మధ్య విభేదాలకు దారితీస్తుంది. మోడీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకుని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్రమైన దాడి చేయడం 2014నుండి జరుగుతూనే ఉంది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, గోవా, కర్ణాటక, కేరళలో ఈ దాడులను చూశాం. గవర్నర్లకు రా జ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించు కుని వారు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. అందుకే గవర్నర్ పదవి వివాదాస్పదం కాకూడదంటే కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్న ది. రాజకీయ రంగంతో సంబంధం ఉన్న వ్యక్తిని కాకుండా ప్రజా పరిపాలనలో నిష్ణాతులైన వ్యక్తులను నియమించాలి. గవర్నర్ని నియమించే ముందు రాష్ట్రపతి సంబంధిత రాష్ట్రప్రభుత్వ సలహాలను తీసుకోవాలి. ప్రస్తుత రాజకీయాలలో క్రియాశీలకంగా ఉండని వ్యక్తిని నియమించాలని సూచించిన సర్కారియా, పూంఛీ కమిషన్ సిఫార్సులను పాటించాలి. రాష్ట్రపతిని ఎలా అయితే తొలగించడానికి మహాభియోగ తీర్మానం ఉందో అలాంటి పద్ధతిని గవర్నర్ విషయంలో కూడా తీసుకురావాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలలో చొరబడి పెత్తనం చేయకుండా పెద్దరికంతో కేవలం సంతకాలకే పరిమితం చేయాలి. రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాల ఛాన్సలర్లుగా గవర్నర్లు ఉంటున్నారు. ఈ అధికారం వారికి రాజ్యాంగం కల్పించింది కాదు. ఈ అధికారాన్ని వారికి రాష్ట్ర శాసనసభలు, చట్టాలు కల్పించాయి. ఈ అధికారాన్ని కూడా గవర్నర్లు దుర్వినియోగం చేస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ దాడికి ఉపయోగించుకుంటున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ నిర్ణయాలను కేవలం కేంద్రం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ నిరాకరిస్తున్నారు. ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యం మీద దాడిమినహా మరేమీకాదు. గవర్నర్ల ద్వారా రాజ్యాంగంపై జరుగుతున్న ఈ దాడి సాధా రణంగా జరుగుతున్న దాడికాదు. మన లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని తిరగరాయడానికి ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న దాడి. అందువల్ల ఈ దాడిని ఇతర అంశాలతో సంబంధం లేకుండాచూడలేం. మన రాజ్యాంగంలోని అన్నిమౌలిక అంశాలమీద అంటే లౌకికత్వం, ప్రజాసామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాసామ్యం, ఫెడరలిజం మొదలైన రాజ్యాంగ మౌలిక అంశాలన్నింటి మీద జరుగుతున్న దాడిలో ఇదో భాగం. అందుకే ప్రజాస్వామ్యంలో ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజా స్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ అవసరం ఇంకా ఉన్నదా? అని ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ●

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.



ఆడమ్‌స్మిత్

# ప్రజావాక్కు



### ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

ఏప్రిల్ 22వ తారీఖున లష్కర్ ఇ తోయిబా అనే పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదసంస్థ కాశ్మీర్‌లోని పెహల్గామ్ వద్ద విహారయాత్ర కొచ్చిన వారిపై సైనిక దుస్తులు ధరించి విచ్చలవిడిగా కాల్పులు జరపడం వలన కడపటి వార్తలందే నాటికి30మంది చనిపోగా కనీసం20 మందికి గాయాలయ్యాయి. అందులో వారం క్రితం వివాహమైన దంపతుల్లో భర్త చనిపోవడం హృదయాలను ద్రవించివేసింది. ముస్లిములు కాదని నిర్ధారించుకుని మరీ చంపారు. ఉగ్రవాదులు గతంలో ఎన్నోసార్లు దాడి జరిపి అనేక అమాయక ప్రాణాలనుతీసారు. పార్లమెంటు, అక్షర్ ధామ్, పుల్వామా మొదలైన ప్రదేశాలలో ఈ ఉగ్రవాదుల దాడిని చవి చూసాం. ఇంకెంత కాలం ఉపేక్షిస్తూ ఉంటాము. పెహల్గామ్‌లోజరిగిన మారణ కాండ తహావ్వూర్ రాణా అనే ముంబాయిలో పేలుళ్ళ సూత్రధారిని అమెరికా నుండి భారత్ రప్పించి విచారణ జరుపుతుండడమే కారణమని పుకార్లు కూడా వచ్చాయి. ఉగ్రవాదులను వదలి పెట్టబోమని మోడి హెచ్చరించారు. ఏం చేస్తారో, ఏలా చేస్తారో వేచి చూద్దాం.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సామాజిక శాంతితోనే అభివృద్ధి

దేశంలో న్యాయం అందరికి సమానంగా అందాలి. కాని ఉన్న నిజంలో మాత్రం తేడా స్పష్టంగా కనిపిస్తుంది తూర్పు మధ్య భారత్‌ల్లో ఉన్న ఆదివాసుల నుండి పశ్చిమలో ఉన్న దళితుల వరకు మైనారిటీల వరకు ఈ తేడా స్పష్టంగా చూడొచ్చు. దేశంలో 20 శాతం కేసులలో అసలు ట్రయల్ కూడా స్టార్ట్ చేయకుండా జైల్‌లో మగ్గిపోయేట్టు చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ 20 శాతం కేసులు కూడా దాదాపుగా దళిత ఆదివాసీలవి మాత్రమే అంటే అతిశయోక్తి లేదు.

-భారత అవినాష్, జనగామ

### చెట్లను పెంచాలి

మనదేశంలో ఏడుగురికి ఒక చెట్టు ఉండాల్సి ఉండగా ఏడువందల మందికి ఒకటి ఉంది. దీన్ని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఎంతదారుణంగాఉందో అందరూ ఊహించుకోవాలి. ఇకనైనా పర్యావరణ పరిరక్షణకోసం పచ్చదనాన్ని పెంపొందించడం కోసం అందరూ చెట్లను పెంచాలి.

-ఎన్.రాజేష్, హైదరాబాద్

### పాప పుణ్యాలు

**పాప పుణ్యాలు** కృతాయుగం, త్రేతాయుగాల్లో ఉన్నంత మంది మంచివారు. పుణ్యాత్ములు. కలియుగంలో ఉండరు పాపాలు, మోసాలు, అక్రమాలు, అన్యాయాలు చేసేవారే అధికం. అందుకే కలిగియుగాన్ని పాపాలయుగం అని అంటుంటారు. పాపాలు, మోసాలు, చేసి వాటిని పోగొట్టుకోవడానికి తీర్థయాత్రలు చేసూనతగుళ్లు, గోపురాల చుట్టూతిరుగుతూ నదుల్లో మునకవేస్తుం టారు. తిరిగివచ్చాక మళ్లీ పాపాలుచేస్తూ సంపాదించిన పుణ్యాన్ని పోగొట్టుకుంటుంటారు. ఇలాంటి వారేకాక శివమాల, అయ్యప్ప మాలవేసుకుని 40రోజుల పాటు నిష్టగా ఉండేవారు దీక్ష పూర్తయిన మరునాటి నుంచే తమకు పూర్వం ఉన్న వ్యసనాలను కొనసాగిస్తుంటారు. ఇలాంటివారు ఎందరో. అయితే నీతి నిజాయితీలతో తమవృత్తి వ్యాపారాలను నిర్వహిస్తూ పేదలకు సాయంచేస్తూ ఆదర్శంగా జీవించటమే ఉత్తమం.

-మిథునం, హైదరాబాద్

### దడ పుట్టిస్తున్న సుంకాలు

**అమెరికా** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాలు ప్రపంచ దేశాలకు దడ పుట్టిస్తున్నాయి. చిన్న చిన్న కారణాలు చూపి వీసాలు, వగైరా రద్దు చేయడానికి వెనుకాడడం లేదు. వ్యాపారులు, విద్యార్థులుఉద్యోగులపై ఆంక్షల పంజా విసురుతున్నారు. అక్కడ మనవారి పరిస్థితి గందరగోళంగా ఉంది. ట్రంప్ 2.0 హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. అగ్రరాజ్యం గట్టి నిర్ణయాలతో స్థానికులకు కూడా కష్టాలు తప్పడం లేదు. పెద్దన్న దేశం ఆర్థికంగా బలోపేతం కావడానికి భారతీయుల పాత్ర మరువలేనిది. చాలా సంస్థలకు, యుద్ధాలతో సర్వం కోల్పోయిన వారికి, పేద దేశాలకు అదించే నిధులు హఠాత్తుగా నిలిపివేశారని తెలుస్తుంది. అదే జరిగితే ఆకలి, కేకలు ఇంకా ఎక్కువయ్యే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

### ప్రార్థనా సమయంలో మెసేజ్ ఇవ్వాలి

**విద్యార్థులకు** వచ్చే విద్యాసంవత్సరం ప్రార్థనాసమయంలో ప్రతిరోజు ఒక సందేశాత్మకమైన విషయం చెప్పడానికి విద్యా శాఖఆదేశాలు జారీచేయాలి. అందుకోసం ప్రణాళిక రూపొందించాలి. జాతీయ, అంతర్జాతీయ విద్య, ఉద్యోగ, రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సామాజిక, సంస్కృతిక, విజ్ఞానం వంటి అంశాలను విద్యార్థులు తెలుసుకోవడానికి ఒక టీచర్ లేదా ఒక లెక్చరర్‌ను నియమించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దోమకాటు కట్టడితో మలేరియా దూరం!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆడ అనాఫిలిస్ దోమకాటు వల్ల ప్లాస్మోడియం అనబడే పరాన్న సూక్ష్మజీవి మానవ రక్తంలోకి చేరి మలేరియా వ్యాధికి కారణం అవుతుంది. చికిత్సను అశ్రద్ధ చేయడం ప్రాణాంతకం కూడా కావచ్చు. ప్రపంచాన్ని వణికించిన ప్రాణాంతక వ్యాధుల్లో మలేరియా కూడా ఒకటి. నేటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మలేరియా వ్యాధి పేద బడుగు బలహీన వర్గాలను పట్టిపీడిస్తున్నది. ప్రాణాలను సైతం తీస్తున్నది. అధ్యయన వివరాల ప్రకారం ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 229 మిలియన్ల కొత్త మలేరియా కేసులు బయటపడుతున్నాయి. నేడు ఐరాస గుర్తింపు పొందిన మలేరియా రహిత దేశాల జాబితాలో జపాన్, యూఏఈ, శ్రీలంక లాంటి దాదాపు 45 దేశాలు సగర్వంగా కనిపిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో సైతం దాదాపు వందకు పైగా దేశాల 3.3 బిలియన్ల ప్రజలు మలేరియా అంచున కొట్టుమిట్టాడుతుండడం విచారకరం. ఆఫ్రికా దేశాల్లోనే 93 శాతం మలేరియా కేసులు, 94 శాతం మలేరియా మరణాలు నమోదు అవుతున్నట్లు అంచనా. ఐరాస నాయకత్వంలో 2007 నుంచి ప్రతి ఏటా25 ఏప్రిల్ రోజున ప్రపంచ మలేరియా దినం (వరల్డ్ మలేరియా డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 వరల్డ్ మలేరియా డే ఇతివృత్తంగా మలేరియా నిర్మూలన దిశగా కల్పిస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి మలేరియా వ్యాధి నిర్ధారణ, మెరుగైన చికిత్స, తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగ నిర్మూలన వంటి ఇతర విషయాల్లో వచ్చిన విప్లవాత్మక సానుకూల మార్పులతో మలేరియా నుంచి



ప్రజలను కాపాడడం తేలిక అయింది. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల మలేరియా వ్యాధిగ్రస్థులను కాపాడడంతో పాటు ఒక బిలియన్ ప్రజలకు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం విజయవంతంగా జరిగింది. ప్రపంచ దేశాలను జీరో మలేరియా దేశాలుగా ప్రకటించడానికి కావలసిన కృషి నిరంతరం కొనసాగుతున్నది. మలేరియా నిర్మూలన సదుద్దేశంతో ప్రపంచ దేశాలు వడివడిగా సరైన దిశలో అడుగులు వేయడం, మలేరియాను నియంత్రించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం ప్రణాళికాబద్ధంగా, శాస్త్రీయంగా జరుగుతోంది. మలేరియా కట్టడికి పౌర సమాజంతో పాటు ప్రభుత్వాలు కూడా నడుం బిగిస్తేనే ప్రయోజనం ఉంటుందని గమనించాలి. దోమల నిర్మూలన, పరిసరాల శుభ్రత, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్స, నిధుల కేటాయింపు, సామాన్య ప్రజలకు అవగాహన లాంటి చర్యలతో మలేరియా నియంత్రణ సుసాధ్యం కావడం మన అనుభవంలోకి వస్తున్నది. మలేరియా వ్యాధి లక్షణాల్లో జ్వరం, చలి వణుకు, చెమట, తలనొప్పి, అలసట, కండరాల కీళ్ల నొప్పులు, వాంతులు, రక్తహీనత, దగ్గు, కడుపు నొప్పి లాంటివి ఉన్నాయి. డిజిటల్, ఏఐ ఎంఎల్ యుగంలో వేగంగా దూసుకుపోతున్న నవ్య మానవుడు దోమకాటు కారణంగా వచ్చే మలేరియా కోరల్లో చిక్కుకోవడం సోచనీయం. దోమకాటు బారినపడకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు సోకినప్పుడు వెంటనే వైద్య చికిత్స తీసుకోవడం మన కనీస కర్తవ్యం. ఈ విషయంలో పౌరులు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ చర్యలు లాంటివి సమాంతరంగా జరిగితేనే భారతం మలేరియా రహిత దేశాల జాబితాలో చేరుతుందని తెలుసుకుందాం. ●

# అందరికి అందని ఆర్థికాభివృద్ధి

ఐ.ప్రసాదరావు

ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే ఐదోవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది అని ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత పాలకులు ఇకనైనా ప్రజల వాస్తవ పరిస్థితిని గమనించి, ఈ ఆర్థికాభివృద్ధిని బేరిజు వేసుకుని ముందుకు సాగడం ఉత్తమం. ఎందుకంటే ఇటీవల ప్రపంచవ్యాప్తంగా అనేక అంతర్జాతీయ సంస్థలు వివిధ అంశాలపై ప్రకటించిన అనేక ర్యాంకులు పరిశీలిస్తే, మన భారతదేశ వాస్తవ అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనపడుతుంది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల' సాధనలో మనదేశం 109వ స్థానంలో నిలిచింది. మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) లో 134వ స్థానం, సంతోష సూచికలో 126వ స్థానంలో, ఆకలి సూచిలో 105వ స్థానంలో, అవినీతిలో 96వ స్థానంలో, పోషకాహారలోపంలో 111వ స్థానంలో, మహిళా రక్షణలో 128వ స్థానంలో, మల్టీ డైమెన్షనల్ పావర్టీలో 126వ స్థానంలో, లింగ సమానత్వంలో 129వ స్థానంలో, తలసరి ఆదాయంలో 124వ స్థానంలో, అక్షరాస్యత రేటు 80 శాతం లోపు, నిరుద్యోగం దాదాపు 5శాతంతో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో భారత్ ఐదోవ ఆర్థిక వ్యవస్థగా మారటం వల్ల భారతదేశానికి ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలకు కలిగిన ప్రయోజనం ఏమిటి? ఇది మన అందరిని వెంటాడుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నకు బదులేది? నేటి పాలకులు సమాధానం చెప్పాలి. ఇక నేటికీ భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అనేక విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, మౌలిక సదుపాయాలు లేక విలవిలలాడుతున్నారు. దాదాపు ప్రపంచంలోనే ప్రాముఖ్యత కలిగిన వంద విశ్వవిద్యాలయాల్లో మనదేశం నుంచి ఒకటి లేకపోవడం గమనార్హం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి అవుతున్నా, నేటికీ వివిధ ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు సుమారు 70 కోట్ల మందికి పంచుతూ, కనీసం ఒకపూట భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతూ, పేద మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుంది. ద్రవ్యోల్బణం మరింత పెరిగింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మండుతున్నాయి. ఎక్కడ చూసినా నిరుద్యోగం తాండవిస్తుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలులేక వలసల భారతంగా ఉంది. ఇటువంటి



పరిస్థితుల్లో దేశం త్వరలో 'మూడో ఆర్థిక వ్యవస్థగా' మారినా ఎవరికి లాభం? కేవలం ఈ అభివృద్ధి అంతా కొందరి బడా పారిశ్రామికవేత్తలు, సంస్థలకు చెందినదిగా గుర్తించాలి. కార్పొరేట్ వ్యక్తుల అభివృద్ధే దేశాభివృద్ధిగా చెబుతూ పాలకులు ప్రజలను నమ్మించడం ఇకనైనా మానాలి. దేశానికి అన్నం అందించే అన్నదాతలు ఆర్తనాదాలు పాలకులకు వినబడడం లేదు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు కనపడటం లేదు. కేవలం నాలుగురహదారులు, ఆరువిమానాశ్రయాలు, పదంతస్తుల ఆకాశహర్మ్యాలు నిర్మించి, యాభై, డెబ్బై అడుగుల విగ్రహాలు, సందర్శించే దేవాలయాలు, ఆకర్షించే కుంభమేళా వంటివి చేయడం ద్వారా దేశంలో పేదరికం తగ్గుతుందా? పాలకుల్లారా ఆలోచన చేయండి. ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ద్వారా వాస్తవాలు ఎల్లకాలం దాచలేరు. గతంలో 8శాతం, 9శాతం ఉన్న జిడిపి, నేడు 5 నుంచి 6 మధ్య కదలాడుతుంది అని గ్రహించాలి. ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలతో అనేక ఒడిదుడుకులు ఎదురవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇకనైనా పాలకులు పారిశ్రామిక రంగానికి, వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వాలి. గతంలో కంటే కొన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినా, కీలక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరంఉంది. 'చైనా'వలే స్వయంసమృద్ధి సాధించేందుకు కృషి చేయాలి. విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి. నినాదాలు కాదు సరైన నిర్ణయాలు తీసుకోవడం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకు పోకుండా, దేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. కుల, మత, వర్గ, భాషా, లింగ వివక్షతలు తొలగించడానికి కృషి చేయాలి. భారత రాజ్యాంగ ఆశయాలు ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక విధానానికి అనుగుణంగా పాలన చేయాలి. అంకెలు, సంఖ్యలు చూసి మురిసిపోవడం మానాలి. వాస్తవంగా దేశ ప్రజలు తలసరి ఆదాయంపెరిగి, ఆయురారోగ్యాలతో, సంతోషంగా 'ఫిన్లాండ్' వలే ఉండే విధంగా చూసుకోవాలి. వికసిత భారత్, వికసితఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంటే దేశ ప్రజలు అందరూ సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. అంతేకాని కొందరు బడా పారిశ్రామిక సంస్థలు, వేత్తలు, కార్పోరేట్ వ్యక్తుల బిలియనీర్ల సంపదే, దేశ అభివృద్ధి అని నమ్మి, దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారింది అని చెప్పి మురిసి పోవడం చాలా ప్రమాదకరం అని గ్రహించాలి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు 'దేశ ప్రజలు అందరి అభివృద్ధే, దేశాభివృద్ధి' అని నమ్మి ముందుకు సాగడం ఉత్తమం. ●

# పోలవరానికి మేలో విదేశీ నిపుణుల బృందం

## - కీలకాంశాలపై నిర్ణయాల వెల్లడి

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:**పోలవరం ప్రాజెక్ట్‌ను విదేశీ నిపుణుల బృందం మరోసారి వచ్చే నెలలో పరిశీలించనుంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి మార్గదర్శనం చేసేలా కేంద్ర జల్‌శక్తి శాఖ విదేశీ నిపుణులను నియమించిన సంగతి తెలిసిందే. నిపుణులు చార్లెస్ రిచర్ట్ డొన్నెల్లీ,డగ్లస్ హించ్‌బెర్గర్,బ్రియాన్ పాల్,డి.సిస్కోలతో కూడిన ఈ బృందం మే 4 నుండి 8 వరకు ప్రాజెక్ట్‌ను పర్యటించనుంది. ఈ సందర్భంగా గ్యాప్-1 ప్రధాన డ్యాం ఆకృతులు ఖరారవుతాయని భావిస్తున్నారు. ఇప్పటికే దీని ఆకృతులు సిద్దం చేసి పోలవరం అథారిటీ ద్వారా కేంద్ర జలసంఘానికి పంపారు. వీటిపై లోతుగా చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. డయాఫ్రం వాల్ నిర్మించే చోట కొంత మేర బంకమట్టి రీచ్ ఉంది. అక్కడ భూ స్థితిని మెరుగుపర్చాలా లేదా అన్న అంశంపై డిజైన్ కన్సల్టెన్సీ ఆఫ్రి కొన్ని ప్రతిపాదనలు చేసింది. వీటిపై నిపుణుల బృందం నిర్ణయం తీసుకోనుంది. బీ-ఈ ప్రాజెక్ట్‌లో కీలకమైందిగ్యాప్-2 ప్రధాన డ్యాం నిర్మాణం.డయాఫ్రం వాల్ నిర్మించాక ప్రధాన డ్యాం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే డయాఫ్రం వాల్ నిర్మిస్తూనే,సమాంతరంగా ప్రధాన డ్యాం రెండో భాగం కట్టేందుకు ఇప్పటికే నిపుణుల బృందం అంగీకరించింది.నవంబరు నుండి గ్యాప్-2 ప్రధాన డ్యాం నిర్మించాలన్న ఆలోచనతో ఉన్నారు. దీని ఆకృతులపై నిపుణులు చర్చించనున్నారు.

# రాకెట్ కేంద్రానికి రక్షణ పెంపు



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 24 ప్రభాతవార్త** పెహల్‌గామ్ కాల్పుల నేపథ్యంలో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు కూడా భద్రత పెంచారు. ఇండియా, పాకిస్తాన్ సరిహద్దుల్లో జరుగుతున్న సంఘటనలతో దేశంలోని ముఖ్యమైన ప్రదేశాల భద్రతపై కేంద్రప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా శ్రీహరికోట రాకెట్ కేంద్రం తీరప్రాంతంతో పాటు ప్రధాన గేట్ల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. సిఐఎస్ఎఫ్ దళాలు, తీరప్రాంత గస్తీ దళాలు కంటికి రెప్పలా అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని కాపాడుకుంటున్నాయి. మరోవైపు షార్‌లో ఒకేసారి నాలుగు రాకెట్లను జూలైలోగా ప్రయోగించడానికి ఇస్రో సిద్ధమైంది.

# తిరుమల సమాచారం

## తిరుమలలో విరాళంగా ఎలక్ట్రిక్ స్కూటర్



**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడికి ఓ దాత ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళమిచ్చాడు. మహారాష్ట్రకు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఉపాధ్యక్షుడు దుర్గేష్ గుప్త 1.40లక్షల రూపాయలు విలువైన స్కూటర్‌ను టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒలోకనాధంకు అందజేశారు.ఆలయ అవసరాలకు ఈ వాహనం వినియోగించనున్నారు.

## ఆన్‌లైన్ దర్శన టిక్కెట్లకు విశేష స్పందన

**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాత వార్తప్రతి నిధి:** మూడునెలల ముందుగానే ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లకు విశేష స్పందన వస్తోంది. గురువారం విడుదల చేసిన దివ్యాంగులు, వయోవృద్దులు ఉచిత దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాల టిక్కెట్లు విడుదలైన కొన్నినిముషాల్లోనే అన్నీ బుక్అయ్యాయి.

రోజుకు వెయ్యివరకు ప్రత్యేక దర్శనాలు, రోజుకు 25వేల వరకు ఎస్ఇడి దర్శనాలు టిక్కెట్లు నెలకు సంబంధించి విడుదల చేశారు.

## శ్రీవారి సుప్రభాతసేవలో మీనాక్షిచౌదరి



**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం వేకువజామున సుప్రభాతసేవలో సినీనటి మీనాక్షిచౌదరి పాల్గొన్నారు. ఆలయంలోనికి చేరుకుని సేవ అనంతరం దేవదేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## యూట్యూబ్‌లో అన్నమయ్య సంకీర్తనలు



**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాత వార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలను ప్రజలందరికీ, ముఖ్యంగా యువతకు యూట్యూబ్ద్వారా చేరువచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పరిష్కరించబడిన అన్నమయ్య సంకీర్తనలను ఎస్వీబిసి యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఇందుకోసం నిపుణులతో కమిటీని ఏర్పాటుచేసి వారి సలహాలు, సూచనలతో వేగవంతంగా సంకీర్తనలను యూట్యూబ్‌లో ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవిలో తిరుమల ఆలయంతోబాటు స్థానిక ఆలయాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేయాలన్నారు. ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో ఇఒ శ్యామలరావు కూలంకుషంగా చర్చించారు.గురువారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలో జరిగిన ఈ సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో సిసికెమెరాలు



**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కాశ్మీర్‌పహల్గామ్‌లో ఉగ్రదాడులతో ఏడుకొండలపై భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందులో బాగంగా ఇప్పటికే తిరుమలలో 4వేల వరకు సిసి కెమెరాలు అన్ని చోట్లా ఉన్నాయి. ఇంకా నూతనంగా నిర్మించిన అతిదిగృహాలు, పిఎసి 5, ,రింగురోడ్డు పరిసరాల్లో అత్యవసరంగా సిసికెమెరాలు అమర్చుతున్నారు. కొండకు వస్తే చీమచిటుక్కుమన్నా క్షణాల్లో కనిపెట్టేలా నిఘాను అప్రమత్తం చేస్తున్నారు. తిరుమలలో సుదర్శన్ యాత్రికుల వసతి సముదాయం వద్ద ఆక్టోపస్ బలగాలు మాక్‌డ్రిల్ చేపట్టాయి.

## పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు జూన్ 1న తుది పరీక్ష..

**విజయవాడ ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జూన్ 1న తుది రాతపరీక్ష నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. విశాఖ, కాకినాడ, గుంటూరు , కర్నూలు, తిరుపతిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జూన్ 1న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాతపరీక్ష నిర్వహించనున్నారు. 2023 జనవరిలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షకు 4.59 లక్షల మంది హాజరుకాగా మొత్తం 95,208 మంది అర్హత సాధించారు. వీరికి 2024 డిసెంబరులో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 38,910 మందినెగ్గారు. వీరందరికీ జూన్ 1న రాత పరీక్ష నిర్వహించనున్నారు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెల్లడించింది.

# బిసి స్టడీ సర్కిల్ ద్వారా డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

## కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్నపతవనిధి:** బీసీ స్టడీ సర్కిల్ ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులందరికీ ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇందుకోసం శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య యాప్ రూపొందించామని, ఈ యాప్ ద్వారా 24 గంటల పాటు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతూ, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై మొదట సంతకం చేశారన్నారు. డీఎస్సీ ద్వారా అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు బీసీ అభ్యర్థులే సాధించాలన్నది లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. 26 జిల్లాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించామన్నారు. ఈ కేంద్రాల ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఈ శిక్షణా కాలంలో నెలకు రూ.1500ల స్టయిఫండ్ తో పాటు మరో రూ.1000ల పుస్తకాల కొనుగోలుకు అందజేశామన్నారు. .ఆన్‌ఆఫ్ లైన్ లో కోచింగ్ కు పొందలేని గృహిణులు, సుదూర ప్రాంతవాసులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారితో ఆర్థికంగా ఉన్న వెనుకబడిన వారికి లబ్ధి కలిగే ఆన్ లైన్ కోచింగ్ ప్రారంభించినట్లు మంత్రి సవిత తెలిపారు. దరఖాస్తు చేసుకున్న బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల ందరికీ ఉచిత కోచింగ్ అందజేస్తామన్నారు. ప్రస్తుతం 3,189 మంది దరఖాస్తులొచ్చాయన్నారు. ఇంకెంతమందైనా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్ అందజేస్తామన్నారు.

# సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ

**కూటమి ప్రభుత్వం ప్రజలను భ్రమలో పెడుతున్నది**

## - వైఎస్సార్సీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** సంపద సృష్టి తక్కువ అప్పులు ఎక్కువఅంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఏపీ మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందన్నారు.అప్పు.. సంపద పరిస్థితి ఏంటి..? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేంద్రంలో మద్దతు ఉంది అని చెప్పుకుంటున్నారు.ఎటువంటి మార్పు లేదు అని ఆయన దుయ్యబట్టారు. అప్పు అంత ఉంది.. ఇంత ఉందని ఎవరు నోటికి ఏదోస్తే అది చెప్తున్నారు.. మట్కా లెక్కల మాదిరి అప్పు లెక్కలు మాట్లాడుతున్నారు అని ప్రజలు అంటున్నారన్నారని బుగ్గన అన్నారు. సంపదను సృష్టిస్తామని చెబుతుంటే అనుభవం గల నేతలని ప్రజలు వారిని నమ్మారు అని ఆయన పేర్కొన్నారు.

# టిటిడిలో శాశ్వత ఉద్యోగాలు భర్తీచేయాలి

## - మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహాన్

**తిరుపతి,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో 1991లో 2,800మంది ఎన్ఎంఆర్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం ఒకజిఒతో శాశ్వత ఉద్యోగులుగా మార్చారని, అదే కూటమి ప్రభుత్వం శాశ్వత ఉద్యోగాలు భర్తీచేయాలని కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకుడు, మాజీకేంద్రమంత్రి డాక్టర్ చింతామోహాన్ డిమాండ్ చేశారు. అలిపిరి నుండి పేరూరు వరకు ఉన్న 400 ఎకరాలు టిటిడి స్థలాల్లో టిటిడి ఉద్యోగులు, అధికారులు, అర్చకులు ఐదు సెంట్లు ఇంటిస్థలాలుఇవ్వాలని ఆయన సూచించారు.ఎన్ఎంఆర్‌లందరినీ శాశ్వత ఉద్యోగులుగా జిఒ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఉదయం తిరుపతి టిటిడి పరిపాలనభవనం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలసి నిరసన తెలిపారు. టిటిడిలో అన్యమత ఉద్యోగులను పంపేస్తున్నారని, దీనికి ట్రంప్ అమెరికాలో ఉన్న హిందువులును తరిమేస్తున్నాడని వ్యంగ్యాస్త్రాలు వేశారు.జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.లడ్డూల కల్తీరగడ, గోవుల మరణాల రగడ కాదని, తిరుమలలో అంగళ్ళు ఎస్సీలకు కూడా ఇవ్వాలన్నారు.

# ముంబయి నటి కేసులో ఆంజనేయులు కస్టడీ కోరుతూ సిఐడి పిటిషన్

**విజయవాడ ఏప్రిల్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబయి సినీ నటి కాదంబరీ జెత్వానీపై కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను కస్టడీకి ఇవ్వాలని సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంఓల ముంబయికి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీపై తప్పుడు కేసు పెట్టించి అక్రమంగా అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసిన కేసులో ఏ2గా ఉన్న పీఎస్ఆర్ ఆంజనేయులను సీఐడీ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు విజయవాడ సీఐడీ కోర్టు మే 7 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అనంతరం ఆయన్ని విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు. ఈ నేపథ్యంలో సీఐడీ తాజాగా ఆయన్ని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఓ పారిశ్రామికవేత్తను అత్యాచార కేసు నుంచి బయట పడేసేందుకు అప్పటి సీఎం జగన్ హయాంలో సీఎంవో కేంద్రంగా నాటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ తదితరులతో కలిసి ఫోర్జరీ దస్త్రం ఆధారంగా తనపై అక్రమ కేసు పెట్టి వేధించారని కాదంబరీ జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న ఆంజనేయులను సీఐడీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు.

# తిరుమలకు హైఅలర్ట్‌లోనూ అన్యమత వాహనం



**తిరుమల,ఏప్రిల్ 24ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూకాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రదాడితో తిరుమల,తిరుపతి క్షేత్రాలు హైఅలర్ట్‌గా ప్రకటించిన నేపద్యంలో నాలుగంచెల తనిఖీలు జరుగుతున్నా ఓ అన్యమత దేవుడి బొమ్మ, అన్యమతపేర్లు ఉన్న వాహనం ఏకంగా అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని గురువారం సాయంత్రం తిరుమలకు వచ్చింది. తిరుమలలో కౌస్తుభం ప్రాంతంలో అన్యమత దేవుడి బొమ్మ,పేర్లు కర్నాటకకు చెందిన భక్తుల కారులోపల, పైన ఉన్నా అలిపిరిలో భద్రత సిబ్బంది గుర్తించలేని దుస్థితిగా మారింది. టోల్‌గేట్ దాటుకుని తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ దాటుకుని ముందుకు రావడంతో ఇప్పుడు భద్రతలోని డొల్లతనాన్ని ప్రస్ఫుటం చేసింది. అన్యమత గుర్తుతో ఉన్న కారు తిరుమలలో సాయంత్రం వరకు యధేచ్ఛగా తిరగడంతో కొందరు భక్తులు గమనించి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల,తిరుపతిలో చిన్నపాటి లోపాలను గుర్తించలేకపోతే ఎవరైనా ప్రమాదవశాత్తు తెలియని ముఖాలతో, పేర్లు,వేషం మార్చుకుని కొండకు వస్తే పరిణామాలు ఏంటనే ఆందోళన వెలిబుస్తున్నారు. అలిపిరిలో ఆ సమయంలో తనిఖీ చేసిన సిబ్బందిని ఇంటికి పంపితే భయం ఉంటుందని, ఇలాంటివి పునరావృతం కావనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ లో ఎస్వీయూకు స్థానం

**తిరుపతి విద్య ఏప్రిల్ 24 ప్రభాత వార్త** ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ సంస్థ ఆసియాలోని ఇంటెన్సివ్ విశ్వవిద్యాలయాలను పరిశోధించి అత్యంత సమగ్రమైన అంచనాలతో ర్యాంకులు ప్రకటించింది.తన 2025 ఎడిషన్లో 35 దేశాలలో 853 వర్సిటీలలో బోధన, పరిశోధన నాణ్యత, విజ్ఞాన పంపిణీ, అంతర్జాతీయ దృక్పథం వంటి కీలక సూచికల ఆధారంగా మూల్యాంకన చేశారు. అందులో భాగంగా ఎస్వీయూ పనితీరును అంతర్జాతీయ ఔట్లుక్లో 29.2, పరిశోధన నాణ్యతలో 25.0,పరిశ్రమ నిశ్చయతో 25.6, పరిశోధనవాతావరణంలో 14.1,బోధనలో 43.5 వంటి కొలమానాల ఆధారంగా పాయింట్లను కేటాయించి ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును అందించింది.ఈ సందర్భంగా వీసీ సీహెచ్ అప్పారావు మాట్లాడుతూ ఎస్వీయూ దిటైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ విడుదల చేసిన ఆసియా ర్యాంకింగ్స్లో వర్సిటీ 600 ప్లస్ బ్యాండ్ను చేరుకుని రాష్ట్రంలో తన ప్రతిభను మరో సారి చాటిందన్నారు.

# అలిపిరిలోని సప్తగిరి తనిఖీకేంద్రంలో అడుగడుగునా భద్రతా లోపాలే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడుల నేపథ్యంలో ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల భద్రతపై కేంద్ర,రాష్ట్ర నిఘావర్గాలు దృష్టి పెట్టాయి. నిత్యం లక్షలాదిమంది యాత్రికులు దేశం నలుమూలల నుండి పలు రకాలుగా ఏడుకొండలకు చేరుకొంటున్నారు. ఇలా వస్తున్న వారిలో ఎవరు, ఏమిటనేది స్పష్టంగా కనిపెట్టే వ్యవస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పటికీ అలిపిరి తనిఖీ కేంద్రంలో ఏర్పాటుచేయలేకపోతోంది. యాత్రికులు వస్తున్న వారిపై నిశితంగా గమనించే ఈ అధునాతన "ఫేస్‌చెక్"ద్వారా గుర్తించే విధానం అందుబాటులోకి తీసుకురాలేకపోతున్నారు. ఫేస్‌రికగ్నేషన్ కెమెరా వ్యవస్థ ఉంటే నిందితులు, నేరస్థులు, తీవ్రవాదులు, ఉగ్రవాదులు,దోపిడీదొంగల్ని సులభంగా గుర్తించడానికి వీలుంటుంది. దేశంలోనేగాక ఇతర దేశాల్లోనూ ఏదేని ఊహించని హింసాత్మక సంఘటనలు జరిగినా, పర్యాటక,పుణ్యక్షేత్రాల్లో దాడులు చేసినా దాని ప్రభావం అందరి కళ్ళు ముందుగా తిరుమలక్షేత్రంపైనే పడుతుంది. అంతటి ప్రాధాన్యత ఉన్న హిందూ పుణ్యక్షేత్రంకు వస్తున్న భక్తుల రక్షణతో బాటు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయ భద్రతను మరింతగా పటిష్టంచేస్తూ క్షణాల్లో భద్రత వ్యవస్థ అలర్ట్ అయ్యేలా చూడాల్సి ఉంటుంది. తిరుమలకు ప్రధాన ప్రవేశద్వారమైన తిరుపతి అలిపిరి సప్తగిరి తనిఖీకేంద్రానికి ముందు వచ్చే అలిపిరి గరుడ ఆర్చి ప్రవేశ ద్వారం, ఆ తరువాత దీనికి కొంత పక్కనే భక్తుల కాలినడక మార్గం ఉంది. ఇవన్నీ దాటుకుని వస్తే సప్తగిరి తనిఖీ కేంద్రం (అలిపిరి టోల్‌గేట్)లో 12 వరుసల ప్రవేశ మార్గాలు ఉన్నాయి.. ఈ మార్గాల్లో విఐపిలతోబాటు యాత్రికుల వాహనాలు తనిఖీ చేసుకుని కొండకు వచ్చేలా 8వరుసలు, రెండు వరుసలు ద్విచక్రవాహనాలకు, మూడువరుసలు ఆర్టీసి బస్సులకోసం నిర్వహిస్తున్నారు. ఇక్కడ తెల్లవారుజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు నిరంతరాయంగా వాహనాల తనిఖీలతో బాటు యాత్రికులను,లగేజీలను నిశితంగా తనిఖీ చేస్తుంటారు. ఇందుకోసం టిటిడి సెక్యూరిటీ సిబ్బందితోబాటు ఎస్‌పిఎఫ్,ప్రైవేటు సెక్యూరిటీ, విశ్రాంత సైనికోద్యోగులు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తుంటారు. తనిఖీ కేంద్రం పూర్తిగా అలిపిరి ఏవిఎస్ఒ(సిఐ హోదాలో విజిలెన్స్ అధికారి) పర్యవేక్షణలో ఉంటుంది. యాత్రికులు తెచ్చే ప్లాస్టిక్ నీళ్లసీసాలు, తమలపాకులు, హాన్స్,ధూమపానం ప్యాకెట్లు లాగేయడం తప్ప ప్రమాదమైన వస్తువులు తెచ్చినా పట్టుకోవడం లేకపోతోంది. దేశవిదేశాల నుండి వచ్చే భక్తులు,యాత్రికులు తిరుమలకు చేరుకోవడానికి తిరుపతి అలిపిరి ప్రవేశద్వారం ప్రధానమైంది. ఇక్కడ సప్తగిరి తనిఖీ కేంద్రం మరో ముఖ్యమైన టోల్‌గేట్. టిటిడి భద్రతా సిబ్బంది ఇక్కడ వాహనాల తనిఖీ చేస్తుంటారు. అలిపిరి టోల్‌గేట్ దాటుకున్న తరువాతనే తిరుమలకు చేరుకోవడం సాధ్యమవుతుంది. టిటిడి సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది, విజిలెన్స్,ఎస్‌పిఎఫ్ సిబ్బంది 300మంది వరకు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో అడుగడుగునా భద్రతా లోపాలు కొట్టొచ్చినట్లు ప్రస్ఫుటమవుతున్నాయి. ఇటీవల ఏకంగా తిరుమలకు మద్యం బాటిళ్ళు తీసుకురావడం, ఏకంగా తిరుమల బాలాజీనగర్‌లో బెల్ట్‌షాపు తరహాలు మద్యం బాటిళ్ళు పట్టుబడటం, డ్రోన్‌కెమెరాలతో కొండకు చేరుకోవడం, అన్యమతానికి చెందిన దేవుళ్ళ బొమ్మలతో, జెండాలతో, పుస్తకాలతో తనిఖీ కేంద్రంలో తూతూమంత్రంగా తనిఖీలు చేసి పంపడం జరుగుతుంది. ఇంతటి పెద్దపెద్ద వస్తువులనే తనిఖీ సిబ్బంది కనిపెట్టలేని దుస్థితిలో ఉండటం ఆందోళనకరం.ఇవన్నీ అలిపిరి తనిఖీ కేంద్రంలో నిఘా వైఫల్యాలను కొట్టొచ్చినట్లు తేల్చింది. ఇదే సమయంలో ఏకంగా ఇన్‌ఛార్జి సివిఎస్ఒ హర్షవర్ధన్‌రాజు కూడా అలిపిరి తనిఖీ కేంద్రంలో రెండుగంటలు పాటు వాహనాల తనిఖీ, లగేజీ సామాగ్రి ఎలా తనిఖీ చేస్తున్నారనేది గమనించారు. ఎస్‌పిఎఫ్ సిబ్బంది నిర్దేశిత సమయంకంటే అదనంగా విధులు నిర్వహిస్తుండటంతో తనిఖీలపై పట్టులేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తిరుమలకు 90వేలమంది వరకు భక్తులు దేశం నలుమూలల నుండి రోజు చేరుకొంటుండగా అందులో 20వేలమంది వరకు యాత్రికులు తమతమ సొంత వాహనాల్లో వస్తున్నారు. మిగిలిన 40వేలమంది వరకు యాత్రికులు ఆర్టీసి బస్సులపై ఆధారపడుతున్నారు. ఇలా రోజుకు నాలుగువేల వరకు యాత్రికుల వాహనాలు,మరో 2వేల వరకు ద్విచక్రవాహనాలు (యాత్రికులు,స్థానికులు, టిటిడి ఉద్యోగులు)అలిపిరి తనిఖీ కేంద్రం మీదుగానే కొండకు చేరుకోవాల్సి ఉంటుంది. రద్దీ ఎక్కువైన సమయాల్లో అలిపిరిలో వావాహనాల తనిఖీతోబాటు లగేజీల తనిఖీలు ఏదో నామమాత్రంగా చేసి పంపుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. దీనివల్ల యాత్రికులు ఎవరు,ఎలాంటి వారు, వారి స్వభావం కనిపెట్టే పరికరాలు కూడా లేవు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tender on "e" Procurement Platform for 2 No. of works with a total ECV of **Rs.205.13 Lakhs** with last dates varying from **08-05-2025.**
For further details logon to **www.apeprocurement.gov.in**
**Sd/-Metropolitan Commissioner, VMRDA**

# పుట్టపర్తిలో ఘనంగా బాబా ఆరాధన మహోత్సవం

**శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్య సాయి బాబా 14వ ఆరాధన మహోత్సవం గురువారం పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో ఘనంగా జరిగింది. తొలుత ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మండపంలో సంగీత కళాశాల అధ్యాపకులు సంప్రదాయ సంగీత కచేరిని నిర్వహించారు. అనంతరం ప్రేమ ప్రవాహిని అను సత్యసాయి రథాలను, పోస్టర్లను ట్రస్టు సభ్యులు ప్రారంభించారు. అనంతరం ట్రస్టు సభ్యులు ఎస్.ఎస్.నాగానంద్, నిమిష్ పాండేలు మాట్లాడుతూ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. హిల్ వ్యూ స్టేడియంలో జ్యోతి ప్రజ్వలన తరువాత వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాదములతో పాటు మహిళలకు చీరలు పురుషులకు ధోతీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ, శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. సత్య సాయి చూపిన సేవా మార్గంలోనే ట్రస్టు ఎప్పటికీ పనిచేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సెంట్రల్ ట్రస్ట్‌తో ప్రభుత్వం సమన్వయంతో పనిచేసుకొని పుట్టపర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ కె.చక్రవర్తి, ట్రస్టు సభ్యులు మనోహార్ శెట్టి, ఐ.ఎస్.ఎన్ ప్రసాద్, జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఆరాధన మహోత్సవాలకు విచ్చేయు అశేష భక్తులకు పలువురు సేవా నిరతితో చిత్రావతి రోడ్డు, గోకులం, ప్రశాంతి గ్రామ్, కూడలలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

25-4Pg6exHMNWJQE.qxd:25-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1



## పర్యాటకులను ఉగ్రవాదులు చంపడం దారుణం

### దేవాదాయ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి



**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** మీ ప్రధానమంత్రికి చెప్పుకోండి... అంటూ ఉగ్రవాదులు 28 మంది భారతీయులను పేర్లు అడిగి పాశవికంగా కాల్చిచంపడం అత్యంత బాధాకరమైన విషయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఉగ్రవాదుల చర్యలను పిరికిపందల చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రభుత్వం తరఫున మంత్రి ఆనం గురువారం కావలి ఆనాలవారివీధిలోని మధుసూధన్ నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల ఉంచి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రపంచ దేశాలన్నీ నేడు భారతదేశంవైపు చూస్తున్నాయన్నారు. ఉగ్రవాద సంస్థలను తుదముట్టించేందుకు మేము తోడుగా ఉన్నామని చెబుతూ అన్ని దేశాలు ఒకేత్రాటిపైకి వస్తున్నాయన్నారు. మన ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకరు విశాఖపట్నంలో, మరొకరు కావలికి చెందిన వాసి చంపబడడం అతి దారుణమన్నారు. సోమిశెట్టి మధుసూధన్ పార్థివదేహం కాలవికి వచ్చినప్పటినుంచి జిల్లా యంత్రాంగం అంతా ఇక్కడే ఉందన్నారు. ప్రభుత్వం కూడా అన్నిరకాలుగా అండగా ఉంటుందన్నారు. శాంతి సామరస్యానికి ప్రతిరూపమైన ఈ భారతదేశంలో ఈ ఉగ్రవాదచర్య హేయమైన చర్య అని ఆనం ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఇటువంటి ఘటనలను ఎవరూ సమర్థించరన్నారు. ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారందరికి కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వంకూడా మేమున్నామంటూ భరోసా ఇస్తున్నాయన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూధన్ కుటుంబం నెల్లూరులో మా పక్కవీధిలో ఉండేవారన్నారు. వారి కుటుంబంతో తమకు మంచి అనుబంధం ఉందని మంత్రి ఆనం తెలిపారు. మధుసూధన్‌ను కోల్పోవడం తమ కుటుంబంలో వ్యక్తిని కోల్పోయినట్లుగా భావిస్తున్నానన్నారు. మధుసూధన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పదిలక్షల రూపాయలు ప్రకటించినట్లు మంత్రి తెలిపారు. మధుసూధన్ కుటుంబసభ్యులకు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి ఆనం తెలిపారు. ఏప్రిల్ 22 దేశచరిత్రలో ఒక చీకటిరోజుగా నిలిచిపోతుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. మధుసూధన్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో సమర్థవంతమైన నాయకత్వంలో గత పదేళ్లుగా జమ్ముకాశ్మీర్ ప్రశాంతంగా ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న జమ్ముకాశ్వీర్‌లో మతం పేరుతో అత్యంత పాశవికంగా మారణహోమం సృష్టించి చంపడం భారతీయుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. ఉగ్రవాదుల చేతుల్లో భారతీయులు కాల్చిచంపబడ్డారన్న సమాచారం తెలిసిన కొన్ని గంటలలోనే సౌదీఅరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడి వెంటనే భారత్‌కు తిరిగి వచ్చేశారన్నారు. హోమ్‌మంత్రి అమిత్‌షా జమ్ముకాశ్మీర్‌కు వెళ్లి పరిస్థితిని సమీక్షించారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వాలు అండగా ఉంటాయని వారి బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి సత్యకుమార్‌యాదవ్ హామీ ఇచ్చారు. ఉగ్రవాదులు భారతీయులను తుపాకులతో చంపడం పిరికిపందల చర్య అని సర్వేపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. కావలిలో మధుసూధన్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## సానుకూల దృక్పథంతో సత్ఫలితాలు

### మైండ్‌సెట్ పుస్తకావిష్కరణలో చంద్రబాబు



'మైండ్ సెట్ షిఫ్ట్' పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు, చిరంజీవి,మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతికూల పరిస్థితుల్లోను సానుకూలదృక్పథంతో ఉంటే అనేక అంశాలను సునాయాసంగా అధిగమించవచ్చుని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు, మనస్సును అదుపులో ఉంచుకోవడం అనేది మన ఆత్మనిబ్బరత, ఆలోచనా విధంగా మారుతుందన్నారు. పురపాలకశాఖా మంత్రి, అకడమిషన్ పొంగూరు నారాయణ కుమార్తె శరణి రాసిన "మైండ్ సెట్ షిఫ్ట్" పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ కేంద్రమంత్రి, మెగాస్టార్ చిరంజీవి పాల్గొనడమే కాకుండా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రతి అంశాన్ని మెదడులో మనం చిప్‌లో నింపినట్లుగా స్థిరంగా నమోదు చేసుకోవాలన్నారు. భావోద్వేగాలను నియంత్రించుకుంటూ మన మనస్సు తీర్చిదిద్దుకోవచ్చన్నారు. అది స్థిత ప్రజ్ఞ కావొచ్చు, నూతన ఆవిష్కరణ మనంతోనే ఆరంభమవుతుందన్న స్థిర విశ్వాసమైన కావొచ్చున్నారు. మైండ్ సెట్ అనేది ప్రతి మనిషిలో కీలకంగా ఉంటుంది. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పాజిటివ్‌గా ఆలోచన చేయాలి. మేము ఇలా ఉన్నామంటే కారణం పాజిటివ్ థింకింగ్ అన్నారు. మాకు పాజిటివ్ థింకింగ్ ఎనర్జీ ఇస్తుంది. శరణి చిన్న వయసులోనే పాజిటివ్‌గా ఉండబట్టే ఈ రోజు ఇలా నిలబడ్డారు. నమ్మకానికి సంకల్పం తోడైతే ఎన్ని సవాళ్లనైనా అధిగమించవచ్చు. నేనైనా, చిరంజీవి అయినా, ఎన్టీఆర్ అయినా సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వాళ్లమే. మనిషి దృఢసంకల్పం ఎంతలా పని చేస్తుందో ఎన్టీఆర్ జీవితమే ఓ ఉదాహరణ. ఇప్పటి కంప్యూటర్లకు వెయ్యి రెట్లు వేగంగా పనిచేసే క్వాంటమ్ కంప్యూటింగ్‌ని త్వరలోనే చేపడుతున్నాం. ఏఐ అనేది ఓ రియాలిటీ. అందుకే అధికారులందరికీ ఏఐ నేర్పిస్తున్నార అని అన్నారు. వివిధ ప్రాంతాల్లో పర్యటించి, వివిధ వ్యక్తులను పరిశీలించి శరణి ఈ పుస్తకాన్ని రాశారు. గురువారం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్భాంగా శరణి ముఖాముఖి అడిగిన ప్రశ్నలకు సీఎం చంద్రబాబు, చిరంజీవి సరదాగా సమాధానం ఇచ్చారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. నారాయణ విద్యా సంస్థలు ఒక బ్రాండ్. ఆర్డినరీ స్టూడెంట్‌లను ఎక్స్‌ట్రా ఆర్డినరీగా మారుస్తారు. మీరు అదే నారాయణ దగ్గర పెరిగారు కాబట్టి ఇంత ప్రతిభావంతులు అయ్యారు. నన్ను శరణి కలిసినప్పుడు చిన్న పిల్ల అనుకున్నా. ఇప్పుడు మీరు ఎదిగిన తీరు చూసి ముచ్చటేస్తుంది ,ప్రతి మనిషి తన భావోద్వేగాలను స్వీయనియంత్ర చేసుకోవాలి, ప్రతికూల అంశాలకు తరుణోపాయం ఆలోచించాలన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ..పుస్తక ఆవిష్కరణ సభలో పాల్గొనడం నాకు ఆనందంగా ఉంది. గతంలో సీక్రెట్ అనే బుక్ నాకు ఎంతో నచ్చింది. ఇప్పుడు శరణి రాసిన పుస్తకం కూడా అందరకీ ఉపయోగకరంగా ఉంది. ఎంతోమంది కష్టం వచ్చిన వెంటనే కుంగి పోతుంటారు. కానీ అది కరెక్ట్ కాదు. మనకు నచ్చిన రంగంలో రాణించాలంటే పాజిటివ్ ఆలోచన ఉండాలి. నేను చదువుకునే వయసులో నాటకాలు వేస్తే అవార్డులు వచ్చాయి.

అప్పుడే నేను సినిమాల్లో ఎందుకు రాణించకూడదు అనుకున్నా. నువ్వు హీరో ఏంటి?.. నటుడు ఏంటి?.. అని చాలా మంది హేళన కూడా చేశారు. మా తల్లిదండ్రులకు చెబితే నన్ను ప్రోత్సహించారు. ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకున్నా. రాత్రి కాలేజ్లో చదువుకున్నా. చదువు వదిలి సినిమాలే నా జీవితం అనుకుని ధైర్యంగా ముందుకు వెళ్లా.

ఆ తరువాత అందరి చేతా వావ్ అనిపించుకున్నా. నేడు ఇన్నికోట్ల మంది అభిమానం సంపాదించా. మన మైండ్ మనకు ఏది మంచిదో చెబుతుంది.

## దేశభద్రతపై కుట్రలు సాగవు

### - సియం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ భద్రతను దెబ్బతీయాలని చూస్తే వారి ఆటలు సాగవని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. "ఎక్స్" వేదికగా ఆయన జమ్మూ ఉగ్రదాడి నేపథ్యంలో విశాలమైన తీరప్రాంతం ఉన్న మన రాష్ట్ర భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు.. పోలీస్ వ్యవస్థను సమర్థవంతంగా నడిపిస్తాం. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకువెళ్తాం. మేధావులు, ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి. ఆయన దేశ సమగ్రత, భద్రతను దెబ్బతీయాలని చూసే వారి ఆటలు సాగవు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. క్లిష్ట సమయంలో కేంద్రానికి పూర్తిగా సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడితో దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, దేశ సమగ్రతభద్రత విషయంలో ఏకతాటిపైకి రావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకెళ్తున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తున్నారని అన్నారు. చంద్రమోళి మృత దేహంపై జాతీయ జెండా కప్పారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగింది. విహారయాత్రకు వెళ్లిన వారిపై విచక్షణారహితంగా దాడులు జరిపారు.

## పంచాయతీలు స్వయం ప్రతిపత్తి సాధించాలి



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం వేదికపై నుంచి కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళి అర్పిస్తున్న పవన్ కళ్యాణ్

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ పంచాయతీలు బలంగా ఎదగాలి, ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్వయంతో ఐక్యంగా పని చేయాలి. అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తిని సాధించాలి. అభివృద్ధి, ఆకాంక్షలు కలగలిపి స్వర్ణ గ్రామాలుగా వెలగాల్గి . పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి మాటకు అనుగుణంగా పల్లెలు జాతీయ సమగ్రతకు, సుస్థిరతకు కూడా మూల కేంద్రాలు కావాలి అన్నారు. స్థానిక సంస్థలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి స్థానిక ప్రభుత్వాలుగా మారేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, దానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నాకు పల్లెలు అంటే ప్రాణం. పల్లెల్లో బతకాలని బలంగా ఉండేది. కానీ సాధ్యపడలేదు. కూటమి ప్రభుత్వంలో చాలా ఇష్టంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను చేపట్టాను. శాఖలను తీసుకున్న తర్వాత 2 నెలల పాటు సమగ్ర పరిశీలన చేసిన తర్వాత అధికారుల సమావేశంలో నేను చెప్పింది ఒక్కటే.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఏ పనికి ఏ నిధుల కేటాయింపు జరిగిందో అది పక్కాగా దానికే ఖర్చు చేయాలి. పారదర్శకంగా పనులు జరగాలి అని చెప్పాను. ఎలాంటి మళ్లింపులు, వృధా ఖర్చులు లేకుండా పల్లెల్లో సౌకర్యాలు, వసతులు సమకూరాలి అని చెప్పాను. దాని ప్రకారమే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. గత అయిదేళ్ల ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఇంత ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జరగలేదు. అసలు ఇలాంటి దినోత్సవం ఉందని కూడా చాలామంది మర్చిపోయారు. పంచాయతీల నిధులను గత ప్రభుత్వం ఇష్టానికి వాడేసింది. గ్రామాభివృద్ధిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వ వచ్చిన వెంటనే ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు, రావాల్సిన నిధులను డైరెక్టుగా పంచాయతీల ఖాతాల్లో వేశాం. రూ.1,121 కోట్ల 15వ ఆర్థికం సంఘం నిధులను అందించడం గొప్ప విషయం. ఆర్థికంగా పంచాయతీలను బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. పంచాయతీల స్వయం సమృద్ధి సాధించి ముందుకు సాగేలా ప్రణాళిక రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం గ్రామ పంచాయతీలు గతంలో కులాలు, రాజకీయాలు, వర్గపోరుతో సతమతం అయ్యేవి. దీన్ని క్రమంగా అధిగమిస్తున్నాం. గ్రామ పంచాయతీలకు రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామ సర్పంచుల ఆత్మగౌరవం నిలిపేలా జాతీయ పండుగల నిధులను పెంచాం. 70 నుంచి 80 శాతం విపక్ష పార్టీల సర్పంచులు ఉన్నప్పటికీ రూ.100లు ఉన్న నిధుల్ని రూ.10 వేలు, రూ.250 లు ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు చేశాం. స్థానిక సంస్థల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవం ఇస్తున్నాం. దాన్ని కొనసాగిస్తాం. కలప పెంచుదాం.. దేశానికి సేవ చేద్దాం భారతదేశం ఏటా రూ.20 వేల కోట్ల కలపను దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఖర్చు అవుతోంది. పంచాయతీల్లో కలపను పెంచేలా ఓ ప్రణాళికను అమలు చేయనున్నాం.

## డాక్టర్ల నిర్లక్ష్యంతోనే దుర్గ మృతి

### - అపోలోకు ఇచ్చిన లీజును ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలి

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** తన కుమార్తె, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మహిళా విభాగ కార్యదర్శి శ్రీదుర్గ మృతికి ముమ్మాటికి కార్పొరేట్ వైద్యశాల అపోలో వైద్యుల నిర్లక్ష్యమే కారణమని జాతీయ బిసి సంక్షేమ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జి, తెలుగుదేశం పార్టీ నాయకులు షణ్ముగం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం బిసి సంక్షేమ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన కుమార్తె గత సోమవారం పొరెస్టు సమీప రహదారిలో ద్విచక్రవాహనంలో వెళుతుండగా ప్రమాదం జరిగడంతో వెంటనే తాను కుటుంబసభ్యులు ఆమెను చిత్తూరు ప్రభుత్వఆసుపత్రికి తరలించామన్నారు. ఆసుపత్రిలో అపోలో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఎలాంటి ప్రమాదం లేదని స్వల్పగాయమైందని తెలిపి ప్రాథమిక చికిత్స నిర్వహించి పంపడం జరిగిందన్నారు. ఇంటికి వెళ్లిన కేవలం 18గంటల వ్యవధిలోనే నాకుమార్తె తీవ్ర అస్వస్థతకు గురికావడంలలో తిరిగి ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగిందనీ, అయితే ఆమె మృతి చెందిందనీ చెప్పడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. శ్రీదుర్గ తలకు బలమైన గాయం కావడం వల్లే చనిపోయిందని అపోలో వైద్యులు చెప్పడం జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఎలాంటి ప్రాణహాని లేదని చెప్పిన డాక్టర్లే చివరకు తలకు బలమైన గాయం కావడం వలనే చనిపోయిందని చెప్పడం చూస్తే అపోలో వైద్యులు ప్రజల ప్రాణాలతో ఏవిధంగా చెలగాటమాడుతున్నారో తెలిసిందన్నారు. నా బిడ్డకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం తక్షణ న్యాయవిచారణకు ఆదేశించాలని, ప్రభుత్వం వీరికి ఇచ్చిన లీజును వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేసారు. న్యాయం జరగని పక్షంలో ప్రజల కోసం ఆసుపత్రి లీజును రద్దు చేసేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష చేపడుతానని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పేదలకు కార్పొరేట్ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందుతుందనే మంచి ఉద్దేశంతో అపోలో ఆసుపత్రికి లీజుకు ఇవ్వడం జరిగిందనీ, అయితే అపోలో యాజమాన్యం కేవలం జిల్లా ప్రభుత్వాసుపత్రిని వారి కళాశాలగా వినియోగిస్తూ వారి స్టూడెంట్ల ద్వారా పేద ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారనీ, రాజకీయంగా ప్రజల సేవలో వున్న తమకే ఇలా జరిగిందంటే సామాన్యప్రజలకు ఈ అపోలో యాజమాన్యం ఏవిధంగా వైద్యం అందిస్తుందో ప్రభుత్వం గుర్తించాలనీ, ఇందుకు బాధ్యులైన అపోలో వైద్యకళాశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## స్ఫూర్తి దాయకంగా రాంకో సిమెంట్స్ వ్యవస్థాపకులు రామస్వామిరాజా జయంతి వేడుకలు



జయంతి వేడుకలో ఆయన విగ్రహం ఎదుట నివాళులర్పిస్తున్న రాంకో ఉద్యోగులు.

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోగల ధర్మవరప్పాడుతండలో నెలకొనివున్న రాంకో సిమెంట్స్ ఫ్యాక్టరీలో వ్యవస్థాపకులు పిఏసి రామస్వామిరాజా 131వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత వత్సవాయి మండలం మక్కపేటలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కాగడాలతో ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ చిల్లకల్లు మీదుగా జగ్గయ్యపేట నుండి తిరిగి జయంతిపురం మీదుగా రాంకో సిమెంట్స్ ఫ్యాక్టరీకి చేరుకుంది. ఫ్యాక్టరీ ఆవరణలో శ్రీవిజయగణపతి దేవాలయంలో పూజలు నిర్వహించిన సిబ్బంది దివంగత రామసామి రాజా విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీశివానంద పలహారశాల వద్ద శ్రీశివానంద నిత్యాన్నదాన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో పేదలు, అనాధలకు దుప్పట్లు పంపిణీచేశారు. వారికి స్వీట్ ప్యాకెట్లు, భోజనం పొట్లాలు కూడా అందజేశారు. ఈకార్యక్రమాల్లో స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీ ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ నూకల కుమారరాజ కూడా పాల్గొన్నారు. కంపెనీ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రెసిడెంట్ ఆశిష్‌కుమార్ శ్రీవాస్తవా, ఉపాధ్యక్షులు ఎస్‌విఆర్‌కె మూర్తిరావు, సీనియర్ జనరల్ మేనేజర్ అకౌంట్ అండ్ అడ్మిన్ ఫరూక్‌మహ్మద్, హెచ్‌ఆర్ రామకృష్ణసాయి, ఫ్యాక్టరీ ఉద్యోగులు, కాలనీవాసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమంతోపాటు సాంస్కృతిక ప్రదర్శనలు, ఉద్యోగులకు లాంగ్ సర్వీస్ అవార్డులు ఫ్యాక్టరీ యాజమాన్యం బహూకరించింది.

## దుర్గమ్మ సేవలో ఏరోస్పేస్ డిఫెన్స్ అధికారులు



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త** దుర్గమ్మవారిని గురువారం ఆంధ్రప్రదేశ్ ఏరోస్పేస్ డిఫెన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌కి సలహాదారుడుగా నియమితులైన డిఆర్‌డిఓ మాజీ చైర్మన్ డా జి సతీష్‌రెడ్డి మరియు పలువురు అధికారుల బృందం దర్శించుకున్నారు. వారికి అధికారులు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

– నిత్యాన్నదానానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ఇబ్రహీంపట్నం గుంటుపల్లికి చెందిన జి మధుకిరణ్ రు.1లక్ష 116ల విరాళం గురువారం ఆలయాధికారులకు అందించారు. దాతకు వారి కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

## రైల్వే టిటిఇపై దాడి కేసులో ముగ్గురి అరెస్టు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 24,ప్రభాతవార్త** విధి నిర్వహణలో ఉన్న రైల్వే టిటిఇపై దాడికి పాల్పడిన కేసులో ముగ్గురు నింధితులను అరెస్టు చేసినట్లు రైల్వే అధికార వర్గాల ద్వారా తెలిసింది. మైసూర్ నుంచి వారణాసి వెళ్తున్న నెంబర్ 22687 ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన ఎస్-3బోగీలో విధులు నిర్వహిస్తున్న గోవింద నాయక్ అనే టిటిఇ దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని యాద్గీర్-వాడి స్టేషన్ల మధ్య టిక్కెట్లు తనిఖీలు నిర్వహిస్తుండగా టిక్కెట్ తీసుకోకుండా ప్రయాణిస్తున్న ముగ్గురిని గుర్తించి టిక్కెట్‌లు తీసుకోకుండ ప్రయాణించడం నేరమని టిక్కెట్‌లు తీసుకోవాలని కోరడంతో కోపోద్రిక్తులైన సదరు వ్యక్తులు రైలు వాడి రైల్వేస్టేషన్ చేరుకున్నాక, టిటిఇని వాడి రైల్వే స్టేషన్ బుకింగ్ కార్యాలయం వద్ద కాపుకాచి టిటిఇపై దాడి చేసి తీవ్రంగా కొట్టిన సంఘటన రైల్వేలో సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించిన సమాచారాన్ని రైల్వే వర్గాలు డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా దృష్టికి తీసుకెళ్లడం ఆయన తక్షణం స్పందించి సెంట్రల్ రైల్వే, షోలాపూర్ డిఆర్‌ఎంకు కేసు వివరాలను తీసుకెళ్లడం, సకాలంలో అధికార యంత్రాంగం స్పందించడంతో వాడి రైల్వే స్టేషన్‌లో జిఆర్‌పి పోలీసుస్టేషన్ ఎస్ఐ 115(2),132,351(2), బిఎన్ఎస్-2023సెక్షన్ 191ల కింద నింధితులపై క్రిమినల్ కేసు(నెంబర్ 39/2025)నమోదు చేశారు.

ఈ కేసులో వాడి పట్టణానికి చెందిన ఎండి హుస్సేన్, మిథున్, ఎండి సాధిక్ అనే ముగ్గురు నింధితులను అరెస్టు చేసినట్లు సమాచారం.

## లిక్కర్ స్కాంలో మరో నిందితుడు అరెస్ట్

**విజయవాడ,ఏప్రిల్24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాంలో మరో నిందితుడిని సిట్‌అదుపులోకి తీసుకుంది. ఇప్పటికే ఈ కేసులో కీలక నిందితుడు కసిరెడ్డి రాజ్‌ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఇదే లిక్కర్ స్కాం కేసులో ఏ8 గా ఉన్న చాణక్యను తాజాగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు విదేశాల నుంచి వస్తున్నాడనే కీలక సమాచారాన్ని సిట్ ముందే తెలుసుకుంది. దాంతో దుబాయి నుండి హైదరాబాద్ వచ్చిన చాణక్యను అదుపులోకి సిట్ తీసుకుంది. విజయవాడకు చాణక్యను సిట్ అధికారులు తరలిస్తున్నారు. విచారణ అనంతరం సిట్ అతన్ని రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచే అవకాశం ఉంది.,

## మద్యం మత్తు విముక్తి కేంద్రాలపై ప్రచారం కల్పించాలి ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్ 24,ప్రభాతవార్త** ప్రతినిధిమద్యం మత్తు విముక్తి కేంద్రాలపై ప్రజల్లో అవగాహన లేదని హైకోర్టు పేర్కొంది. వాటిపై విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. మద్యం విముక్తి కేంద్రాలపై అవగాహన కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?బడ్జెట్ ఎంత కేటాయించారు అన్న వివరాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆరోగ్య, ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. నెలలో ఓ వ్యక్తికి విక్రయించే మద్యం సీసాల గరిష్ఠ సంఖ్యను నిర్ణయించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలన్న పిటీషనర్ అభ్యర్థనను తోసిపుచ్చింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. మత్తు విముక్తి కేంద్రాల పనితీరు, భాధితులకు అందుతున్న చికిత్సను పర్యవేక్షించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ విశాఖకు చెందిన షిరన్ రెహ్మాన్ హైకోర్టులో పిల్ వేశారు. ఆధార్ కార్డ్‌తో లింక్ చేసి 21 ఏళ్ళ లోపు వారికి మద్యం విక్రయించకుండా నిలువరించాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ ఎన్‌హెచ్‌ఎం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ ప్రొవైడర్స్ ధర్నా

**విజయవాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో గురువారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎంసిఎ రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్‌ఎం కింద సిహెచ్‌ఓలుగా పనిచేస్తున్న గత 2 సంవత్సరాలుగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలెదుర్కుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల సాధనకు ఈ నిరసన చేస్తున్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల మేరకు ఉద్యోగభద్రత కల్పించాలని, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ జరగాలని, ఈపిఎఫ్‌ఓ పునరుద్ధరించాలని, క్లినిక్ అద్దెబకాయిలు వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలని, నిర్దిష్ట జాబ్ చాటర్ అందించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ నుండి సిహెచ్‌ఓలకు మినహాయింపు నివ్వాలని, హెచ్‌ఆర్ పాలసీ, ఇంక్రిమెంట్స్ ట్రాన స్ఫర్స్, ఎక్స్‌గ్రేషియా, పితృత్వ సెలవలు మొదలైనవి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు. వారికి సంఘీభావం తెలుపుతూ ఏపి ఎన్‌జిఓ నాయకులు శివారెడ్డి, విద్యాసాగర్‌లు పాల్గొని వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి, సిహెచ్‌ఓల దృష్టికి తీసుకెళ్ళి సామరస్యంగా పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని భరోసా నిచ్చారు.

## మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నిరసన

**విజయవాడ,ఏప్రిల్ 24,ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్ నందు జరిగిన ఉగ్రదాడి దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ ఆకాంక్షించారు. అలాగే దేశ సౌభాతృత్వాన్ని మన ఐకమత్యాన్ని కులాలకు, మతాలకతీతంగా దాయాది దేశానికి తెలిసేలా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నిరసన ప్రదర్శనలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా రేపు మొగల్రాజపురం లోని సిద్ధార్థ కళాశాల సర్కిల్ వద్ద ఉన్న మథర్ థెరిస్సా స్టాట్యూ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తామని తెలియచేశారు.

కార్యక్రమాన్ని కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## హత్యకేసులో జీవిత కారాగారశిక్ష: రూ.15వేలు జరిమాన

**శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ముసలిపేడులో 2017మే 11న జరిగిన హత్యకేసులో గురువారం తీర్పు వెలువడింది. నిందితులకు న్యాయస్థానం జీవిత కారాగార శిక్షతో పాటు రూ.15వేలు జరిమాన విధిస్తూ తీర్పు చెప్పిందని సిఐ జయచంద్ర విలేకరులకు వివరించారు. ఆయన అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముసలిపేడు గ్రామానికి చెందిన రెండు కుటుంబాల మధ్య ఆస్తి తగాదా చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ముద్దాయిలు సుజాత, ఆమె తల్లి రాణెమ్మ, సుజాత భర్త వవెంకటేశ్వరులు కలసి సుజాత అన్నసుబ్రమణ్యం భార్య సుబ్బమ్మను చంపారు. హత్యకు గురైన సుబ్బమ్మ కుమారుడు జగ్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటిలో ఎస్ఐ ఎం.వెంకటరమణ కేసు నమోదు చేసారు. ఐపిసి 302,109,సెక్షన్ల కింద కేసునమోదు చేసారు. రేణిగుంట రూరల్ సిఐ జి.మురళీధర్ సాధిక్ అలి దర్యాప్తు చేసారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

### విశాఖ-చర్లపల్లి ప్రత్యేక రైళ్లు మే వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 24,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ప్రస్తుతం విశాఖపట్నం-చర్లపల్లి-విశాఖపట్నం మధ్య నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను మే ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి ప్రతి శుక్రవారాల్లో చర్లపల్లి వెళ్లే నెంబర్ 08579ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25నుంచి మే 30వరకు చర్లపల్లి నుంచి విశాఖపట్నంకు ప్రతి శనివారం బయలుదేరే నెంబర్ 08580ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఈ నెల 26నుంచి మే 31వరకు పొడిగించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం 25, ఏప్రిల్ 2025


## వైస్సార్సీపీ నూతన జిల్లా అధ్యక్షునికి అభినందనలు వెల్లువ





విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులయిన కెకె రాజుని మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులుతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి పంచాయితీలే మూలస్తంభాలు

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ -ఘనంగా జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం**



# ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి



8లో

ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి రావాలి -దేశ ప్రగతిని ఎవరూ అడ్డుకోలేరు -ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన చంద్రమౌళి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం

## ప్రజా దర్బార్‌కి వచ్చిన వినతులకు 45 రోజుల గడువులోపు పరిష్కరించే దిశగా చర్యలు

**ప్రజా దర్బార్ వినతులపై సమీక్ష చేసిన వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**


8లో

## నేవీ అధికారులకు గీతం బిజినెస్ స్కూల్ శిక్షణ


8లో

## చంద్రమౌళి కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

**బాధిత కుటుంబీకులను పరామర్శించిన ఇన్ఛార్జి మంత్రి స్వామి, ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెలగపూడి, వీఎంఆర్డీఏ చైర్మన్, జేసీ**


8లో

## కెకె రాజుకి శుభాకాంక్షలు తెలిపిన 24వ వార్డు వైసీపీ శ్రేణులు



విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం, జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కెకె రాజుకి గురువారం ఉదయం 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, వార్డు వైసీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈనేపథ్యంలో వారు కెకె రాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకుంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానంపై పార్టీ ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొవాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ



## నైపుణ్యం కలిగిన యువతే దేశానికి పునాది : ఎంపీ శ్రీభరత్


8లో

## శాస్త్రోక్తంగా చందన అరగదీత ప్రారంభం


8లో

## ఉగ్రదాడిని త్రుటిలో తప్పించుకున్న విశాఖ వాసులు


8లో

## కాశ్మీర్‌లో తీవ్రవాదుల కాల్పులు 28 మంది చనిపోవడం బాధాకరం..

**మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఉండడం దురదృష్టం : మాజీ మంత్రి బొత్స**



## విశాఖ నగర జనసేన పార్టీ ఆధ్వర్యంలో కన్నీటి నివాళి

**చంద్రమౌళి చిత్రంపటంతో నల్ల రిబ్బన్లు ధరించి మౌన ప్రదర్శన -పాకిస్తాన్ పిరికిపంద చర్యగా వర్ణించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**


8లో

## అవంతి విద్యా సంస్థలు నిరసన తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ


8లో




## నైపుణ్యం కలిగిన యువతే దేశానికి పునాది : ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

దేశ అభివృద్ధికి నైపుణ్యం కలిగిన యువతే బలంగా నిలుస్తారని నమ్మకం వ్యక్తం చేశారు ఎంపీ శ్రీభరత్. స్థానిక విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలోని గోపాలపట్నం జడ్పీ హై స్కూల్‌లో గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఎంపీ శ్రీభరత్ మతుకుమిల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఐటీ, ఫార్మా, మానుఫాక్చరింగ్, సర్వీసెస్ రంగాలకు చెందిన సుమారు 55 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొనగా, యువత భారీ సంఖ్యలో హాజరై విశేష స్పందన ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ "ఇలాంటి జాబ్ మేళాలు ఉద్యోగ అవకాశాలకంటే ముందు, యువతలో కొత్త ఆశలు నింపే కార్యక్రమాలు గా నిలుస్తాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, విప్ గణబాబు, ఎమ్మెల్సీ, విప్ వేపాడ చిరంజీవిరావు, ఏపిసిఒఎస్‌జీఎఫ్ఐ పీ.సీ.ఓ.ఎస్. జీ.ఎఫ్.ఎల్. చైర్మన్ గండి బాబ్జీ, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా చందన అరగదీత ప్రారంభం

సింహాచలం, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

చైత్ర బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో శ్రీ గంధం అరగతీత గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఆలయ పూర్వాచార అనుసరించి ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు అరగదీసారు. ముందుగా పంచరాత్ర ఆగమ శాస్త్రాన్ని అనుసరించి గంధపు చెక్కకు పూజలు చేశారు. గంధం చెక్కను ప్రధానార్చకుడు శిరస్సును ధరించగా వేద పండితుల మంత్రాలు నాదస్వర బృందం మేళ ,తాళాల నడమ బేడ ప్రదక్షణ పూర్వకంగా అంతరాలయంలోకి వెళ్లి మూల విరాట్ సన్నిధిలో అరగతీతకు ఆజ్ఞ తీసుకున్నారు. అరగదీసిన గంధాన్ని తమలపాకులో సేకరించి మరోమారు గర్భాలయంలోకి వెళ్లి స్వామి వారికి సమర్పణ చేశారు . కార్యక్రమం హాజరైన స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, స్థానిక కార్పొరేటర్ పీవీ నరసింహం గంధం అరగదీసారు. ఈవో ఉద్యోగులందరికీ దీక్ష వస్త్రాలు, గంధం చెక్క అందజేశారు. బేడ మండపంలో ఏర్పాటుచేసిన సానలపై ఉద్యోగులు గంధం అరగదీత కొనసాగించారు. మొదట విడతగా 32 కిలోల గంధం చెక్కలు ఉద్యోగులు అరగదీసి 125 కిలోల పచ్చి గంధాన్ని సేకరిస్తారు. ఈ గంధాన్ని వైశాఖ శుద్ధ తదియ ముందు రోజు ఈ గంధంలో సుగంధ ద్రవ్యాలు కలిపి నిజరూప దర్శనం అనంతరం స్వామివారికి సమర్పణ చేస్తారు.

## ప్రజా దర్బార్‌కి వచ్చిన వినతులకు..

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

వి ఎం ఆర్ డి ఎ నిర్వహించే ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులకు సత్వరమే పరిష్కార మార్గాన్ని చూపాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. గురువారం వి ఎం ఆర్ డి ఎ కార్యాలయంలో ఇప్పటివరకు వచ్చిన మొత్తం వినతులపై అన్ని విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత ప్రజా సమస్యల పరిష్కారమని, తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు వచ్చిన వినతులు పరిష్కారానికి ఎట్టి పరిస్థితుల్లో పరిష్కారం చూపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, న్యాయ పరమైన చిక్కులు ఉన్నవాటిని మినహాయించి, తీర్పునకు లోబడి పరిష్కరించాలని సూచించారు. విభాగాల వారీగా వచ్చిన వినతులకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. పరిష్కారం కాకపోతే అందుకు తగిన కారణాలు తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ లో ఇచ్చిన అర్జీ కి 45 రోజుల్లో పూర్తి స్థాయిలో సమాధానం ఇవ్వాలని చెప్పారు. బాధితులకు నమ్మకం పెంచేలా వి ఎం ఆర్ డి ఎ ఉద్యోగులు పని చేయాలని సూచించారు. ప్రధానంగా భూ సంబంధిత వినతులు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. న్యాయ పరమైన అంశాలు ఉంటే ఆయా బాధితులకు ఆ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జాయింట్ కమీషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, డిఎఫ్ఓ సుజాతా శివానీ, ఎస్టేట్ అధికారి దయానిధి, ఎల్ఏఓ వేణుగోపాల్, పరిపాలనాధికారులు, పాల్గొన్నారు.

## విశాఖ నగర జనసేన పార్టీ ఆధ్వర్యంలో కన్నీటి నివాళి

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు సంతాప దినాలులో భాగంగా విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం ఎల్.ఐ.సి బిల్డింగ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, వివిధ నియోజవర్గ ఇన్చార్జిలు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్‌లు, జిల్లా నాయకులు, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్‌లు, వార్డ్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వీర మహిళలకు, పార్టీ కార్యకర్తలు, జన సైనికులు, కూటమి పెద్దలు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో తీవ్రవాదుల కాల్పులు 28 మంది చనిపోవడం బాధాకరం..

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కాశ్మీర్ లో తీవ్రవాదుల కాల్పుల్లో 28 మంది చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడులలో మన రాష్ట్రానికి చెందిన వారు ఇద్దరు ఉండడం విచారకరమని అన్నారు. వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ల ఆర్థిక మూలాల మీద దెబ్బ కొడతామని కూటమి నేతలు బెదిరించారని, నేనెప్పుడూ ఇటువంటి రాజకీయాలను చూడలేదని అన్నారు. రాజకీయాల్లో ఇటువంటి సాంప్రదాయం మంచిది కాదని, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ల కోసం ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేశారని అన్నారు. 11 నెలల మేయర్ పదవి కోసం అవిశ్వాస తీర్మానం పెట్టారని, ఈ 11 నెలల కాలంలో ఏం చేస్తారో ప్రజలకు చెబుదామని అన్నారు. ఎన్ని ప్రలోభాలు పెట్టిన మెజార్టీ కార్పొరేటర్లు వైఎస్ఆర్సిపి తోనే ఉన్నారని, వారందరినీ అభినందిస్తున్నానని అన్నారు.

## గ్రామ అభివృద్ధికి పంచాయితీలే మూలస్తంభాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి పంచాయతీలే మూల స్తంభాలు అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకంగా మారిందని, ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగిన అధికారులుగా పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు గొప్ప బాధ్యతను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో స్వయం సమృద్ధికి సర్పంచులు, వార్డు సెక్రటరీలు సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వ పథకాల పాత్రను ఆయన విశదీకరించారు. స్వయం శాసనం %-% గ్రామాల బలపాటు అనే దృక్పథంతో పంచాయతీలను అభివృద్ధి దిశగా నడిపించాలని సూచించారు. పీఎం సూర్యధర్ పథకం కింద జిల్లాలో ఎంపికైన గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు. జడ్పీ చైర్‌పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1993 ఏప్రిల్ 24 నుండి దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు నూతన పునాదులు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి గ్రామం అభివృద్ధిలో ముందుండేందుకు పంచాయతీ ప్రతినిధులు నిధుల సమీకరణపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. అనంతరం మోడల్‌గా సేవలందించిన సర్పంచులను మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ బి. సత్యవతి, డిప్యూటీ సీఈఓ రాజ్ కుమార్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి విద్యా సంస్థలు నిరసన తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు సంతాపం తెలుపుతూ అవంతి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన సంఘటన,, ఇది ఉగ్రవాదులు పిరికిపంద చర్య అని, ఇటువంటి వాళ్ళని కఠినంగా శిక్షించాలని, అలాగే ఈ సంఘటనలో మరణించిన భారతీయులకు సంతాపం తెలియజేస్తూ కొవ్వొత్తులు ర్యాలీని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో నిర్వహించినారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా.బి.మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఏ.చంద్ర శేఖర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. షేక్. హెచ్. షరీఫ్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రమౌళి కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేత

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన విశాఖ వాసి చంద్రమౌళి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందజేసింది. గురువారం విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎంపీ ఎం. శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ విశాఖ పాండురంగాపురంలోని చంద్రమౌళి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉగ్రదాడి దేశం మొత్తాన్ని విషాదంలో నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా విశాఖ వచ్చి చంద్రమౌళి కుటుంబానికి అండగా నిలచారని గుర్తు చేసుకుంటూ ఉగ్రదాడుల్లో మరణించిన వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని మంత్రి స్వామి ఈ సందర్భంగా అన్నారు.

## కె కె రాజుకి అభినందనలు తెలిపిన వైసీపీ నాయకులు







విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన కెకె రాజుకి పలువురు సీనియర్ నాయకులు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్లు వార్డు కార్యకర్తలు అభిమానులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహికులకు పూర్తి సహకారం

### డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా పూర్తి సహకారం అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇప్పటికే నడుస్తున్న పారిశ్రామిక కేంద్రాల్లో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అక్కడ నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. 2025-26 వార్షిక ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పాలని పేర్కొన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పని చయాలని సూచించారు. వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, విజిలెన్స్ కేసుల విషయంలో సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వి. ఆదిశేషు, నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్, పలు పరిశ్రమల నిర్వాహకులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేవీ అధికారులకు గీతం బిజినెస్ స్కూల్ శిక్షణ

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

సంస్థల ప్రగతికి ఉపయోగపడే విధంగా అధికారులలో నెగోషియేషన్ స్కిల్స్ పెంచడానికి భారత నౌకాదళంలో పనిచేసే పరిపాలన అధికారులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో రెండు రోజల పాటు జరిగే మేనేజ్‌మెంట్ డవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పరిశ్రమలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న అధికారులకు సమకాలీన అంశాలపై తాము శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత కార్పొరేట్ అవసరాలను, నూతన మేనేజ్‌మెంట్ అంశాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వల్పకాలిక శిక్షణలో భాగంగా ఉద్యోగస్తులకు అవగాహన కలిగించడం తద్వారా వారి వృత్తి, ఉద్యోగ జీవితంలో సమర్థంగా పని చేసే విధంగా ప్రోత్సహించడం చేస్తున్నామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా మానవ వనరులను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.వి. ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తూ వివిధ అంశాలలో చర్చలలో పాల్గొనవలసి ఉంటుందని అలాగే వ్యాపార సంబంధమైన ఆర్థిక లావాదేవిలకు నైపుణ్యంతో చర్చించి సరైన నిర్ణయాలను తీసుకోవడం కీలకం అని వీటిని నెగోషియేషన్ స్కిల్స్‌గా పరిగనిస్తారని తెలిపారు. దీనికి సంబంధించిన నైపుణ్యాలపై నౌకాదళం అధికారులకు అవగాహన కలిగిస్తామన్నారు. న్యాయ పరమైన అంశాలు, ఒప్పంద సమయంలో తీసుకోవలసిన నిర్ణయాలు, సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవడం తదితర అంశాలను తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ టి.సౌదామిని, డాక్టర్ తపస్సు బంత, ప్రొఫెసర్ వై.వి.వి.వి.ఎస్.ఎస్. వరప్రసాద్, ప్రొఫెసర్ సత్య వెంకటరావు పాల్గొని నౌకాదళ అధికారులకు దిశానిర్ధేశం చేసారు.

## ఉగ్రదాడిని తృటిలో తప్పించుకున్న విశాఖ వాసులు

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని విశాఖకు చెందిన ఒక జంట అదృష్టవశాత్తూ తప్పించుకుంది. విశాఖపట్నం, సింహాచలం కు చెందిన వీఎస్ ఆనంద్, రత్నం దంపతులు కాశ్మీర్ లోని పహల్గాం చూడాలని భావించారు. వీరితో పాటు మరో 40 మంది భారతీయులు బయలుదేరారు. కాశ్మీర్ హైవేపై మట్టి చరియలు విరిగిపడటంతో అప్పటికప్పుడు వారంతా ప్లాన్ మార్చుకుని వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. అంటే ప్రకృతి వలన సుమారు 40 మంది తమ ప్రాణాలను దక్కించుకోగలిగారు. దేవుని దయ వలన ఆ సమయానికి మట్టి చరియలు విరిగి హైవేపై పడడం భగవత్ సంకల్పమని ఆనంద్ దంపతులు ఆనందంతో చెప్పారు.

## డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానంపై ..

విశాఖపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

డిప్యూటీ మేయర్‌పై జరిగే అవిశ్వాస తీర్మానంలో పార్టీ ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం జరిగిన ముఖ్య సమావేశంలో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, అర్బన్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే రమేష్ బాబు ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి ఆధ్వర్యంలో టీవీఎంసి కార్పొరేటర్లతో సీతంపేట పార్టీ కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 26వ తారీఖున జరిగే డిప్యూటీ మేయర్ ఎన్నిక సంబంధించి పలు అంశాలపై ప్రస్తావించారు. డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానంపై చర్చించారు. ఈ అవిశ్వాస తీర్మానంలో జనసేన పార్టీ 14 మంది కార్పొరేటర్‌లు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనవలెనని సూచించారు. జీవీఎంసీ కార్పొరేటర్లు గోవింద్ రెడ్డి, మూర్తి యాదవ్, మేరీ జోన్స్, సాదిక్, కందుల నాగరాజు, ఉషశ్రీ, కామేశ్వరి, సూర్యకుమారీ, వంశీ రెడ్డి, బెహరా భాస్కర్, ఆళ్ల లీలావతితో పాటు యలమంచిలి ఎమ్మెల్యే విజయ కుమార్ పాల్గొన్నారు.

## ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి

విశాఖ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడితో దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, దేశ సమగ్రత-భద్రత విషయంలో ఏకతాటిపైకి రావాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకెళ్తున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తున్నారని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన జె.ఎస్. చంద్రమౌళి భౌతికకాయాన్ని నివాళి అర్పించేందుకు పవన్ కళ్యాణ్ గురువారం రాత్రి నగరానికి చేరుకున్నారు. ముందుగా ఆస్పత్రిలో భద్రపరిచిన చంద్రమౌళి మృతదేహం వద్దకు వెళ్లి వెళ్లి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడనుండి పాండురంగపురంలో గల చంద్రమౌళి నివాసం వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగిందని. విహారయాత్రకు వెళ్లిన వారిపై విచక్షణారహితంగా దాడులు జరిపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఎస్ బి ఐ ఉద్యోగి చంద్రమౌళి, ఐటీ ఉద్యోగి మధుసూధన్ టెర్రరిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. దేశ భద్రతను దెబ్బతీయాలని చూస్తే వారి ఆటలు సాగమని హెచ్చరించారు. . ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. జమ్మూ ఉగ్రదాడి నేపథ్యంలో విశాలమైన తీరప్రాంతం ఉన్న మన రాష్ట్ర భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం అని తెలిపారు. పోలీస్ వ్యవస్థను సమర్ధవంతంగా నడిపిస్తాం అని. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకువెళ్తాం అని తెలిపారు. మేధావులు, ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, హెూం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ శ్రీ భరత్, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఉన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడి మృతులకు శ్రద్ధాంజలి ర్యాలీ

గాజువాక,ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

జమ్మూ కాశ్మీర్ పహల్గంలో పర్యాటకులుపై ఉగ్రవాదులు చేసిన దాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండిస్తున్నారని గాజువాక బిజెపి కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు మృతి చెందిన 28 పర్యటకులు ఆత్మకు శాంతి చేకూరాలని బిజెపి ఆధ్వర్యంలో పెదగంట్యాడ కూడలిలో గురువారం శ్రద్ధాంజలి ర్యాలీ చేపట్టారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ హిందూ పర్యాటకులుపై ఉగ్రవాదులు చేసిన దాడి అమానుష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,హెూం శాఖ మంత్రి అమితాషా నేతృత్వంలో ఉగ్రవాదులకు గట్టిగా బుద్ధి చెబుతారని అన్నారు. ఉగ్రదాడిలో విశాఖకి చెందిన చంద్రమౌళి,కావలికి చెందిన మధుసూదన్ మృతి చెందడం బాధాకరమని,వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు,యువత పెద్ద ఎత్తున పాల్గొని మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ర్యాలీ చేపట్టారు.

## చర్చిలో బాలిక మృతి..

విశాఖపట్నం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



చర్చిలో అనుమానాస్పద రీతిలో బాలిక మృతి చెందింది. చర్చి ఫాదర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడ చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. వివరాల లోకి వెళ్తే విజయనగరం డెంకాడ గ్రామానికి చెందిన ఓ బాలిక ఉదయం నుండి గురువారం చర్చికి వచ్చారు. ఉదయం నుంచి చర్చి పరిసరాల్లో తిరిగి ప్రార్థన జరుగుతున్నప్పుడు దీవించమని చర్చ ఫాదర్ ను కోరినట్టు తెలుస్తుంది. చర్చలో సాయంత్రం ప్రధాన ముగిసిన తర్వాత ప్రత్యేకంగా ఆశీర్వదిస్తామని చర్చ ఫాదర్ చెప్పడం తో ఇద్దరు మహిళలు చర్చిలోనే ఉన్నట్టు తెలుస్తుంది. ప్రార్థన అనంతరం ఫాదర్ మృతురాలికి ఆశీర్వదించడానికి రావడం, పడుకున్నట్టు వున్న యువతిని కూర్చోబెట్టమని చెప్పడం తో ఆ పరిస్తితి ను గుర్తించిన ఫాదర్ వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. రాత్రి 10 గంటలకు క్లూస్ టీమ్ చర్చ్ లోపల మరణించిన యువతిని, పరిసర ప్రాంతాలను తనిఖీలు నిర్వహించారు. కంచర పాలెం ఎస్సై దివ్యభారతి ఆధ్వర్యంలో పూర్తి స్థాయి దర్యాప్తును పోలీసులు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి కనిపించడం లేదని బందువులు తిరిగినట్టు రిలేటివ్ మురళి తెలిపారు. జ్ఞానాపురం రావడానికి ముందు అంటే నిన్న బుధవారం విజయనగరం గుర్ల చర్చి కి తీసుకెళ్లినట్టు ఆయన తెలిపారు. ఈ రోజు ఉదయం నుంచి లో ఈ సంఘటన నడుస్తున్న రాత్రికి చర్చలో జరిగిన ప్రార్థన అనంతరం మృతురాలి సంఘటన బయట పడింది. మృతురాలు 11 ఏళ్ల బాలిక కావడం తో స్థానికులు కూడా ఆవేదన చెందుతున్నారు. దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించాల్సి వుంది.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శివాజీపాలెం బ్రాంచ్ (21951). శివాజీ పార్కు ప్రక్కన, శివాజీపాలెం, విశాఖపట్నం-530017.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 15.05.2025 గురువారం మ॥ 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం శివాజీపాలెం బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 219516630000612 | పెనిపే రాధాకృష్ణ, తండ్రి: పెనిపే నీలకంఠం, ఎఫ్-406, ఆనంద్ రెసిడెన్సీ, యుబిఐ ఎదురుగా, శివాజీ పార్క్ ఎదురుగా, శివాజీపాలెం, విశాఖపట్నం-530017, ఆం.ప్ర. | 35.00 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు తేది.15.05.2025 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "శివాజీపాలెం బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 24.04.2025 సం/- బ్రాంచ్ మేనేజర్, ఫోన్: 8355821951



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్ సెంటర్-1. పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**సెక్షన్ 13 (4) ప్రకారం స్వాధీనత ప్రకటన**

(రూల్-8(1) ప్రకారం) (చర/ స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.3 ఆఫ్ 2002) క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-1, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటి పై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను/హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సదరు బకాయి సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు చట్టములోని నిబంధనలు 8తో చదువుకోవల్సిన సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తులపై దిగవ తెలిపిన తేదీలలో లాంఛనాత్మక స్వాధీనత తీసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా క్రింద పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటి పై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-1, విశాఖపట్నం వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

SARFAESI చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఋణగ్రహీతలు & హామీదారుల పేర్లు & చిరునామా

1 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : శ్రీ మదిమి సతీష్, తండ్రి : ఎమ్. రామారావు, డి.నెం.49-23-13/2/4, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-ఎ, 2వ అంతస్తు, సాయి లలిత సంతోషి నిలయం, శంకరమఠం రోడ్డు, లలితా నగర్, విశాఖపట్నం - 530016. శ్రీమతి ఇమండి సత్య సూర్యకళ, భర్త : ఎమ్. సతీష్, డి.నెం.49-23-13/2/4, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-ఎ, 2వ అంతస్తు, సాయి లలిత సంతోషి నిలయం, శంకరమఠం రోడ్డు, లలితా నగర్, విశాఖపట్నం - 530016. (ఎస్‌బిఐ హోమ్ లోన్ అకౌంట్ నెం. 39879967479 మరియు హోమ్ లోన్ టాప్ అప్ అకౌంట్ నెం.39879977261)
బి) బకాయిపడిన సొమ్ము : తేది. 11-02-2025 నాటికి రూ.30,61,921/- (అక్షరాల ముప్పై లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.12-02-2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలుగునవి.
సి) డిమాండ్ నోటీసు తేది : 11-02-2025, స్వాధీనత తేది : 23-04-2025
డి) స్థిరాస్తి వివరములు : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా మరియు ద్వారకా నగర్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, అల్లిపురం వార్డు (రేసపువాని పాలెం గ్రామం) దగ్గర, టి.ఎస్.నెం.27 పార్ట్ లోని ఈనం పట్టా నెం.139, లలితా నగర్ దగ్గర ఏరియా వద్ద 190 చ॥గ॥ల మొత్తంలో 32 చ॥గ॥లు లేదా 26.75 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "సాయి లలిత సంతోషి నిలయం" రెండవ అంతస్తు నందు 805 చ॥అ॥ల విస్తీర్ణంతో, మున్సిపల్ అసెస్మెంట్ నెం.52000/370, డోర్ నెం.49-23-13/2/4 తో గల ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-ఎ యావత్తు ఆస్తి. స్థలం హద్దులు : తూర్పు : దోమ వెంకట నాగేంద్ర గుప్త గారికి చెందిన ఆస్తి, దక్షిణం: 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : దోమ వెంకట జగన్నాథ గుప్త గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : ఖాళీ ప్రదేశం. కొలతలు: తూర్పు వైపు : 90.0 అ॥లు లేదా 27.43 మీ॥లు, దక్షిణం వైపు: 18.9½ అ॥లు లేదా 05.73 మీ॥లు, పడమర వైపు : 90 అ॥లు లేదా 27.43 మీ॥లు, ఉత్తరం వైపు : 19.2½ అ॥లు లేదా 05.85 మీ॥లు. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-ఎ నకు హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : మెట్లు.
(గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు ద్వారకా నగర్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని సేల్ డీడ్ నెం.3257/2006, తేది.27.12.2006 ప్రకారం గల ఆస్తి).

2 ఎ) ఋణగ్రహీతల పేర్లు చిరునామా : శ్రీ మురళీ కృష్ణ ముత్యాల, తండ్రి : ఎమ్. అప్పలరాజు, డి.నెం.20-28-13, పైండోర పేట, విటిసి, విశాఖపట్నం - 530001. వేరొక చిరునామా: శ్రీ మురళీ కృష్ణ ముత్యాల, తండ్రి : ఎమ్. అప్పలరాజు, డి.నెం.1-1-100/7, శివాజీ పార్క్ దగ్గర, గౌరి నిలయం, శివాజీపాలెం, విశాఖపట్నం - 530017. వేరొక చిరునామా: శ్రీ మురళీ కృష్ణ ముత్యాల, తండ్రి : ఎమ్. అప్పలరాజు, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-4, 4వ అంతస్తు, సాగర్ మారుతీ నివాస్, సాగర్ నగర్, ఈనాడు లే అవుట్, ఎండాడ, విశాఖపట్నం - 530045 (ఎస్‌బిఐ హోమ్ లోన్ అకౌంట్ నెం.34421100595, ఎస్‌బిఐ హోమ్‌లోన్ టాప్ అప్ అకౌంట్ నెం.36275344511, ఎస్‌బిఐ సురక్ష లోన్ అకౌంట్ నెం.34428452825)
బి) బకాయిపడిన సొమ్ము : తేది. 17-02-2025 నాటికి రూ.18,97,686/- (అక్షరాల పద్దెనిమిది లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) + తేది. 18-02-2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలుగునవి.
సి) డిమాండ్ నోటీసు తేది : 17-02-2025, స్వాధీనత తేది : 23-04-2025
డి) స్థిరాస్తి వివరములు : షెడ్యూలు- ఎ: విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, విశాఖపట్నం రూరల్ మండలం, ఎండాడ గ్రామం, సర్వే నెం.లు 139/1, 3, 4, 5, 5B, 5C, 6, 7, 8A, 8B, 9, 10, 11 లోని పట్టా నెం.43, వుడా ఆమోదం పొందిన ఎల్.పి.నెం.7/95 యొక్క ప్లాట్ నెం.లు 62 & 63 లోని 835 చ॥గ॥లు లేదా 698.168 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. స్థలం హద్దులు : ఐటమ్ నెం.1 (ప్లాట్ నెం.62 విస్తీర్ణం 349 చ॥గ॥లు) : తూర్పు : 80 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.64 & 60, ఉత్తరం : ప్లాట్ నెం.63, దక్షిణం : ప్లాట్ నెం.61, ఐటమ్ నెం.2 (ప్లాట్ నెం.63 విస్తీర్ణం 486 చ॥గ॥లు) : తూర్పు : 80 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.64, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.62.
షెడ్యూలు-బి: పైన తెలిపిన 835 చ॥గ॥ల మొత్తంలో 36 చ॥గ॥లు లేదా 30.096 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో స్టిల్ట్, గ్రౌండ్ + 4 అంతస్తులతో కూడిన "సాగర్ మారుతీ నివాస్" అను పేరు గల అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తు నందు 1100 చ॥అ॥ల ఏరియా (కామన్ ఏరియాలు, దారులు, వరండాలు & మెట్లు మొ॥ వాటితో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ సదుపాయంతో గల ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-4 ఆస్తి . నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-4 (అసంపూరిత)కు హద్దులు: తూర్పు : కామన్ కారిడార్ & మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-3, దక్షిణం : ఓపెన్ టు స్కై.
(విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మధురవాడ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ పరిధిలోని సేల్ డీడ్ నెం.7022/2014, తేది.26.11.2014 ప్రకారం గల ఆస్తి).

తేది : 23-04-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పిడుగుపాటుకు 5 ఆవులు మృతి

**హుకుంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



మండలంలోని పట్టం పంచాయతీ డాబవలస గ్రామంలో పిడుగు పడి 5ఆవులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కొన్నోడి, లచ్చన్నకు చెందిన 3 ఆవులు, కొన్నోడి,సింహాద్రి కి చెందిన 2 ఆవులు పిడుగు పడి మరణించాయి. ఊరి పక్కన కొండపైన ఆవులు మేతకు తీసుకెళ్లి ఉండడంతో గాలి వానతో కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాలయని బాధిత రైతులు పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఆవులు ఒక సారిగా మృతిచెందడంతో రైతులు కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. సుమారు 4 లక్షల రూపాయలు వరకు నష్టం కలిగిందని బాధితులు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి మా కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

## టెన్త్ ఫలితాల్లో శ్రీమోదమాంబ హైస్కూల్ విజయదుందుభి

**పాడేరు, ఏప్రిల్24, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు స్థానిక శ్రీ మోదమాంబ పాఠశాలఖి విద్యార్థులు విజయ పరంపర కొనసాగిస్తుంది. తమ పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం రామిశెట్టి మధుబాబు (576), ద్వీతీయ స్థానం కిముడు లక్ష్మిప్రసన్న (574) తృతీయ స్థానంలో దూరు షణ్ముఖ భువనేష్ (553)నిలిచారు. సుమారు 18మంది విద్యార్థులు 500 మార్కుల పైబడి సత్తా చాటారు. అలాగే వంద శాతం ఉత్తీర్ణతతో, అత్యధిక మార్కులతో తమకు తామే సాటిగా తమ పాఠశాల ఫలితాలు కొనసాగిస్తుంది. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసారు.

## వేసవి క్రీడాశిక్షణ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం పద్మ అవార్డుల దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా క్రీడా ప్రాదికారిక అధికారి జగన్మోహనరావు**


**పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు జిల్లా ఆధ్వర్యంలో మే ఒకటవ తేదీ నుండి 31 వరకు అన్ని క్రీడా విభాగాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రాధికార సంస్థ అధికారి ఎ. జగన్మోహన రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిది నుండి 14 ఏళ్ళ వయసు గల బాల బాలికలకు వివిధ క్రీడాంశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన క్రీడాకారులు, క్రీడా అసోసియేషన్స్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వ్యయమ ఉపాధ్యయులు, కొచ్ లు మరియు సీనియర్ క్రీడాకారులు ఈ నెల 25వ తేదీన సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా క్రీడా ప్రాదికారిక సంస్థ, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యాలయం దరఖాస్తుల చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు 9000274225 మరియు 6303193400 సంప్రదించవచ్చుని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఉతర్వులతో భారత ప్రభుత్వం ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవం వేడుకలలో అందజేసే 2026 సంవత్సరం క్రీడాకారులు మరియు క్రీడ ప్రోత్సహాకుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన మార్గదర్శకాలు అనుకూలంగా దరఖాస్తులు పూరించి రూపంలో మరియు_ మెయిల్స్ ద్వారా 26వ తేది లో గా పంపవలిసింది గా తెలిపారు. ఇతర వివరాల కొరకు 9000274225, 6303193400 సంప్రదించవచ్చుని పేర్కొన్నారు.

## రైతులు విధిగా మట్టి నమూనాపరీక్షలు చేయించుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి**

**కొయ్యూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త**



మండలంలోని రైతులంతా తమ భూముల లోని మట్టి నమూనా పరీక్షలను విధిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి ఉమా దేవి కోరారు. గురువారం మండలంలోని కొమ్మిక పంచాయతీ, దేగలపాలెం రైతు సేవ కేంద్రంలో గ్రామంలోని వ్యవసాయ భూములయొక్క మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూడా తప్పనిసరిగా సంబంధిత భూమియందు మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షల వలన భూమిలో ఉన్న పోషకాలు, వాటి లోపాలను గుర్తించి పొలంలో ఎలాంటి పంటలు సాగుచేయాలో? తెలుసుకోవచ్చునని అదేవిధంగా పంట పొలాల్లో సూక్ష్మ పోషకాలు ఆవశ్యకతను గురించి కూడా తెలుసుకోవచ్చునని వివరించారు. కార్యక్రమంలో విహెచ్ఏ పెంటన్న, రైతులు పాల్గొన్నారు.

# గంజాయి వినియోగంతో సమాజానికి చేటు

**- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**





**పాడేరు,ఏప్రిల్24, ప్రభాతవార్త**

గంజాయి వినియోగంతో సమాజానికి చేటని గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. జిల్లాలో గంజాయి తగ్గుముఖం పట్టిందన్నారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గంజాయి సాగు నిర్మూలన పై ఈగల్, పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్, డ్వామా, డి. ఆర్. డి. ఏ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై గురువారం సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలో గంజాయి వినియోగంపై కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. కళాశాలల్లో అవగాహనా సదస్సులు, డి ఎడిక్షన్ సెంటరుకు ఎంత మంది వచ్చాని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంజాయి సాగు చేసే రైతులు,సరఫరాదారులు పై ప్రత్యేక దృష్టి పెట్టి అటువంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. గంజాయి విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, స్వయం ఉపాధి పథకాలు, బ్యాంకు రుణాలు, పశువులు, మేకలను మంజూరు చేయాలని స్పష్టం చేసారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలలో ఎన్ని ఫిర్యా దులు వచ్చాయని ఆరాతీసారు. గంజాయి నిర్మాలనపై గ్రామ స్థాయిలో బృందాలను ఏర్పాటుచేస్తామన్నారు. 15 వేల ఎకరాలల్లో నీడ తోటలు, పండ్ల తోటలు పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పది ఫెయిలైన విద్యార్థులతో సప్లమెంటరీ పరీక్షలకు ఫీజులు కట్టించాలని సూచించారు. వారపు సంతల్లో గంజాయిపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలని చెప్పారు.జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా వారి స్థిర, చరాస్తులను జప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గంజాయి స్మగ్లర్లకు గిరిజన గ్రామాల్లో ఆశ్రయం కల్పించడం నేరమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 221 గ్రామాల్లో గంజాయి సాగు నిర్మూలనపై అవగాహనా సదస్సులు నిర్వహించామన్నారు. పక్క మార్చి నెలలో 9 మందిపై కేసులు నమోదు చేసి 782 కేజీల గంజాయిని పట్టు కున్నామన్నారు. బస్టాండ్లలో పటిష్టమైన నిఘా పెట్టామని చెప్పారు. జాతీయ విద్యా విధానాన్ని సక్రమంగా అమలుచేయాలన్నారు. అనంతరం గంజాయి నిర్మూలనపై రూపొందించి గోడ పత్రికలనుఅధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమన్,రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ (వర్చువల్) జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, గృహ నిర్మాణ శాఖ ఇ ఇ బి. బాబు, డి ఎస్ ఓ, వెంకటరావు, ఈగల్ ఇన్సె పెక్టర్ ఎస్.రమేష్, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యోదయ స్ఫూర్తితో
# చిట్టచివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందాలి

**- 20 సూత్రాల కార్యక్రమాలు అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్**

**అరకులోయ, అరకు రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:**



ఆధునిక సమాజానికి దూరంగా మారుమూల గిరిజన తండాలలో నివసించే చిట్ట చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ పథకాలు అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం పైనంపాడు,అరకు వ్యాలీ మండలం కొత్త బల్లుగూడ పంచాయతీ పరిధిలోని సిమిలిగూడ గ్రామాల్లో జాతీయ పంచాయతీరాజ్ దివస్ సందర్భంగా జరిగిన గ్రామసభలలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ పథక లబ్ధిదారులతో సమావేశం అయిన క్షేత్రస్థాయిలో పర్యటించి జన్మన్ పథకం ద్వారా నిర్మిస్తున్న గృహాలను పరిశీలించారు. గిరిజన విద్య మరియు గ్రామీణ అభివృద్ధి సంస్థ(ట్రైడ్స్) ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను సామాన్యులకు చేరువ చేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజానికి దూరంగా జీవిస్తున్న గిరిజన తండాలు, గ్రామాల్లో ప్రజలకు మౌళిక కల్పనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడిగా విన్నూత్న పథకాలను అమలు చేస్తున్నాయని, తద్వారా గిరిజనులకు మౌళిక వసతుల కల్పన, ప్రభుత్వ పథకాలు అందించడం వంటి కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయని, వాటిలో భాగస్వాములై ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన్మన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో ఆయన సమావేశం అయ్యారు. గ్రామ పంచాయతీ పరిధిలోని కాకరపాడు, ఎగువ సొనభ, దిగువ సోనభ, కొంగుపుట్టు, దుర్గం, పల్లి మామిడి, గ్రామాల లబ్ధిదారులు చైర్మన్ కు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రధానంగా పయనంపాడు కాకరపాడు గ్రామాల మధ్య రహదారి సరిగా లేనందువల్ల ఇటుక, ఇసుక సిమెంట్ వంటే ఇన్పుట్ తెచ్చుకోవడం చాలా కష్టంగా ఉందని, ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లి తమ ప్రాంతంలో రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించిన చైర్మన్ రేపు పాడేరు లో జరిగే జిల్లా రివ్యూ సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణం రోడ్డు వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం కాకరపాడులో ప్రధానమంత్రి జన్మాన్ కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాకరపాడు గ్రామస్తులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన ఆయనకు గ్రామస్తులు తమ అవసరాలు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చర్చించారు., తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తగిన తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని చైర్మన్ దినకర్ సూచించారు. సిమిలిగూడ గ్రామంలో పీఎం జన్మన్ ప్రభుత్వ మంజూరు పత్రాలను చైర్మన్ దినకర్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ఎంపీడీవో లవ రాజు, ఎం డి ఓ తేజ, అరకు లోయ తాసిల్దార్ ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ఏఈ శెట్టి కాంతి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్ శాంతి కుమారి, కార్యదర్శిడొంబు నాయుడు, మండల అధ్యక్షులు మురళి, అరుకు ఇంచార్జ్ రామచంద్ర, పైనంపాడు సర్పంచ్ సీదిరి చెల్లెమ్మ, ఎంపీటీసీ వంతల తమన్న,వార్డు సభ్యులు కె గురుమూర్తి,మాజీ ఎంపీటీసీ సి హెచ్ బాబురావు, ట్రైడ్స్ సంస్థ ప్రతినిధి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలను అభివృద్ధి చేస్తాం: కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

ప్రాధాన్యతా క్రమంలో గ్రామ పంచాయతీలకు మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. డి. గొందూరు గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ వికసిత పంచాయతీ పథకంలో ఎంపికైన 15 గ్రామాల్లో డి. గొందూరు పంచాయతీ ఉందన్నారు. పంచాయితీ అవసరాలను గుర్తించి గ్రామసభలో తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపిస్తే అవసరమైన మంజూరులు చేస్తామన్నారు. పంచాయతీ నిధులు, లైన్ డిపార్టుమెంటులో అందుబాటులో ఉన్న నిధులతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. మహిళలు పొందిన బ్యాంకు లింకేజీలు సద్వినియోగం చేసుకుని వ్యాపారాలు చేయాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని చెప్పారు. నిరుద్యోగ యువత వ్యసనాలకు బానిస కాకుండా ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీ ఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళా పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ప్రధాన మంత్రి జన్ మన్ పథకంలో 15 మంది లబ్దిదారులకు గృహ మంజూరు పత్రాలను పంపిణీచేసారు. ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం రూ.2.39 లక్షల నిధులు విడుదల చేస్తోందన్నారు. లబ్దిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మాణాలు చేయాలని సూచించారు. మినుములూరులో గ్రామ సభజిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు మినుములూరులో గ్రామసభనిర్వహించారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో గ్రామ వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి. ఎస్.కుమార్, గృహ నిర్మాణ శాఖ ఇ ఇ బి. బాబు, ఈ ఓ పి ఆర్ డి రమేష్, నీతి ఆయోగ్ బృందం చైతన్య రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సర్పంచ్ సీదరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గిరి రైతుల ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి గిరాకి

**- రూరల్ పరిశ్రమల పార్కు ఏర్పాటుకు ఆలోచన**

**- ఐటిడిప ఇంచార్జి పిఓ,జెసి డా.ఎం. జె. అభిషేక్ గౌడ**

**పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**

గిరిజన రైతులు సాగు చేస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. గురువారం ఐటిడి ఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, పరిశ్రమల శాఖ అధికారులు, ఎంపిడిఓలతో గ్రామీణ పరిశ్రమల పార్కు ఏర్పాటుపై వ్యవసాయాధారిత ఒక రోజు వర్కుషాపు పరిశ్రమలు ఏర్పాటు నిర్వహించారు. జిల్లాలో చేయడానికి అవకాశం ఉందన్నారు. జి. మాడుగుల మండలం సాలభం పంచాయతీ లో రూరల్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడానికి ఆలోచనచేస్తున్నామన్నారు.గిరిజన రైతుల ఆర్థికంగా ఎదగడానికి పరిశ్రమల పార్కులు దోహద పడతాయాన్నరు. గిరిజన రైతులు పండిస్తున్న ఆర్గానిక్ కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం వంటి పంటలకు డిమాండ్ ఉందన్నారు. బ్యాంకు రుణాలు, పెట్టుబడులు ప్రభుత్వ శాఖల సహకారం ఏ విధంగా తీసుకోవాలి అనే అంశాలపై చర్చించారు. ఎక్కడ పరిశ్రమల పార్కులు పెడితే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందో అధికారులను ఎఫ్ పి ఓలను అడిగి తెలుసు కున్నారు. అనకాపల్లి, నర్సీపట్నం ప్రాంతాలలో శాటిలైట్ ఆగ్రో ఆర్గానికి ప్రాసెసింగ్ జోన్స్ ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆలోచన చేస్తున్నారని, పరిశ్రమల పార్కులు ఏర్పాటుపైనా ప్రభుత్వం దృష్టికి తీసుకునివెళ్లారని చెప్పారు. ఈ వర్కు షాపులో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా పరిశ్రమ అధికారి జి.రవిశంకర్, పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు నరసింహులు, ఎల్డీ ఎం.మాతు నాయుడు, ఎపి ఐ ఐ సి అధికారులు, ఎంపిడి ఓలు, ఎఫ్పి ఓలు, ఎస్టి ఓలు, ఎఫ్పిలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## పాడేరుశ్రీమోదకొండమ్మ పండగ పోస్టర్ఆవిష్కరణ

**పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



మే నెల 11,12,13 తేదీల్లో జరగనున్న ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారు. ఉత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన పాడేరు శాసన సభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు,పలు రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు,ఉత్సవ కమిటీ సభ్యులు చేతుల మీదుగా పోస్టర్ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ వజంగి కాంతమ్మ, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు, చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనుష దేవి , మాజీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు కొణతాల ప్రశాంత్, కేజీ యారాణి, సల్లా రామకృష్ణ, బోణంగి వెంకట రమణ, తమర్బ ప్రసాద నాయుడు, కొణతాల సతీష్, వెయ్యాకుల సత్యనారాయణ, కూడా సురేష్ కుమార్, తెడబరికి సురేష్ కుమార్, ఉప్పల వెంకట రత్నం, లకే రత్నాబాయి, స్వరూప, కుమారి, నవర గోవింద్, ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు, పలు రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు,

## పెహలగావ్ దాడికి వ్యతిరేకంగా చింతూరులో కొవ్వొత్తుల ర్యాలీ

**- ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**

**చింతూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



పెహల్గాన్ దాడిని నిరసిస్తూ చింతూరులో భారీ ఎత్తున యువత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారతదేశం సర్వమత సమ్మేళనమని, దేశ భద్రతకు ముప్పు వాటిలో ఏ అంశాన్ని ఉపేక్షించవద్దని, ఉగ్రవాద చర్యలను కఠినంగా అణిచివేయాలని, అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను కాల్చి చంపాలని, అమాయకులపై దాడులు చేస్తే ఏ భారతీయ పౌరుడు చూస్తూ ఊరుకోడని, ఉగ్రవాదులను కటింగ్ గా శిక్షించాలని, ఉగ్రవాదుల కాల్పులు మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రతి భారతీయుడు అండగా ఉండాలని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు డిమాండ్ చేస్తూ చింతూరులో స్థానికులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతూరు యువత ముందు వరుసలో నిలబడగా స్థానిక క్రైస్తవులు హిందువులు ముస్లింలు వ్యాపారులు మీడియా ప్రతినిధులు ఉద్యోగులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాధువులకు భోజనం ప్యాకెట్స్ పంపిణీ

**పాడేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి216ఎ జిల్లా గవర్నర్ కొల్లూరు పార్వతి (పూర్ణిమ) పుట్టినరోజు సందర్భంగా పాడేరు మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో సాధువులకు భోజనం ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రెండు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ శ్రీనాథ్ శిరీష. రీజినల్ సెక్రెటరీ శ్రీనాథ్ మని. ప్రెసిడెంట్ ఎస్ మనీ. సెక్రెటరీ శ్రావణి. కోశాధికారి. ఎస్.పార్వతి. ప్రెసిడెంట్ పి సంతో ష్. సెక్రటరీ ఎస్ రమేష్ కోశాధికారి ఎస్. అప్పారావుతదితరులు పాల్గొన్నారు.

## 23 కేజిలు లిక్విడ్ గంజాయి స్వాధీనం: ముగ్గురు అరెస్ట్

**పాడేరు,ఏప్రిల్24, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్, రాస్ట్రా కమిషనర్ నిశాంత్ కుమార్, మరియు డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ రాహుల్ దేవ్ శర్మ ఆదేశాల మేరకు స్టేట్ టాస్క్ ఫోర్స్ 1, సబ్ ఇన్స్పెక్టర్ మంగళగిరి సిబ్బంధి మరియు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, పాడేరు సిబ్బంది కి ముందు గా వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం బొక్కెల్లు గ్రామ జంక్షన్ మార్గ మధ్యలో పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఖారా దాసు, (చీకటిపల్లి గ్రామం చిత్రకొండ మండలం , ఒడిస్సా రాష్ట్రం కు చెందిన వ్యక్తి ), పంగి చిన్నారావ్ (మర్దపల్లి గ్రామం), వంతాల మహేష్ (గడిగుంట గ్రామం) నుండి 23 కేజిలు లిక్విడ్ గంజాయ్ (హాసహిస్ ఆయిల్) స్వాదీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ యం. హనుమంత నాయక్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి. వి. వి.ఎస్. యన . ఆచారి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ టి. కేశవ. హిరణ్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. స్వాధీనం చేసుకున్న 23 కేజీ గంజాయి లిక్విడ్ విలువ 13.80 లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కారం

**హుకుంపేట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఐటిడిఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ స్పష్టం చేశారు. గురువారం ఆయన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలం లో గల గడికించమండ సచివాల యంలో ఏర్పాటు చేసిన సమావేశా నికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవ రణ గురించి ఆయన వివరించారు. గ్రామంలో ఇప్పటివరకు ఈ పంచా యతీలో రెండుసార్లు పర్యటించా నని చెప్పారు. గ్రామానికి తాగునీటి పథకం, డ్రైనేజీలు, సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని పనులు ఇంకా ప్రారంభించాల్సి ఉందని ఆయన తెలిపారు. పంచా యితీ పరిధిలో ఉన్న గ్రామాల సమ స్యలను గుర్తించి గ్రామసభలో తీర్మా నం చేయాలని ఆయన పేర్కొన్నా రు. మహిళలకు, బాలలకు పంచాయితీ రాజ్ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. గ్రామసభలపై మహిళలకు అవగా హన ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళుతు న్నారా లేదా అని గ్రామస్తులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ ఈశ్వర మ్మ సచివాలయం సిబ్బంది, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో శ్రీ ఆంజనేయ విగ్రహప్రతిష్టా

**- విగ్రహదాత ఏపి జెన్ కో ఉద్యోగి**

**మోతుగూడెం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**



చింతూరు మండలం గూడురు పంచాయితి పరిదిలో ఉన్నా దబ్బగూడెం గ్రామంలో గురువారం ఉదయం శ్రీదుర్గామల్లేశ్వర స్వామి పొల్లూరు వారి సహాయ సహకారాలతో శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహదాతలు దొడ్డా.కొండబాబు శారద దంపతులు చేతుల మీదుగా విగ్నేశ్వర పూజా అభీశేకాలు హోమం ద్రవ్యపూర్ణాహుతి అనంతరం అంజన్నా విగ్రహప్రతిష్ట తదితర కార్యక్రమాలన్ని పొల్లూరు గ్రామానికి చెందిన అయినవిల్లి.స్వామిశర్మ తో జరిపించారు. విగ్రహదాత ఏపీ జెన్కో సీలేరు కాంప్లెక్స్ మోతుగూడెం సివిల్ విభాగం లో ఏడిఈ గా కొండబాబు విదులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఏపీ జెన్ కో అధికారులు చీప్ ఇంజనీర్ వాసుదేవరావు డి.ఈ భాలకృష్ణ డిఈటి ప్రసాద్ మరియు మోతుగూడెం పొల్లూరు పరిసర గ్రామస్తులు అందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. 78 సంవత్సరాల స్వాతంత్రభారతవనిలో మారుమూల అటవి గిరిజనగ్రామల్లో గిరిజనులకు గిరిజన దేవతలను ఆరాధించటం వారి జీవనశైలిలో ప్రదమభాగమైనప్పటికి ఏడున్నర దశాబ్దాల అనంతరం ఇలా ఆ గిరిజన గ్రామల్లో గిరిజనుల హృదయాల్లో శ్రీ ఆంజనేయుని విగ్రహప్రతిష్టాపనతో హిందుమతధార్మిక ప్రచార సిద్దాంత సాంప్రాదాయలను భక్తిభావంతో భవిష్యత్తారలవారికి తెలియచెస్తూ అందించుటలో ఏడిఈ కొండబాబు శారద దంపతులను చీప్ ఇంజనీర్ తదితర అధికారులతో పాటు గిరిజనలంతా అభినందిస్తున్నారు.

## పప్పుశెట్టిపాలెం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

గొలుగొండ ఏప్రిల్ 24, ప్రభాతవార్త



పంచాయతీ నిధులు దుర్వినియోగంపై పప్పుశెట్టిపాలెం పంచాయితీ సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మీ చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని శిరీషరాణి ఆదేశాలు అందాయని ఎంపీడీవో మేరీ రోజ్ తెలిపారు. పంచాయితీ శివారు గిరిజన గ్రామమైన జమ్మాదేవిపేట గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పేరుతో మూడు విడతల్లో 2 లక్షల 94000 నిధులు మార్చుకున్నారని అన్నారు. ఈ నిధులు దుర్వినియోగం అయ్యే అంటూ గతంలో అందిన ఫిర్యాదు పై మూడు దపాలన విచారణ చేసి నిర్ధారణ చేశామని ఎంపీడీవో అన్నారు. ఈ అంశంపై జిల్లా పంచాయతీరాజ్ అధికారికి లేఖ రాయిగా ప్రాథమిక విచారణ ఆధారంగా ఆంజనేయ నివేదిక ప్రకారం గురువారం రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యా అన్నారు. సర్పంచ్ భర్త రామకృష్ణ నాయుడు కాంట్రాక్టర్గా వ్యవహరించి మూడు విడతల్లో విధులు మార్చుకున్నారని విచారణలో నిర్ధారణ అయింది అన్నారు. కమ్యూనిటీ హాల్ గ్రామస్తులు అంత శ్రమదానంతో నిర్మించుకుంటే అధికారాన్ని అడ్డుపెట్టుకొని పంచాయతీ నిధులు కాల్ చేశారని అన్నారు.

## పేకాట శిబిరంపై దాడి..ఏడుగురు అరెస్ట్.!

నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డిగళ్ళు పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న శిబిరం పైన సిఐ కె. కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు, సిబ్బంది కలిసి గురువారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడుల్లో ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి 35230 రూపాయలు స్వాధీనపరచుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## నూతిలో జారిపడ్డ వ్యక్తి మృతి

సబ్బవరం ఏప్రిల్ 24 ప్రభాతవార్త



గొర్రెలు కాస్తుండగా నూతిలో జారిపడ్డ వ్యక్తి మృతి చెందినట్లు సిఐ పి రమణ తెలిపారు, సబ్బవరం మండలం నార్పాడు గ్రామానికి చెందిన నంబరు సేన అప్పారావు 59 సంవత్సరాలు మంగళవారం గొర్రెలు కాస్తుండగా వాటికి నీరు పెడుతూ నూతిలో కాలుజారి పడిపోగా మధ్యాహ్నం వాళ్ళ కుటుంబీకులు చూసి వారిని బయటికి తీగ మృతి చెందినట్లు బుధవారం తన కుమారుడు నంబరు లోవ రాజు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారని ఈ కేసును ఎస్ఐ సింహాచలం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## కల్లుగీత కార్మికుడు మృతి.!

నక్కపల్లి, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి పడిన సంఘటనలో ఒక గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన.! మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన దమ్ము అప్పలకొండ (41) బుధవారం మధ్యాహ్నం తాటి చెట్టు పైనుంచి కమ్మలు కొడుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అప్పలకొండను కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కాకినాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు హెచ్సి వెంకటరావు కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ఆదర్శంగా నిలిచిన ఆదర్శ పాఠశాల

నక్కపల్లి, ప్రభాతవార్త









ఎస్ రాయవరం మండలం అడ్డు రోడ్డు తిమ్మాపురం ఆదర్శ పాఠశాల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆదర్శంగా నిలిచింది. ఈ ఫలితాల్లో పి. మహి( 590) ,జి. బిందు మాధవి, (584 )వై. శ్రీ రూపిక,(582)ఏ. సాయి సత్యనారా యణ (580) మార్కులు సాధించారు. వీరితో పాటు 577, 576, 575, 574 మార్కులతో పాటు 55 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నల్లపు రాజు సీతారామరాజు తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు.!

నక్కపల్లి ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం వమ్మ వరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న శిబిరంపై ఎస్సై విభీషణరావు గురువారం సాయంత్రం దాడిచేశారు. ఈదాడిలో ఐదు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి 7300 నగదు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసే అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో హోంగార్డు నాగేశ్వరరావు, నానాజీలు ఉన్నారు.

# 6 నుంచి నర్సీపట్నం శ్రీ అయ్యప్పస్వామి విగ్రహ యంత్ర పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు

నర్సీపట్నం, ఏప్రిల్ 24,ప్రభాతవార్త

మే 6 నుంచి 8వ తేదీ వరకు నర్సీపట్నం శ్రీశ్రీ అయ్యప్పస్వామి వారి విగ్రహ యంత్ర పునప్రతిష్ఠ కార్యక్రమాలకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో గురువారం ఈ కార్యక్రమాల కరపత్రాలను రాష్ట్ర శాసనసభస్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 6న శైవఆగమ సంప్రదాయంలో తూర్పుగోదావరి జిల్లా పెడపర్తి వాసి యలమంచు కృష్ణమూర్తి శివాచార్య నేతృ త్వంలో మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, కలశారాధన, మూల మంత్ర హోమాలు, ధ్వజారోహణం, తీర్థప్రసాదాల పంపిణీ జరుగుతుందన్నారు. 7న గవ్యాంత పూజ, వాస్తుపూజ, క్షీరాభిషేకం, గ్రామప్రదక్షిణం, ధాన్యాధివాసం, శాంతిహోమం, దేవతా హోమములు నిర్వహించబడతాయని, అదే రోజు సాయంత్రం 4 గంటలకు విగ్రహమూర్తుల ఊరేగింపు, రథయాత్ర జరుగుతుందన్నారు. 8న ఉదయం 5 గంటలకు సంకల్పం, యంత్ర పూజ, గర్తన్యాసం, రత్నన్యాసం, ద్రవ్యనిక్షేపణం, అనంతరం ఉదయం 6:54 నిమిషాలకు ఉత్తర నక్షత్రం వృషభ లగ్నంలో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, కళాన్యాసం, జీవన్యాసం, కుంభాభిషేకం, దీక్షావిమోకము, ధ్వజావరోహణం, శాంతిపఠసం జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ



అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, సువర్ణ దంపతులు, మున్సిపల్ కౌన్సిలర్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్, దివ్యశ్రీ దంపతులు హాజరు కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

# 26న మత్స్యకార భరోసా పంపిణీ ఏర్పాట్లు





## - పరిశీలించిన "కొప్పిశెట్టి"

నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందజేసే మత్స్యకార భరోసా ఈనెల 26వ తేదీన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా మత్స్యకారులకు అందజేసేందుకు సిద్ధం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం లో ఉన్న అర్హత కలిగిన మత్స్యకారులు అందరికీ ఈ భరోసాను పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. అందుకు నక్కపల్లి వేదికగా మత్స్యకార భరోసా నియోజవర్గ స్థాయిలో ఉన్న వారందరికీ అందజేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసే విషయంలో నియోజకవర్గంలో ఉన్న మత్స్యకారు ముఖ్య నాయకులు, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో సమావేశం అయ్యారు. ముఖ్యఅతిథిగా పాల్గొనే రాష్ట్ర హోమ్ వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు అందుకు సంబంధించిన ఏర్పాట్లను వెంకటేష్ నాయకత్వంలో పరిశీలించారు. కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో నక్కపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈనెల 26 శనివారం ఉదయం 10.00 గంటలకు మత్స్యకార భరోసా రాష్ట్ర హోం మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేస్తారని చెప్పారు. ముందుగా నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గం అన్ని మండలాల మత్స్యకార నాయకులతో వెంకటేష్ సమావేశమై చర్చించారు. ముందుగా జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్ తోపాటు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు లతో చర్చించారు. మత్స్యకార భరోసా పై ఈ సమావేశంలో నియోజకవర్గం నాయకులతోపాటు మత్స్యకార జిల్లా అధ్యక్షులు గోసల తాతారావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండల కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్ లు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న మత్స్యకారలు అందరూ జనసేకరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గరికిన సింహాద్రి, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, ఎంపీటీసీ పిక్కి సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, ఎర్రిపల్లి అప్పలరాజు, గరికిన నూకరాజు, బొంది దేముడు, మాజీ సర్పంచ్ సోడిపల్లి బంగారి, సిరిపిల్ల అప్పలరాజు, వంక హరి, పిక్కి కోదండరావు, వాసపల్లి శివ తదితరులు ఉన్నారు.

# పరిశ్రమల కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించండి..

## - లేదంటే దీక్షలే: " సీరం"

నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పెట్రో కారిడార్ లో భాగంగా ఏపీఐఐసీ ద్వారా సముద్ర తీర ప్రాంతంలో ఉన్న గ్రామాలను ఆనుకొని ఉన్న భూములను పరిశ్రమల కోసం కేటాయించడం.. ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా చేయడం దారుణమైన చర్య అని, తక్షణమే పరిశ్రమల విషయమై ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయాలని ,చేయని యెడల అన్ని వర్గాల ప్రజలతో దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వైకాపా మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి హెచ్చరించారు. గురువారం మండలంలోని రాజయ్యపేట గ్రామ శివారులో ఉన్న నూకతాత ఆలయం సమీపంలో ఏపీఐఐసీ సేకరించిన భూములు వద్ద చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న మత్స్యకారుల నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమలకు వ్యతిరేకం కాదని కానీ రాష్ట్ర ప్రభుత్వం ,ఏపీఐఐసీ అధికారులు భూములు తీసుకున్న రైతులకు కనీసం ఏ పరిశ్రమలు పెడుతున్నారు.. అనేది ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా తెలియజేయకపోవడం అన్యాయమని ,ఆ ప్రజాభిప్రాయ శాఖను ద్వారా పరిశ్రమల కోసం తీసుకునే భూములు సంబంధిత రైతులకు ఏ రకమైన సహకారం అందిస్తున్నారనేది తెలియజేయడానికి అవకాశాలు ఉంటాయని,అటువంటిది చేయకుండా రైతులకు అన్యాయం చేయడం దారుణం అన్నారు. తక్షణమే ఏ పరిశ్రమలు పెడుతున్నారు.. ఆ పరిశ్రమల ద్వారా రైతులకు ఎటువంటి అవకాశాలు కల్పిసున్నారు, భూములు ఇచ్చే రైతులకు, మత్స్యకారులకు ,వారి కుటుంబాలకు ఎటువంటి లబ్ధి చేకూరుస్తున్నారనేది తెలియచేయాలని ,ప్రతి కుటుంబానికి ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ లో భాగంగా ఆర్ కార్డ్ ఇవ్వాలని, మత్స్యకార కుటుంబాలకు నిత్యం జీవనోపాధికి భరోసా కల్పించాలని, ప్రతి కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇటువంటి హామీలు ఇవ్వకుండా దొడ్డిదారిన పరిశ్రమలు నెలకొల్పేందుకు చూడడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రమాదకరమైన బల్క్ డ్రగ్స్ కంపెనీ పనులు ప్రారంభించారని, ఆ ప్రారంభించిన పనులు చూసి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు, రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. బల్క్ డ్రగ్స్ తో పాటు భవిష్యత్తులో ఎటువంటి కంపెనీలు వచ్చిన ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా దొడ్డిదారిన కంపెనీలు నెలకొల్పాలని చూస్తే ఆందోళనలు తప్పు అని, రాజకీయాలకు అతీతంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేపడుతాదని హెచ్చరించారు. ఈ విషయాన్ని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, పాయకరావుపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, మాజీ మంత్రి ,జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, ఉత్తరాంధ్ర జిల్లాలు ఇంచార్జ్, మాజీమంత్రి కురసాల కన్నబాబు, అనకాపల్లి పార్లమెంట్ ఇన్చార్జి కరణం ధర్మశ్రీ,



నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల దృష్టికి తీసుకెళ్లి మత్స్యకారులు, రైతులు, నిరుద్యోగులు ,ప్రజల పక్షాన నిలుచుకునేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. అప్పటికి ముందుకు రాకపోతే వారందరూ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసేందుకు తీర ప్రాంతంలో మత్స్యకార గ్రామాల ప్రజలతో సమావేశాలు, సభలు నిర్వహించనున్నామని నరసింహమూర్తి తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ ఆందోళన కార్యక్రమాలకు రైతులు, ప్రజలు, నిరుద్యోగులు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మత్స్యకార నాయకులు ఎరుపల్లి, ముసలయ్య ,నగేష్, మైలపల్లి అప్పలరాజు ,మెరుగు కొర్లయ, పిక్కి రాము, పైడితల్లి లోకనాథం, లక్ష్మణరావు ,జోగిరాజు, సత్తయ్య, కోడ కృష్ణ , కారే వెంకటేష్, కోసెట్టి అప్పారావు, పెద్ద నూకరాజు, బొంది గోవిందు, అజ్జుల బాబ్జి, సిరిపల్లి వెంకటేష్, ఒసిపిల్లి తాతాజీ, అర్జీలు మాధవ, పిక్కి కాశి, చేపల సోమేరు, పిక్కి నూకరాజు, రంగాల అప్పలరాజు, కోడా నూకరాజులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

నర్సీపట్నం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం భవన నిర్మాణ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సత్తిబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది భవన్ నిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. పోరాడి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును సాధించుకున్నారని చెప్పారు. ఈ బోర్డులో ఉన్న వందల కోట్ల రూపాయలను గత ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలకు తరలించిందని, మెమో 1214 ని విడుదల చేసి బోర్డును నిర్వీర్యం చేసి కార్మికులకు రావలసిన పథకాలు ఇవ్వకుండా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే నేటికి పది నెలలైనా హామీ నెరవేర్చలేదన్నారు. కార్మికులు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, వారిని ఆదుకునే నాధుడు లేకుండా పోయారని చెప్పారు. అనేక రాష్ట్రాల్లో కార్మికులకు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇక్కడ మాత్రం ఎటువంటి పథకాలు అమలు కావడం




లేదాన్నరు. జిల్లా గౌరవ అధ్యక్షులు అడిగర్ల రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును రద్దు చేయాలనుకుంటుందన్నారు. ఇదే జరిగితే దేశంలో 5 కోట్ల భవన నిర్మాణ కార్మికలు నష్టపోతారని, పెద్ద పెద్ద నిర్మాణ కంపెనీలకు, బిల్డర్స్ కు మేలు చేయడానికి ఈ చట్టం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీరామ రమణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం..

ఎలమంచిలి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె ఎస్ కొండలరావు ఆధ్వర్యంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోదుపు గోవిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవిందు మాట్లాడుతూ మనదేశంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రత్యేక ఏప్రిల్ 24 నిర్వహిస్తున్నారని, స్థానిక పాలన వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయి. గ్రామీణాభివృద్ధి ప్రోత్సహించడంలో సామాజిక సాధికారతలో వీటి పాత్ర ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం మహోత్సునికి ఘన నివాళులు

నక్కపల్లి,ప్రభాతవార్త



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో మండలంలోని పలుచోట్ల జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలు కార్యక్రమాలు ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పంచాయతీరాజ్ వ్యవస్థ చాలా కీలకమైన వ్యవస్థని ,ఈ వ్యవస్థను గౌరవిస్తే గ్రామీణ వ్యవస్థ ముందడుగు వేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ తోపాటు సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మండల ఇంజనీరింగ్, పరిషత్తు సిబ్బంది ఉన్నారు.

## రోలుగుంటలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

రోలుగుంట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రోలుగుంట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంపీపీ శ్రీనివాసరావు మరియు ఎంపీడీవో పంచాయతీరాజ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీ ఎర్రం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ అభివృద్ధిలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతాయని అందుకు పంచాయతీరాజ్ ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావుతో పాటు ఎంపీడీవో నాగేశ్వరరావు. ఈ వార్డ్ శేషగిరిరావు, అలాగే సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రమణ మరియు తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహపూర్వకమైన పంచాయితీ డిఎల్ పురం..

### - జాతీయ అవార్డు అందుకున్న సర్పంచ్ "కిల్లాడ "

నక్కపల్లి, ప్రభాతవార్త




జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని డిఎల్ పురం గ్రామానికి చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ టీం నందు జాతీయ పంచాయతీ దినోత్సవ అవార్డు లభించింది. గురువారం అమరావతి మంగళగిరి పీకే కన్వీగ్జాన్ హాల్ నందు జరిగిన వేడుకలు నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,పంచాయతీ రాజ్ కమీషనర్ కృష్ణతేజ ల చేతుల మీదుగా సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శి వి. నరసింహారావు అవార్డులు అందుకున్నారు.

## ఎలమంచిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా "తల్లా"

నక్కపల్లి, ప్రభాతవార్త



ఎలమంచిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తల్లా సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో వీరితోపాటు ఉపాధ్యక్షులుగా కే. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎల్ వి రామకృష్ణారావు, కోశాధికారిగా ఎం. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా కృష్ణ, మహిళ ప్రతినిధిగా సిహెచ్, అరుణశ్రీలు ఎన్నికయ్యారు.

## ఉత్తమ వీఆర్పీగా నూకరాజుకు ప్రశంస పత్రం

గొలుగొండ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



గొలుగొండ మండలం ట్రప్పు శెట్టి పాలెం గ్రామపంచాయతీ వీఆర్పీగా పనిచేస్తున్న నూకరాజు ఉత్తమ విఆర్పి అవార్డును అందుకున్నాడు. విజయవాడలో ఉపాధి హామీ పథకం నిర్వహణ అధికారుల నుండి ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా పప్పుచారుపాలెం గ్రామ ప్రజలతోపాటు మండలంలో తోటి విఆర్పీలు కూడా నూకరాజుకు అభినందనలు తెలియజేశారు.

## ఉగ్రవాది దాడిలో మృతి చెందిన మృతులకు ఘన నివాళులు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన మృతులకు సంతాపం తెలియజేస్తూ జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సంతాప దినాలు పాటిస్తున్నారు. అందులో భాగంగా రెండవ రోజైనా గురువారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి జనసేనకేంద్ర కార్యాలయం వద్ద సంతాప దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, ఉపమాక పంచాయతీ అధ్యక్షులు పాము గణేష్, జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేషన్ సభ్యులు పిక్కి స్వామి, యలమంచిలి చంద్రరావు, బత్తిన గోవిందరావు, రాజు బంగారి, ఏరిపల్లి చిన్న, తులసి, మంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడులను నిరసిస్తూ కూటమి ఆధ్వర్యంలో రెండవరోజు శాంతియుత నిరసన

ఎలమంచిలి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడిలో భారతీయులను 26 మందిని అతి కిరాతకంగా కాల్చి చంపినందుకు నిరసనగా నియోజకవర్గ కూటమినాయకుల ఆదేశాల మేరకు పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర, ఉదయం నుంచి 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు, గొర్లె నానాజీ, కొఠారి సాంబ, జనసేన రూరల్ అధ్యక్షులు అన్నం బాబ్జి, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, పిట్ట శ్రీను, లవడు లావరాజు, లాలం సోమనాయుడు, బొద్దపు రమణ, నమ్మి రమణ, కరణం రవి, గొర్లె బాబురావు, కోటార్ శ్రీను, ఊటకోట రమేష్. గుర్రాల రాము, గుర్రాల శేఖర్, లంక రాజు, మల్లికార్జునరావు, చిట్టిబాబు, శివ, టౌన్ రూరల్ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు సత్యసాయి భజన మండలి మజ్జిగ పంపిణీ

గొలుగొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



శ్రీ సత్య సాయి బజిరిమండలి ఆధ్వర్యంలో ఏ ఎల్ పురం కొంగ సింగి గ్రామాల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎస్సై తారకేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. 200 మంది కూలీలకు వేసవి తాపానికి ఉపసమనం కలిగేలా మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. మేజర్ పంచాయతీ స్థానిక బస్టాండ్ వద్ద ప్రజలకు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా ఆర్డబ్ల్యూఎస్ జేఈ "నాగభూషణ్"

నక్కపల్లి, ప్రభాతవార్త



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారిగా అరుగుల నాగభూషణం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. జల జీవన్ మిషన్ విషయంలో నాగభూషణ్ చేసిన కృషికి ఈ అవార్డు లభించింది. నాగభూషణం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తో పాటు మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ సర్పంచ్‌గా తిరుపతిపాలెం సర్పంచ్ రవికుమార్



రణస్థలం, ఏప్రిల్ 24ప్రభాతవార్త

ఉత్తమ సర్పంచ్‌గా తిరుపతిపాలెం సర్పంచ్ ఆకుల రవికుమార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా ఈ పత్రాన్ని ఆయన అందుకున్నారు. పంచాయతీని పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పలు అభివృద్ధి పనులు వేగవంతంగా పంచాయతీ అభివృద్ధికి ఆయన చేస్తున్న నిరంతర కృషికి ఈగుర్తింపు లభించింది. ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికై ప్రశంసా పత్రాన్ని అందుకున్న రవికుమార్‌కు పంచాయతీ ప్రజలు అభినందనలు తెలిపారు.

## హత్యకేసులో నిందుతుడు అరెస్టు

రణస్థలం, ఏప్రిల్ 24ప్రభాతవార్త



మండలంలోని పైడిభీమవరంలో ఈనెల 19న సంబంధించిన మహిళ హత్య కేసులో నిందుతుడు కొండక వీర్రాజును గురువారం అరెస్టు చేసినట్లు జెఆర్‌పురం సిఐ అవతారం తెలిపారు. మండల కేంద్రంలో జెఆర్‌పురం సర్కిల్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. పైడిభీమవరం హోటల్‌లో పని చేస్తున్న వీర్రాజుకు అదే హోటల్‌లో పని చేసిన మృతిరాలు ఆవాల భువనితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో హోటల్ యజమాని వీర్రాజును పనిలో నుంచి తొలగించాడు. దీంతో వీర్రాజు ఆమెను గొంతు కోసి హత్యచేశాడు. నిందుతుడు కమ్మసిగడాం జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈయనతో పాటు జెఆర్‌పురం ఎస్ఐ చిరంజీవి ఉన్నారు.

## ఘనంగా సత్యసాయి ఆరాధన దినోత్సవం



నరసన్నపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

స్థానిక మారుతీనగర్‌లోని భగవాన్ శ్రీసత్యసాయిబాబా మందిరంలో గురువారం ఘనంగా సత్యసాయి ఆరాధన దినోత్సవాన్ని పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తిశ్రద్ధలతో జరిపారు. గురువారం ఉదయం ఓం కారం, సుప్రభాతం, నగర సంకీర్తనతో స్వామి వారి తండూలాలు, అష్టోత్తర శతనామావళి ఆరాధనం, మహానారాయణ సేవ, సాయంకాలం ఊరేగింపు, ప్రత్యేక నామ సంకీర్తన, మంగళ హారతితో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సమితి కన్వీనర్ ఎం.ఎల్.నాయుడు, శర్మ జగన్నాయుడు, రామకృష్ణ, పాటోజు నాగేశ్వరరావు, ఆర్.అప్పలస్వామి, సుధ, నిర్మల, గోవిందరావు, వాసుదేవరావు, సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఉషోదయ యువజన సంఘం

కవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



కవిటి ఉషోదయ యువజన సంఘం నూతన కార్యవర్గం గురువారం ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధులతో పాటు ఉషోదయ మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



కవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండలం వరక పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ సావిత్రి పురియా అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో సమస్యలపై చర్చించుకోవడం జరిగింది. ఈ మేరకు సర్పంచ్ సావిత్రి పురియా మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రత్యేక గ్రామసభ అనంతరం గ్రామ ప్రజలు, సచివాలయ ఉద్యోగులచే సర్పంచ్ సావిత్ర పురియా మరియు పంచాయతీ కార్యదర్శి మామిడి హరికృష్ణకు పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు, క్షేత్రస్థాయి ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

**కవిటిలో..:**

జాతీయ పంచాయతారాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం కవిటి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, ఈఓ జి.వీరభద్రస్వామి, గ్రామపెద్దలు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది,గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## పీఏసీగా తమ్మినేని నియామకం పట్ల వైకాపా నేతల హర్షం

కొత్తూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ సలహా కమిటీ (పొలిటికల్ అడ్వైజరీ కమిటీ–పీఏటీ) సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఎన్నికైన విషయం పాఠకులకు విధితమే. ఈ మేరకు పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం వైకాపా మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు, కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణలతో పాటు పలువురు మండల వైసీపీ నేతలు, మాజీ స్పీకర్ తమ్మినేనిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువ కప్పి అభినందనలు తెలియజేశారు. మాజీ స్పీకర్, వైఎస్సార్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు తమ్మినేనిని కలిసిన వారిలో కొత్తూరు మండల వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, రైతు విభాగం అధ్యక్షులు ఎన్.కృష్ణమూర్తి, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, నర్సి రెడ్డి, వరాహలింగం తదితరులు ఉన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

సంతకవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమం గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమం ఎంపీడీఓ ఎస్.రఘునాధాచారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. మొదటగా జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్‌గామ్ ఉగ్రవాదులు చేతులో మరణించిన వారి కోసం ఐదు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కనకల సన్యాసినాయుడు–తాలాడ, వావిలపల్లి శ్రీనివాసనాయుడు–మందరాడ, టంకాల సూర్యుడమ్మ–గొల్లవలస, పొట్నూరు శంకరరావు–సంతకవిటి, పందు పాపారావు–కృష్ణవలస, సంతకవిటి బి బి కో ఆప్ట్ మెంబర్ షేక్ హేయత్‌లకు జ్ఞాపికలకు అందజేసి దుశ్శాలువలతో సత్కరించడం జరిగింది. మండల తహశీల్దార్ సత్యం, మండలస్థాయి అధికారులు, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



**ఉత్తమ జర్నలిస్ట్‌గా అవార్డు అందుకున్న కవిటి ప్రజాశక్తి విలేకరి పూడి సత్యనారాయణకు కవిటి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావుచే సన్మాన కార్యక్రమం జరిగింది. ప్రభాతవార్త-కవిటి**

## తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు గ్రామాల ప్రజలు తాగునీరు అందించాలని, విద్య,ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్దఎత్తున వినతిపత్రాలు అందజేశారు. టెక్కలి మండలం అక్కువరం గ్రామానికి చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు తమ పాఠశాల ప్రస్తుతం ఎనిమిదో తరగతి వరకు ఉందని వాటిని ఉన్నత పాఠశాలగా మార్చాలని, లేదా యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి విద్యాశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి యధావిధిగా పాఠశాల కొనసాగించాలని ఆదేశించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల అవసరాలు దృష్టిలో పెట్టుకుని యూనివర్శిటీ రూ.38 కోట్లు నిధులతో నిర్మించిన పరిపాలన భవనం ఈ నెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడుకు కోరారు. ఆయన అధికారులతో మాట్లాడి ప్రారంభోత్సవం చేసేందుకు సన్నద్ధం చేపడతామని పేర్కొన్నారు. ఆచార్యులు జివికె.రజిని, పి.జాత, సామ్రాజ్య లక్ష్మి తదితరులు ఉన్నారు. అలాగే సహాయ న్యాయవాదిగా నియమితులైన గొద్దు భాగ్యలక్ష్మి గురువారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మార్యదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు రవి బాబ్జి, రాంజీ, తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వ ఆమోదం హర్షణీయం

ఆముదాలవలస, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెల్పడం ఎంతో హర్షణీయమని మాజీ ఎంపీటీసీ లోపింటి నారాయణరావు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు నాయుడు, మందకృష్ణమాదిక చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 1995 నుంచి 2025 వరకు వర్గీకరణ ఉద్యమానికి సహాయ సహకారాలు చంద్రబాబు అందించారన్నారు. గతంలో 2000 సంవత్సరంలో వర్గీకరణ చేశారనిదాని వలన మాదిగలు చాలా లాభపడ్డారని, మందకృష్ణ మాదిగ,ఎంఆర్‌పిఎస్ పోరాటాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకు విస్తృత పరిచారన్నారు.కీలకమైన దశలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమ లక్ష్యాన్ని, వెనుకబడిన కులాలకు కూడా అందాలనే సంకల్పంతో సుప్రీం కోర్టులో ఏడు మంది సభ్యుల ధర్మాసనాన్ని వేసి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేటట్లు సహకరించిన నరేంద్రమోడీకి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించి వర్గీకరణలు అమలు పరుస్తున్నందుకు, నాయకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామాల్లో నియోజకవర్గంలో సంబరాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు లోపింటి తేజేశ్వరరావు, సవలాపురపు భాస్కరరావు, టింగ రాజు, ఎచ్చెర్ల మహాలక్ష్మి, నవిరి గణేష్, గొంటి రాము, కంటిపాక పార్వతి, ఎచ్చెర్ల వైకుంఠం, సవలపురపు రామారావు, కూర్మాన అశోక్, కూర్మాన గణేష్, మురపాక పండు, సవలపురపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి



నందిగాం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పలాస శ్రీచైతన్య పాఠశాల సంచలన ఫలితాలను సాధించింది. 597 మార్కులతో సి.హెచ్.శ్రావ్య లలితాంజలి జిల్లాలో ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో విజయకేతనం ఎగురవేసింది. 590 పైబడి 9 మంది విద్యార్థులు, 550 పైబడి 84 మంది విద్యార్థులు 100కి 100 మార్కులతో 75 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో, 515 బ్రాంచ్‌ల యావరేజ్‌తో విజయం సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీచైతన్య పాఠశాలల ఉత్తరాంధ్ర ఏజీఎం ఎం.వి.సురేష్, రీజనల్ ఇన్‌చార్జ్ రామినాయుడు, కోఆర్డినేటర్ బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ వై.రామకృష్ణ, అకడమిక్ డీన్ జోగారావు, సి–బ్యాచ్ ఇన్‌చార్జ్ షన్ముఖరావు, అసోసియేట్ డీన్ ధర్మారావు, ఏఓ జయబాబు, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీలవేణి పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాన్నిచ్చి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై.రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించడానికి మా స్కూల్ ప్రోగ్రాములు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు మా విద్యార్థుల కృషి, తల్లిదండ్రులు ప్రోత్సాహం, అంకిత భావం ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## పీజీ డిప్లొమా ప్రవేశాలు

టెక్కలి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీలో 2026 సంవత్సరానికి డెవలప్‌మెంట్ లీడర్‌షిప్‌లో పీజీ డిప్లొమా కోర్సుకు ప్రవేశాలు ప్రారంభించామని అజీమ్ ప్రేమ్‌జీ స్కూల్ ఆఫ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ అరిమా మిశ్రా తెలిపారు. ఈ పదకొండు నెలల డిప్లొమా ప్రోగ్రామ్ పని చేస్తూ చదువుకునే వారి కోసం రూపొందించామని పేర్కొన్నారు. ఇది మూడు సెషన్లుగా ఉంటుందన్నారు. ఆన్–క్యాంపస్, ఆన్‌లైన్ లెర్నింగ్ మిశ్రమంగా కలదన్నారు. ఈ కోర్సు కోసం ఎనిమిది సంవత్సరాలకు పైగా అభివృద్ధి రంగ అనుభవం ఉన్న మధ్యస్థాయి లేదా సీనియర్ స్థాయి బాధ్యతలు నిర్వహిస్తున్న అభ్యర్థులు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రస్తుతానికి నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న వారు లేదా త్వరలో అలాంటి పాత్రలు చేపట్టబోయే వారు దీనికి అర్హులు అన్నారు.

## వేసవి సందర్భంగా ప్రత్యేక ఉపకరణాలు

గార, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో చల్లగా మరియు సౌకర్యవంతంగా ఉండటానికి ప్రత్యేక ఉపకరణాలు అమెజాన్ డాట్ ఇన్‌లో అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తి సీజన్ అంతటా చల్లగా సౌకర్యవంతంగా ఉండటానికి ఇది సహాయపడుతుందన్నారు.

## నీటి తీరువా బకాయి వసూళ్లపై తక్షణ చర్యలు తీసుకుంటాం

రేగిడి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్ ఆదేశాలపై నీటి తీరువా బకాయిలు వసూలుపై తక్షణ చర్యలు తీసుకుంటామని నూతన తహశీల్దార్ బలివాడ ఈశ్వరరావు అన్నారు. మండలంలో 51 రెవెన్యూ గ్రామాల్లో 1434 ఫసలీకి సంబంధించి 3 కోట్లు 5లక్షల 49వేల రూపాయలు బకాయిలు ఉన్నాయని వాటి వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ బలివాడ ఈశ్వరరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నీటి తీరువా 3.05 కోట్లు రూపాయలకు గాను ఇప్పటికి 4.95 లక్షల రూపాయలు వసూళ్లు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్ష్యాల గురించి వసూళ్లు చేస్తామని అన్నారు. భూరీసర్వేలో అంబఖండి గ్రామాన్ని పూర్తి చేశామని, ఇప్పటికే ఎఫ్‌పిఓఎల్‌ఆర్ నడుస్తుందన్నారు. ప్రస్తుతం పోరాం, లక్ష్మీపురం సర్వే జరగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచామన్నారు. పెండింగ్‌లో ఉన్న ముటేషన్లు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. చెరువుల్లో అక్రమంగా ట్రాక్టర్లతో మట్టి తరలింపు జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని, ప్రతేక నిఘా ఉంచడం జరుగుతుందని, పట్టుబడితే తక్షణమే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## షోరూం ప్రారంభించిన కేంద్రమంత్రి



అరసవిల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలో ఓరా మోటార్స్ తన తాజా త్రీవీలర్ షోరూమ్‌ను ఏర్పాటు చేసింది. పెదపాడు పద్మావతి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ నూతన ఓరా షోరూమ్‌ను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వాసులకు అన్ని రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా స్థానికంగా అమ్మకాలు జరగడం శుభ పరిణామం అన్నారు. ఈ తరహా సంస్థలు జిల్లాలో మరిన్ని ఏర్పాటైతే కొద్దిపాటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానిక యువతకు లభిస్తాయన్నారు. ఓరా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి కృష్ణకాంత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంతటా ఓరా మోటార్స్‌ను విస్తరించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.



## ఉత్తమ ఏపీఓగా హరిప్రసాద్

కోటబొమ్మాళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో ఏపీఓగా పని చేస్తున్న జి.హరిప్రసాద్‌కు ఉత్తమ ఏపీఓగా పురస్కారం అందుకున్నారు. ఈయన ఉద్యోగపరంగా చేసిన సేవలకు గాను గురు వారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశ మం దిరంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. అలాగే అదే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న విశ్వేశ్వర రావుకు, మండల పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బోర పార్వతీ శ్వరరావులు ఈ పురస్కారాలు అందుకున్నారు. వీరికి ఈ పురస్కారాలు రావడం పట్ల ఎంపీడీఓ పి. జయంతి ప్రసాద్, పరిపాలన అధికారి డి.మంగరాణి, డిప్యూటీ ఎండీఓ జె.ఆనందరావు, ఉపాధి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీకాకుళం వార్త



## జేఈఈ మెయిన్స్ ర్యాంకర్‌ను అభినందించిన ఎమ్మెల్యే నిమ్మక



వీరఘట్టం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

పాలకొండ మండలంలోని అర్దలి గ్రామానికి చెందిన పొగిరి వెంకటరమణ కుమారుడు పొగిరి రోహిత్‌కు జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియాలో 903 ర్యాంకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ రోహిత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గురువారం పార్టీ కార్యాలయంలో దుశ్శాలువతో సత్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు అభ్యసించాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, ఎంపీపీ ప్రతినిధి బొమ్మాళి సుధాకర్, వైస్‌ఎంపీపీ వాకముడి అనిల్, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షుడు ఉదయాన ఉదయ భాస్కర్, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలకు మారుపేరు కళ్యాణి ఆంగ్ల పాఠశాల

### రాష్ట్ర విప్ బెందాళం అశోక్



కవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

కవిటిలో గల కళ్యాణ ఆంగ్ల పాఠశాల 15వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత మార్చ్ ఫాస్ట్ అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు చేసిన పిరమిడ్స్, యోగా తల్లిదండ్రులు చూసి ఆనందించారు. అనంతరం కరస్పాండెంట్ లోళ్ల రాజేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ 15వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర విప్ అశోక్ మాట్లాడుతూ కవిటి ఉద్యానవన ప్రాంతంలో నైతిక విలువలు కలిగి మంచి మార్గదర్శకంలో విద్యార్థులకు తీర్చిదిద్దుతున్న ఏకైక ప్రైవేట్ స్కూల్ కళ్యాణి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ అని అన్నారు. ఇప్పటికే చాలా మంది విద్యార్థులు ఐఐటి, జేఈఈ మెయిన్స్, నేవీ వంటి ఉన్నత చదువులకు వెళ్లారని ఇంకా అభివృద్ధి చేయవల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంఈఓ ధనుంజయ మజ్జి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రగడ వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీ రమేష్, మాజీ సర్పంచ్‌లు మధుబాబు, శేఖర్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మల్లేశ్వరరావు, సురేష్, ఏఓ రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సివిల్స్‌లో మెరిసిన జోషిబాబు

కవిటి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మంగళవారం జాతీయ స్థాయిలో వెలువడిన సివిల్స్ పరీక్ష ఫలితాల్లో 790 ర్యాంక్ సాధించిన లింగుడు జోషిబాబు సిక్కోలుకే వన్నె తెచ్చాడు. బుధవారం కవిటిలో శ్రీకాకుళం జిల్లా అగ్నికుల క్షత్రియ సమావేశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గొరకల వసంతరావు, పులకల శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగింది. ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం, తల్లిపేట పంచాయతీకి చెందిన అగ్నికుల క్షత్రియ కుంకు చెందిన లింగుడు జోషిబాబు సివిల్స్ పరీక్షలో 790 ర్యాంక్ సాధించి కులానికి వన్నె తెచ్చారంటూ తెలిపారు. జోషిబాబు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. వీరితో పాటు అగ్నికుల క్షత్రియ ప్రతినిధులు జుత్తు నీలకంఠం, రేయి కోదండకృష్ణ, దుమ్ము లక్ష్మణరావు, తిమ్మల విజయ్‌కుమార్, కీలు శేఖర్, పొల్లాయి లక్ష్మణమూర్తి జోషిబాబుకు అభినందనలు తెలిపారు.

## పదిలో 594 మార్కులు సాధించిన వర్షిణి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండలం విశ్వనాథపురం పంచాయతీ, ఆనందపురం గ్రామానికి చెందిన నేతింటి సింహాచలం కుమార్తె నేతింటి వర్షిణి బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి మండలంలో అగ్రస్థానంలో నిలిచింది. వర్షిణి శ్రీచైతన్య విద్యాసంస్థలోని కమ్మాద్రి బ్రాంచ్‌లో చదువుకుంది. తల్లి గృహిణి, తండ్రి సింహాచలం రైతు. రైతుకుటుంబానికి చెందిన వర్షిణి తన ఉత్తమ ప్రతిభ కనబర్చి 594 మార్కులు సాధించి అటు పాఠశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చిందని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వర్షిణికు ఆనందపురం గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

## క్రీడలతో యువతకు భవిష్యత్తు

### -టి20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

క్రీడలతో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టి20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో యువతకు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు ప్రారంభిచండంపై నిర్వాహకులను అభినందించారు. క్రీడలకు ఆముదాలవలస నియోజకవర్గం పుట్టినిల్లు అని, ఎంతో మంది క్రీడాకారులు ఈ మైదానం నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం అందజేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ పోటీలను ప్రారంభించారు. క్రికెట్ పోటీలు ప్రారంభంలో ఎమ్మెల్యే కాసేపు బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. అనంతరం బుధవారం వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు సీల్డ్ కవర్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తమ్మినేని బాలమురళీకృష్ణ, సెక్రటరీ హసన్‌రాజా, కౌన్సిలర్ రవికుమార్, ట్రెజరర్ సైలని, స్పెషల్ బ్రాంచ్ విశాఖపట్నం సీఐ ఇలియాస్ మహమ్మద్, సీనియర్ క్రికెటర్ రాధాకృష్ణ, సంపదరావు మురళీరావు, నూకరాజు, టీడీపీ నాయకులు బోర గోవిందరావు, నాగళ్ల మురళి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన భద్రత ఏర్పాటులో ఎ.ఎస్.ఎల్. (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్) నిర్వహణ

శ్రీకాకుళం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఏప్రిల్ 26న శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల మండలం బుడగాటలపాలెం గ్రామానికి విచ్చేయచున్న నేపథ్యంలో గురువారం ముఖ్య మంత్రి పర్యటన ప్రదేశాల్లో ఎ.ఎస్.ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్) నిర్వహించి ముందస్తు భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సీఎం ఇంటిలిజెన్సీ సెక్యూరిటీ వింగ్ అడిషనల్ ఎస్పీ ఏవీ రమణ ఇతర విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు నిర్ణయించిన హెలి ప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి సంబంధించిన రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ బారికేడ్లు ఏర్పాట్లు, సభా వేదిక భద్రత ఏర్పాటు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించే ప్రదేశం, సభా ప్రాంగణం లోపలకి ప్రజలు, కార్యకర్తలు ప్రవేశ, నిష్క్రమణ మార్గములు, మత్స్యకారులతో ముఖాముఖి,అమ్మ వారి దేవాలయం సందర్శన తదితర ప్రదేశాలలో పోలీస్ బందోబస్తు, భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.బారికేడ్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్,ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట మైన భద్రత, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి శ్రీనివాసరావు,ఆర్డీఓ సాయి ప్రత్యూష, డీస్పీలు సిహెచ్ వివేకానంద, వివి అప్పారావు, శేషాద్రి, ప్రసాదరావు, పోలీసు, రెవిన్యూ, ఇంటిలిజెన్స్ విభాగం అధికారులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఇమన్యూల్ రాజు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీ వెంకటవిద్యాగిరి పాఠశాల వార్షికోత్సవం



సాలూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

సాలూరు పట్టణ కోటవీధిలో ఉన్న శ్రీ వేంకట విద్యాగిరి పాఠశాలలో కరస్పాండెంట్,జాతీయ బంగారునంది అవార్డు గ్రహీత కోడూరు. సాయి శ్రీనివాసరరావు ఆధ్వ ర్యంలో 33 వ.వార్షికోత్సవం ఎంతో వేడుకగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలు పాల్గొని అందరిని అలరించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటుగా సాంస్కృత కార్యక్రమాలు కూడ చాలా అవసరంమని అలాగే విద్యార్థులలో సృజనాత్మకత వెలికితీయడానికి దోహద పడుతుందని స్పష్టం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడూరు లక్ష్మి ,మల్లేష్, కిషోర్, రామకృష్ణ, ఈశ్వరమ్మ, రమ,అరుణ, గీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం : ఎంపీడీఓ

సాలూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



సాలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదట జాతీయ స్థాయికి పరిమితి అయిన పంచాయ తీరాజ్ దినోత్సవం నేడు అన్ని పంచాయతీల్లో ఒక పర్వ దినంగా జరుపుకుంటున్నారని తెలిపారు. అంతేకాకుం డా 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ఏప్రిల్ 24న అమలులోకి వచ్చిందని దీనివలన పంచాయతీరాజ్ వ్యవస్థకు దిశా నిర్దేశం అలాగే మూడంచెల విధానం తప్పనిసరి చేశారని పలు విషయాలు తెలియజేశారు. ఎంపీపి గరుగుబిల్లి.రాములమ్మ, వైస్ ఎంపీపి రెడ్డి సురేష్, సువ్వాడ సుగుణమ్మ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడబాల కుటుంబానికి ఆశీస్సులు వెల్లువ

బొబ్బిలి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



రాక్ స్టార్‌గా పేరుగాంచి, ఇరిగేషన్ సర్కిల్ నందు విధులు నిర్వహించిన అడబాల శ్రీనివాసరావు, గారాలపట్టి శృతి కళ్యాణ వేదిక స్థానిక సూర్య రెసిడెన్సినందు అత్యంత వైభవంగా జరిగింది. వివిధ ఉద్యోగ సంఘ నాయకులు, ప్రజాప్రతినిదులు, బందు మిత్రులు వారిని ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమాన్ని చక్కటి ప్రణాలికతో విజయవంతము చేసిన ఆయిన సోదరుడు మురళిని అందరూ అభినందంచారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి స్థలం కేటాయించాలి.. మాజీ గద్దె బాబురావు

చీపురుపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలోని స్మశాన వాటిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం సుమారు 20 సెంట్లు స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వ మాజీ విప్, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు డిమాండ్ చేశారు. గురువారం నాడు చీపురుపల్లి లోని స్మశాన వాటికలో అభివృద్ధి పనులను జరిపిస్తూ విలేకరులతో మాట్లాడారు. స్మశాన వాటిక పేరుతో రెవెన్యూ రికార్డుల ప్రకారం మూడు ఎకరాల 18 సెంట్లు స్థలం ఉన్నప్పటికీ కేవలం 22 సెంట్లు మాత్రమే ప్రస్తుతం స్మశాన వాటికగా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. పట్టణం పెరుగుతున్నకొద్దీ స్మశాన వాటిక ఉపయోగం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న స్మశాన వాటికకు ఆనుకుని ఉన్న స్థలాన్ని కేటాయించి అభివృద్ధి కొరకు అధికారులు సహకరించాలని ఆయన కోరారు. గత కరోనా సమయంలో రోజుకి ఐదు నుండి పది వరకు మృతదేహాలు వచ్చేవని అటువంటి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు నెలకొన్నాయని ఆయన వివరించారు. స్మశాన వాటిక పేరుతో ఉన్న స్థలాలన్నీ ప్రస్తుతం కబ్జాకి గురికావడంతో స్మశాన వాటిక స్థలం చిన్నదిగా మారిందని ఆయన వివరించారు. రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అదనంగా స్థలాన్ని కేటాయించాలని కోరారు.

## పదిలో ప్రతిభకు బ్రహ్మకుమారీస్ సత్కారం..



చీపురుపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

బ్రహ్మకుమారీస్ జ్ఞానం వింటూ మెడిటేషన్ చేస్తూ తాజాగా విడుదలైన 10వ తరగతి పరీక్షలలో 593 మార్కులు సాధించిన. చీపురుపల్లికి చెందిన అలజంగి నవ్యసాయిని చీపురుపల్లిలోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో గురువారం ఘనంగా సత్కరించారు. సేవాకేంద్రం ఇన్చార్జి బి కే, శాంతి అక్కయ్య విద్యార్థినిని అభినందించి, సాలువతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి మెడిటేషన్ చేస్తూ ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో మంచి మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు. రానన్న రోజుల్లో మరింత అద్భుతమైన విజయాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కృష్ణ, లక్ష్మిలను అభినందించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు, బీకే నిర్మల, బికె దుర్గ పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-2047 సాధనకు ప్రణాళికాయుతంగా పని చేయాలి : జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్

గజపతినగరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలు సాధించేందుకు అధికారులు మండల స్థాయి నుంచి ప్రణాళిక యుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. గురువారం స్థానిక శ్రీ కన్వెన్షన్ మండపంలో గజపతినగరం నియోజవర్గ పరిధిలోని మండల స్థాయి అధికారులకు స్వర్ణాంధ్ర -2047 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ప్రభుత్వము స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. వ్యవసాయశాఖ జేడీ వి.టి.రామారావు, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ వై వి రమణ, ఉద్యానశాఖ డిడి ఏవిఎస్ వి జమదగ్ని, ఏపీఎంఐపి పిడి లక్ష్మీ నారాయణ, మత్స్యశాఖ ఇంచార్జ్ డిడి విజయకృష్ణ మాట్లాడుతూ తమ శాఖా పరమైన లక్ష్యాలను వివరించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి ప్రమీల గాంధీ, ప్రకృతి వ్యవసాయం డిపిఎం ఆనందరావు, నాలుగు మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులను సత్కరించి, వారికి విత్తనాల కిట్లను ఈ సందర్భంగా అందజేశారు.

## ఉపాధిహామీ వేతనదారులకి వడదెబ్బపై అవగాహన



కొత్తవలస, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

వియ్యంపేట పరిధిలో గల ఉత్తరాపల్లి వలసన్న చెరువు లో పని చేస్తున్న ఉపాధి హామీ వేతన దారులకి వైద్యాధికారి డా.గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బపై అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించినట్లు హెల్త్ అసిస్టెంట్ ఎల్ సత్యారావు తెలిపారు. డీహైడ్రేషన్ రాకుండా మజ్జిగ, నిమ్మరసం, బార్లీ, కొబ్బరి నీళ్లు, ఓ.ఆర్.ఎస్. ద్రావణం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆరోగ్య విద్య అందించారు. హెచ్.వి. పద్మావతి, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, ఏ.ఎన్.ఏమ్స్ తులసి, లక్ష్మి, ఆశవర్కర్స్ స్వప్న, కనకమహాలక్ష్మి, లక్ష్మి, రామలక్ష్మిలు పాల్గొన్నారు.

## చెట్టు నుండి జారిపడి వ్యక్తి మృతి..


చీపురుపల్లి, ఏప్రిల్ 24,ప్రభాతవార్త



గరివిడి మండలం శివరాం గ్రామానికి చెందిన కోరాడ రామస్వామి (51) అనే వ్యక్తి గురువారం నాడు కొబ్బరి బొండాలు తీసే క్రమంలో చెట్టు నుండి జారిపడి మృతి చెందాడు. చీపురుపల్లి ఎస్సై ఎల్.దామోదర్ రావు సమాచారం మేరకు కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న రామస్వామి గురువారం చెట్టు పైకి ఎక్కుతుండగా కత్తి జారిపడి కాలుకు గాయమవడంతో చెట్టుపై నుంచి జారిపడ్డారు. గాయపడిన వ్యక్తిని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందినట్లు పోలీసులు వివరించారు. ఈ మేరకు చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్ర శస్త్ర చికిత్సలు పునః ప్రారంభం

పార్వతీపురం, ఏప్రిల్24, ప్రభాతవార్త



గత మూడు నెలలుగా సదరం సర్టిఫికెట్ పరిశీలన సందర్భంగా నిలిపివేసిన నేత్ర శస్త్ర చికిత్సలు మరల ప్రారంభం అయ్యాయని ఆసుపత్రి ఆర్.ఎమ్.ఓ, నేత్ర వైద్య విభాగాధిపతి డా.శ్యామల అన్నారు. గ్రామాలలో నేత్ర వైద్య శిభిరంలలో నేత్ర పరీక్షలు చేసి కేటరాక్ట్, టేరిజియం గుర్తించిన వారికి మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగంలో నేత్ర పరీక్షలలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నేత్ర శస్త్ర చికిత్స నిపుణులు డా వెంకటేష్ నిర్వహిస్తున్నట్లు మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.



## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలసిన వాకాడ

గరివిడి ఏప్రిల్,24 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు గురువారం తాడేపల్లిలో మర్యాద పూర్వకంగా కలిశారు. పంచాయతీ రాజ్ సమస్యలు, ఇతర సమస్య లు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయ నతో కరచాలనం చేసి తమ అభిమానాన్ని పంచుకున్నారు. వాకాడ తో పాటు గుర్ల జెడ్పిటిసి సన్యాసి నాయుడు, గజపతినగరం జెడ్పిటిసి గార తవుడు జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వారిలో ఉన్నారు.

## జీడి పిక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

పార్వతీపురం, ఏప్రిల్24, ప్రభాతవార్త



ప్రతి జీడి రైతుకు జీడి పిక్కల అమ్మకంలో న్యాయం జరగాలని సదుద్దేశంతోనే ఈ జీడిపిక్కలు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం మండలంలోని డోకిసీల పంచాయితీలో వన్ ధన్ వికాస్ కేంద్రంలో జీడిపిక్కలు కొనుగోలు కేంద్రాన్ని విజయ్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేతులు మోసపోకూడదని ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వమే జీడిపిక్కలు కొనుక్కునే విధంగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిందని అన్నారు. పిడి డిఆర్డిఏ పీహెచ్ఓ భూషణ్ రావు ఎంపీడీవో ఇతర మండల స్థాయి అధికారులు వీడి వీకే సభ్యులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో ధ్యానకేంద్రం ప్రారంభించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి జె. మురళి



తోటపల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

చాలా రుగ్మతలకు కారణం మానసిక ప్రశాంతత లేకపోవటమే అని విశ్రాంత ఐఏఎస్ అధికారి, శ్రీరామ చంద్ర మిషన్ హార్ట్ ఫుల్నెస్ ట్రైనర్ జె.మురళీ అన్నారు. తోటపల్లి గ్రామంలో ధ్యాన కేంద్రం ప్రారంభించిన తదనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో మానవుడు చాలా రకాల కారణాలతో ప్రతీ చిన్న విషయానికి టెన్షన్ పడిపోతూ కోరి జబ్బులను తెచ్చుకుని అనారోగ్యం పాలు అవుతున్నాడని ఈ పరిస్థితి మారాలంటే జీవనలో మార్పులు రావాలని, ధ్యానం నిత్య జీవితంలో భాగం కావాలని హితవు పలికారు. అప్పల నాయుడు, శ్రీధర్ నాయుడు, విశ్వేశ్వర రావు ప్రభృతులు పాల్గొన్నారు.

## గజపతినగరం ఎస్సైగా కిరణ్ కుమార్ నాయుడు



గజపతినగరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

గజపతినగరం నూతన ఎస్సైగా కే.కిరణ్ కుమార్ నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కె.లక్ష్మణరావుపై బదిలీవేటు పడటంతో, ఆయన స్థానంలో కిరణ్ కుమార్ నాయుడు విజయనగరం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు.లక్ష్మణ రావును విజయనగరం విఆర్‌లో ఉంచారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు సమస్యలు తలెత్తకుండా చేస్తానని, అలాగే ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పేదలకు దుస్తులు పంపిణీ చేసిన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు



లక్కవరపుకోట, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలోని కల్లేపల్లి గ్రామంలో శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంబించి పేదలకు దుస్తులు గురువారం పంపిణీ చేసారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మార్గంలో అందరూ పయనించి ప్రజలకు సేవ చేయాలని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. ట్రస్టుద్వారా పేదలకు ఉచిత రేషన్ సరుకులు, దుస్తులు అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. వందల మందికి మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఎ.రమణమ్మ, నక్క రాజు, జి.త్రిమూర్తులు, లక్కోజు పవన్ సాయి, కామాక్షి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిపై జనసేన రెండో రోజు నిరసన

గజపతినగరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



జమ్ము కాశ్మీర్లోని పహల్గావ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ జనసేన పార్టీ రెండో రోజు కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ ఆధ్వర్యంలో స్థానిక జాతీయ రహదారి వద్ద వినూత్నంగా నిరసన చేపట్టారు. రెండు చేతులతో నోరు మూసుకుని నిరసన దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మునకాల జగన్, జనసైనికులు పాల్గొన్నారు.

## మూడంచల విధానంతో పంచాయితీ రాజ్ వ్యవస్థ పొట్నూరు ప్రమీల

గుర్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మూడంచల విధానంతో పంచాయితీరాజ్ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తుందని మండల ఎంపీపీ పొట్నూరు ప్రమీల తెలిపారు. గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవము సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలల్లో పాల్గొన్న ఆమే మాటాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కడ లేని విధంగా మన పంచాయతీ రాజ్ వ్యవస్త ఉండటం గర్వ కారణం అని అందులో ప్రజాపతి నిధులుగా ఉండడము మా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, ఏవో వరప్రసాద్, ఏపిఎం భారతి, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

## సతివాడ పిఎసిఎస్‌ను సందర్శించిన జెసి సేతు మాధవన్

నెల్లిమర్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



జిల్లాలో పూర్తి స్థాయిలో కంప్యూటరైజేషన్ జరిగిన నెల్లిమర్ల మండలం సతివాడ ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎస్ఎఎస్) కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాదవన్ గురువారం సందర్శించారు. కార్యాలయ సిబ్బందితోనూ, డిసిసిబి జిల్లా అధికారులతోనూ మాట్లాడారు. సొసైట్ లోజరుగుతున్న ఆర్థిక లావాదేవీల గురించి అడిగి తెలుసుకున్నారు. సొసైటీ పరంగా ఆర్థిక అభివృద్ధి సాధనకు తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రయోజన కరమైన సేవలు అందించడంతో పాటు ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడాలని ఆయన సూచించారు. డిసిసిబి సిఇఓ సిహెచ్.ఉమామహేశ్వరరావు, డిసిసిబి డిజిఎం -ప్రసాద్, సతివాడ పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ శ్రీనివాసరావు, నెల్లిమర్ల డిసిసిబి బ్రాంచి మేనేజర్ కె.రజని, సూపర్వైజర్ వైవి ఆర్ మూర్తినాయుడు, పిఎసిఎస్ సిఇఓ సన్యాసప్పుడు పాల్గొన్నారు.

## 20 లీటర్ల నాటుసారాతో ఒక్కరు అరెస్ట్



కురుపాం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కురుపాం గ్రామం లో20లీటర్ల నాటు సారా తో పట్టుపడిన వ్యక్తికి పట్టుకొని అరెస్ట్ చేసినట్లు కురుపాం ఎక్సైజ్ మరియుప్రొహిబిషన్ సర్కికల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహించ బడుతున్న నవోదయం 2.0 ప్రకారం కురుపాంలో దాడులు నిర్వహించారు. ఇందులో 20 లీటర్ల సారాయి తో ప్రవీణ్ కుమార్‌కు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఇతనికి సరఫరా చేసిన కురుపాం గ్రామానికి చెందిన రాయపల్లి అప్పారావుచేసినట్లు తెలిసిందిని అతని కొరకు గలిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులలో అతనితో పాటు ఎస్ఐలు జె రాజశేఖర్, ఆర్ చంద్రకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించిన పోలీసులు



నెల్లిమర్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలను నడుపు తున్న పలువురు వాహన చోదకులకు నెల్లిమర్ల పోలీసులు స్థానిక మొయిద జంక్షన్ వద్ద గురువారం సాయంత్రం హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. డైనమిక్ వెహికల్ చెకింగ్ పేరిట గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు మొయిద జంక్షన్లో అన్ని రకాల ద్విచక్రవాహనాలను నిలిపి వేశారు. హెల్మెట్ ధరించకపోతే జరిగే నష్టాల గురించి ఎఎస్ఐ ఎ. సత్య నారాయణ (సతీష్) వివరించారు. హెల్మెట్‌లు ధరించిన వ్యక్తులతో హెల్మెట్ ధరించని వాహన చోదకులకు పోలీసులు కొనుగోలు చేసినచాక్లెట్లను పంపిణీ చేసి శుక్రవారం నుంచి హెల్మెట్లతోనే వాహనాలను నడపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 ద్విచక్ర వాహనాల చోదకులకు అవగాహన కల్పించినట్లు సతీష్ తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త



## నీటి ట్యాంకు ప్రారంభించిన అదితి

విజయనగరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరంలోని బీ.సి. కాలనీలో నూతనంగా నిర్మించిన మంచి నీటి ట్యాంక్‌ను ఎమ్మెల్యే అదితి గురువారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు కూడా పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్‌లో పంచాయితీ రాజ్ దినోత్సవ వేడుకలు

విజయనగరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు జరిగాయి. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసిన ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు

రామభద్రపురం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పరీక్షకు హాజరైన 137 మంది విద్యార్థులలో వి. మేఘన 593 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. 591 మార్కులతో ఎన్.మౌక్తిక వైష్ణవి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. 21 మంది విద్యార్థులు సైన్స్ సబ్జెక్టులో 18 మంది విద్యార్థులు గణితం సబ్జెక్టులో 100 కి 100 మార్కులు సాధించారు. విద్యార్థులను అభినందించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కెవిపి రాజు (శివ) మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశా ల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డా. రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమా, విద్యార్థులను తల్లిదండ్రులను పాఠశాల సిబ్బందిని అభినందించారు.

## సారిపల్లి బ్రహ్మంగారి ఆలయం వద్ద ఘనంగా పూజ కార్యక్రమాలు



నెల్లిమర్ల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలం సారిపల్లిలో నూతనంగా నిర్మించిన మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మే 7 నుంచి తొమ్మిదవ తేదీ వరకు జరగనున్న ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభ సూచకంగా గురువారం యాగశాల రాట, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

దత్తిరాజేరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన గ్రామపంచాయతీలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరాలు కనుగొనంగా పనిచేస్తూ మౌలిక వసతులు కల్పిస్తూ స్థానిక ప్రభుత్వాలుగా గుర్తింపబడి ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్నాయి అందులో అంతర్భాగం ఆయన ప్రతి పంచాయతీరాజ్ ఉద్యోగి కూడా గర్వంగా ఈ వ్యవస్థలో పనిచేస్తున్నామని చెప్పుకునే పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడిందని అన్నారుప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభ్యులు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



## వితంతు పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి

కొమరాడ ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ప్రభుత్వం పౌజ్ కోటాలో వితంతు పింఛన్లుకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని కొమరాడ ఎంపీడీవో మల్లికార్జునరావు తెలిపారు.భర్తకి పెన్షన్ వస్తు చనిపోయి ఉన్నట్లు అయితే వాళ్ళ (భార్యకి) పెన్షన్‌కి దరఖాస్తు చేసుకోవచ్చునని మల్లికార్జునరావు తెలిపారు.ఈ పెన్షన్ కేవలం ఇంటి యజమాని వృద్ధాప్య పింఛన్ తీసుకుంటూ మృతి చెందితే భార్య వితంతు పింఛన్ పొందేందుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుందన్నారు.

## హెూరెత్తిన బడిబాట ర్యాలీ

గజపతినగరం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్ ఆధ్వర్యం లో గురువారం నిర్వహించిన బడిబాట ర్యాలీ హెూరెత్తింది. పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో అత్యధికంగా 26 మంది 500 పైబడి మార్కులు సాధించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ గజపతినగరం, పురిటిపెంట గ్రామంలో ఉపాధ్యాయ సిబ్బంది చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల బడులలో కల్పిస్తున్న సౌకర్యాలు, తన పాఠశాలలో ప్రత్యేకతలు, విద్య బోధనపై ర్యాలీ ఆద్యంతం విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ ర్యాలీలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కే .మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమేష్ కుమార్, పాఠశాల చైర్మన్ లెంక స్వామి నాయుడు. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థునీలు కూడా పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో పంచాయతీరాజ్ దినోత్సవం



మక్కువ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

పంచాయతీ రాజ్ డే సందర్భంగా మండల పరిషత్ మక్కువ కార్యాలయములో ఇంచార్గ్ ఎంపీడీవో బివి ఎస్‌కే బద్రినాథ్ పరిపాలన అధికారి ఆద్వర్యంలో పంచాయతీ రాజ్ దినోత్సవం కార్యక్రమం నిర్వహిం చడం జరిగినది. 2025-2026 సంవత్సరము ప్రణాళిక లో ఉన్న విసేబుల్ ఎసెట్స్ పనులకు శంకుస్థాపన, పంచాయత్ అచివేమెంట్స్ గాలరి లేదా వాల్ ఆఫ్ గవర్నెన్స్ ఏర్పాటు చేయుట మై పంచాయత్- మై ప్రైడ్ థీమ్ పై గ్రామ స్థాయిలో కాంపేన్ నిర్వహించుట, పంచాయత్ విరాసత్ మ్యాపింగ్‌లో భాగంగా విలేజ్ సైన్ బోర్డ్స్‌పై 100 సంవత్సరములు కాలమునకు పైగా యున్న వారసత్వ కట్టడాలు, సంస్కృతి సంప్రదాయ ములను ప్రదర్శన చేయుట వంటి కార్యక్రమములో గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్వహించ వలెనని తెలిపారు. వెలుగు ఏపీఎం జయకుమార్, పంచాయతీ పాల్గొన్నారు.

## అమాయకులపై ముష్కరుల దాడి హేయమైన చర్య

రామభద్రపురం, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



కాశ్మీర్లోని పర్యాటకులపై పాకిస్థాన్ ముష్కరులు దాడిచేయడం హేయమైన చర్య అని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘంనాయకుడు బొద్దూరు శ్రీనివాసరావు అన్నారు. దాడికి నిరసనగా గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి బైపాస్ రోడ్డు వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏలా ఎక్కడొ ఒక్కడ దగ్గర ముష్కరులు దాడి చేసి అమాయకులను బలిగొనడం విచారకరమన్నారు. అభంశుభం తెలియని అమాయకులపై ఇలాంటి దాడులు చేసిన పాకిస్థాన్కు కేంద్రప్రభత్వం గట్టిగా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం మేజరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయం నుంచి బైపాస్ రోడ్డు వరకు నిరసన ర్యాలి నిర్వహించారు.

25-4P7exHMNWJQE.qxd:25-4P7exHMNWJQE.qxd 1/1/02 7:29 AM Page 1



# రాష్ట్రంలో హై అలర్ట్

## భారత్ సమ్మిట్, మిస్‌వరల్డ్ పోటీల క్రమంలో పూర్తి భద్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంటెలిజెన్స్ హెచ్చరికతో పోలీస్ శాఖ అలర్ట్ అయ్యింది. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలో సెక్యూరిటీని పూర్తి స్థాయిలో అప్రమత్తం చేసింది. శుక్రవారం, శనివారం (ఏప్రిల్ 25,26 తేదీల్లో) భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీస్ వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నారు. భారత్ సమ్మిట్‌లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థికపరమైన అంశాలపై చర్చ జరుగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి కంటెస్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్ఐసిసి, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘాను పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. కశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సిఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేసిన సందర్భంగా డిజిపి జితేందర్ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రాంతాలను గురువారం రాత్రి నుండే తమ ఆధీనంలోకి తీసుకున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీ సహా అనుమానిత ప్రాంతాల్లో పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టారు.

## పాతబస్తీలో అక్రమంగా నివాసముంటున్న స్లీపర్ సెల్స్‌ను ఏరేయాలి

### మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తక్షణమే ముందు జాగ్రత్త చర్యగా పాతబస్తీలో అక్రమంగా నివాసముంటున్న స్లీపర్‌సెల్స్‌ను ఏరి పారేయాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాద సంఘటన దేశాన్ని కుదిపివేసిందని, పర్యాటకులపై పాశవిక పైశాచిక దాడితో మరీమరీ ఎంపకుని కాల్చులు జరిపినట్లుగా ఆ దాడి స్పష్టంగా కనపడింది దన్నారు. యావత్ భారతదేశం ఆ ఈ సంఘటనను ఖండిస్తూ దని, వివిధ రకాల నిరసనలు తెలియ జేస్తూ, భారత్ మరింత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వా నికి అండగా నిలుస్తు న్నారని అన్నారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా కొన్ని కఠిన నిర్ణయాలు ప్రకటించిందన్నారు. ఉగ్రవాదాన్ని ప్రేరేపించిన సంస్థలు, వ్యక్తులు, పొరుగున ఉన్న దేశాలు తప్పకుండా మూల్యం చెల్లించవలిసి వస్తుందని భారత ప్రజలు భావిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ పాత నగరంలో ఇప్పటికే వీసా గడువులు తీరి ఇంకా నివాసం ఉంటున్న అక్రమ వలసదారులు, బంగ్లాదేశీయులు, పాకిస్తానీలు, టూరిస్ట్‌గా వచ్చినటువంటి వ్యక్తులు, వీసా గడువుదీరిన పౌరులు కూడా ఉంటున్నారని సమాచారం అన్నారు. పాతబస్తీలో ఈ రకంగా ఉంటున్నటువంటి వ్యక్తులను పోలీసు యంత్రాంగం తరిమివేయాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. అందుకోసం పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీతో కొంతకాలం దోస్తానా చేసింది. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో కలిసి నడుస్తోంది. దీంతో నిస్సహాయ స్థితిలో పోలీసులు ఉన్నట్లుగా చాలా సందర్భాల్లో కనపడుతుందన్నారు. హైదరాబాద్‌లో స్లీపర్ సెల్స్ ఉన్నారని అనేక సందర్భాల్లో ఎన్ఐఏ, ఐబి హెచ్చరికలు జారీచేశాయి. వారికి రకరకాలుగా మద్దతిస్తూ, వారి గొంతుకగా నిలబడుతున్నటువంటి లోక్‌సభ సభ్యుడి వ్యవహారాలు కూడా బయటకు వచ్చాయన్నారు. వారి రాజకీయ మైత్రి, అవకాశవాద మైత్రి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేలా ఉండోద్దన్నారు. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవాలని తహతహలాడుతుందని, సమావేశాలు, సమీక్షలు, స్థల సందర్శనలు చేస్తూ ఏదో సాధించామన్నామట్లుగా ఆ ఉత్సవాలు జరుపుకోవాలని ఆలోచిస్తున్నారని అన్నారు. అసలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం సాధించిందని ఉత్సవాలు జరుపుకోవాలనుకుంటున్నారు? టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి ఫెయిల్యూర్ అని చూపించుకున్నారన్నారు. కోటి కుటుంబాల తెలంగాణ అని ప్రారంభించిన ఉద్యమంలో ఒకే కుటుంబం కొరకు ఉన్నామని వ్యవహరించి ఫెయిలైంది ఈ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. అసలు బిఆర్ఎస్ పార్టీ ఎవరి కోసం ఉత్సవాలు జరుపుకోవాలనుకుంటుందని ప్రశ్నించారు. ప్రతి కుంభకోణంలో బిఆర్ఎస్ పాత్రే ఉన్నదని, విచారణ

# గ్రామీణ బ్యాంకుల్లో దినసరి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రోజు వారీ (డైలీ పేమెంట్) వేతనం పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉపశమనం కలిగిస్తూ హైకోర్టు తీర్పు నిచ్చింది. ప్రస్తుతం పనిచేస్తున్నవారి సర్వీసు వ్యవధిని బట్టి వెయిటేజీ ఇచ్చి, ఆరు నెలల్లో క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ధర్మాసనం ఆదేశించింది. సుదీర్ఘకాలం నుంచి తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకును ఆదేశించాలంటూ 456 మంది తాత్కాలిక ఉద్యోగులు గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రామీణ బ్యాంకు కేంద్ర, రీజనల్ కార్యాలయాలతోపాటు 400 శాఖల్లో 20 ఏళ్లుగా రోజువారీ వేతన విధానంలో పనిచేస్తున్నామని.. సర్వీస్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతో తమను క్రమబద్ధీకరించడం లేదని పిటిషనర్లు కోర్టుకు విన్నవించారు. ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని హైకోర్టు తీర్పు ఉందని వివరించారు. దీనిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంకు తరఫు న్యాయవాది వాదినలు వినిపిస్తూ పిటిషనర్లు ఔట్‌సోర్సింగ్ కార్మికులని, వారికి బ్యాంకుతో ఉద్యోగయాజమాన్య సంబంధం లేదని వివరించారు. కానీ ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు కేసులో ఇలాంటి వాదనలు నిలబలేదని, సుప్రీంకోర్టు కూడా క్రమబద్ధీకరణను సమర్థించిందని ధర్మాసనం గుర్తు చేసింది. ఈమేరకు దీనిపై విచారించిన ధర్మాసనం గ్రామీణ బ్యాంకుల్లో డైలీ వేజెస్‌పై పనిచేస్తున్న 456 మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ధర్మాసనం ఆదేశించింది. అలాగే గ్రామీణ బ్యాంకుల్లో పనిచేస్తున్న మెసెంజర్లు, స్వీపర్లు, ఇతర సాధారణ కార్మికులను వారి అర్హతలను బట్టి శాశ్వత ఉద్యోగులుగా ఆఫీసు అటెంటెండ్స్ పోస్టుల్లోకి తీసుకోవాలని సూచించింది. అయితే ఇప్పటికే సర్వీసును వదిలేసిన వారికి, చనిపోయిన వారికి ఈ ఆదేశాలు వర్తించవని స్పష్టం చేసింది.

## బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయ ప్రధానఅర్చకుని సస్పెన్షన్

**అలంపూర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మను దేవాదాయశాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లు ఆలయ ఇఒ పురేందర్‌కుమార్ తెలిపారు. ఆయనపై వచ్చిన ఆరోపణలపై దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేసిన తరువాత ఆయనపై సస్పెండ్ వేటు వేసారన్నారు. అలాగే ప్రధాన అర్చకుని దగ్గర ఉన్న ఆభరణాలు, వస్తువుల ఆలయానికి అప్పచెప్పాలని ఇఒ అన్నారు.

## సీతమ్మసాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సాంకేతిక సలహా కమిటీ అంగీకారం

**హైదరాబాద్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** సీతమ్మసాగర్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సాంకేతిక సలహాకమిటీ అంగీకారం తెలిపింది. గురువారం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని టిఎసి ఛైర్మన్ దేబశ్రీ ముఖర్జీ, కేంద్రజలసంఘం ఛైర్మన్ ముకేష్ కె సిన్హా ఆధ్వర్యంలో మధ్యాహ్నం జరిగిన సమావేశంకు తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ఇఎన్‌సి జి అనిల్‌కుమార్, కొత్తగూడెం ఎస్‌ఇ శ్రీనివాసరెడ్డి గోదావరి బేసిన్ డిడి సుబ్రమణ్య ప్రసాద్‌లు హాజరైనారు. సీతమ్మసాగర్ ఎస్‌ఆర్‌ఎల్‌ఐఎ 67.05 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించడానికి 2023 జూన్‌లో ప్రతి పాదనలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు సాగునీరు తాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగ పడుతోంది. రూ. 19955 కోట్లు అంచనా వ్యయంగా నిర్ణయించారు. 2026వరకు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బ్యారేజీ పొడవు 1332.75మీటర్లు ఉంటుంది.

# రేణికుంట వద్ద లారీ, ఆటో ఢీ

## ఆటో డ్రైవర్, మహిళ మృతి.. మరో ఐదుగురికి గాయాలు



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్ మండలం రేణికుంట పరిధిలోని రాజీవ్ రహదారిపై గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, ఆటో ఢీకొని ఇద్దరు మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రేణిగుంట శివారులోని ఆర్కే ఇండస్ట్రీస్ రైస్ మిల్ నుండి లోడుతో గిళీ 02 గిదీ 8729 నంబర్ గల లారీ రాజీవ్ రహదారి పైకి రావడంతో బెజ్జంకి నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న గిళీ 02 గిని 0940 నంబర్ గల ఆటో డీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కాసర్ల తిరుపతి(58) అక్కడికక్కడే మృతిచెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతు బెజ్జంకి క్రాసింగ్ కి బీరెడ్డి నక్షత్రమ్మ(57) మృతి చెందినది. ఆటోలో ప్రయాణిస్తున్న సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్ కి చెందిన పొన్నం సాయి కిరణ్, బెజ్జంకి కి చెందిన ఆయిలీనేని నవీన్ రెడ్డి, దాచారం కి చెందిన కలి పాక మంజుల, బెజ్జంకి క్రాసింగ్ కు చెందిన బీరెడ్డి ఆనంద రెడ్డి, ఆటో డ్రైవర్ భార్య కాసర్ల కరుణ, కూతురు కరీంనగర్ కి చెందిన మడుపు మోనికలకు గాయాలు అయ్యాయి. నలుగురు మహిళలు ఇద్దరు పురుషులకు గాయాలయ్యాయి గాయపడిన క్షతగాత్రులను ఆంబులెన్స్ లలో కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించారు. మృతురాలు నక్షత్రం కూతురు శౌరీలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎం డిఎస్పి వివేక్ తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**హెచ్కేఆర్ అంబులెన్స్ ఆలస్యం...**

రేణికుంట టోల్ ప్లాజాకు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగిన హెచ్ కె ఆర్ కి చెందిన అంబులెన్స్ ఆలస్యంగా రావడం పై వాహనదారులు మండి పడుతున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే రాజీవ్ రహదారికి చెందిన అంబులెన్స్ వారు నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ ఆలస్యంగా రావడంతో ప్రాణాలకే ముప్పు వచ్చిందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రాజీవ్ రహదారి పైన హెచ్ కె ఆర్ అంబులెన్స్ను తక్షణమే స్పందించేలా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

**హెచ్కేఆర్ సిబ్బందికి ఎసిపి హెచ్చరిక**

రేణికుంట వద్ద ఉన్న టోల్ ప్లాజా సిబ్బందికి కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ వార్నింగ్ ఇచ్చారు. రేణికుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలానికి ఏసిపి వచ్చి పరిశీలించారు. అక్కడే ఉన్న టోల్ ప్లాజా సిబ్బందితో ఆయన మాట్లాడారు. ప్రమాదాలు జరిగే స్థలాలను ఇప్పటికే గుర్తించి హెచ్కెఆర్ కి సూచనలు చేయడం జరిగిందని,.అయినా స్పందించక పోవడంపై ఆయన సిబ్బందికి వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదాలు జరిగితే హెచ్కెఆర్ వారినే బాధ్యులను చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాత్రి వేళల్లో డివైడర్ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే లైట్లు ఏర్పాటు చేయాలని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ నుండి హెచ్ కె ఆర్ యాజమాన్యానికి లెటర్ రాయడం జరిగిందని, ఇప్పటివరకు స్పందించ లేదని ఆయన అన్నారు. సమ యజమానుయానికి చెబుతామని హెచ్ కె ఆర్ సిబ్బంది తెలిపారు.

# సమగ్ర శిక్ష పిటిఐలను సైతం రెన్యువల్ చేయాలి

## ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సమగ్రశిక్షలో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్(పిటిఐ)ను కూడా 2025-26 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేయాలని సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న 18000 మంది ఉద్యోగులను 3 రోజులు పాటు విధుల నుంచి తొలగించి.. తరువాత తిరిగి 2025-26 విద్యా సంవత్సరం కోసం విధుల్లోకి తీసుకుంటారని తెలిపారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్య శాఖ ఇప్పటికే జారీ చేసిందని తెలిపారు. అయితే అదే సమగ్ర శిక్షలో పనిచేసే 2300 మంది పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్(పిటిఐ)లకు మాత్రం ఇది అమలు కావడం చేయడం లేద న్నారు. వేసవిసెలవుల అనంతరం స్కూల్స్ ప్రారంభం నుంచి విధుల్లోకి తీసుకుంటామని చెబుతున్నారని.. ఇది సరైన విధానం కాదన్నారు. తాము చేపట్టిన సమ్మె సందర్భంగా ఈ ఏడాది జనవరి 6న సమ్మె విరమణ ఒప్పందాలలో పిటిఐలకు 12 నెలల వేతనం అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని యాదగిరి గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు సమ్మె హామీలు ఒక్కటి కూడా నెరవేర లేదన్నారు. అంతేకాకుండా సమ్మె కాలానికి వేతనం ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సమగ్ర శిక్షలోని అందరి ఉద్యోగులను రీఎంగేజ్ చేసి... కేవలం పిటిఐలను విస్మరించడం బాధాకరమని.. వెంటనే ప్రభుత్వం ఉన్నతాధికారులు వెంటనే చొరవ చూపి సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్నిరకాల ఉద్యోగులకు ఏ విధానం అయితే ఉందో అదే విధానం పిటిఐలకు కూడా అమలుచేయాలని యాదగిరి డిమాండ్ చేశారు. వేసవి సెలవుల్లో రెండు నెలలలు ఉపాధిలేక పిటిఐలు కుటుంబ పోషణ భారమై తీవ్రమానసిక వేదనకు గురవుతున్నారని, 13 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నందున మానవతా దృక్పథంతో వెంటనే విధుల్లోకి తీసుకోవాలని దుండిగల్ యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు.

# వ్యవసాయ, ఉద్యాన, పశు వర్సిటీల్లో ఖాళీల భర్తీ

## 718 పోస్టుల వివరాలు సమర్పించాలి : సర్కార్

**హైదరాబాద్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన పశు వైద్య విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలని రాష్ట్ర సర్కార్ సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ మూడు విశ్వవిద్యాలయాల్లోని ఆచార్యులు, సహాయ ఆచార్యుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత విశ్వ విద్యాలయాల నుండి ఖాళీలు, ప్రస్తుతం అనుసరిస్తున్న నియామక విధానాలు, ఇతరత్రా అంశాలపై సమాచారం అడిగింది. ఈ మూడింటిల్లో మొత్తం 718 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు నివేదికను సిద్ధం చేశారు. వ్యవసాయ విశ్వ విద్యాలయంలో 20 ఆచార్యులు, 50 సహ ఆచార్యులు, 380 సహాయ ఆచార్యులతో మొత్తంగా 450 ఖాళీలు, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 17 ఆచార్యులు, 42 సహ ఆచార్యులు, 66 సహాయ ఆచార్యులతో మొత్తంగా 125 పోస్టులు, పశు వైద్య విశ్వ విద్యాలయంలో 21 ఆచార్యులు, 62 సహ ఆచార్యులు, 60 సహాయ ఆచార్యులు కలిపి మొత్తం 143 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాగా వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల పరిధిలో ఎనిమిదేళ్ల క్రితం చివరి దఫా నియామకాలు జరిగాయి. పశు వైద్య యూనివర్సిటీలో 2022లో నియామకాల ప్రక్రియ చేపట్టి రెండు నెలల క్రితం భర్తీ చేశారు. ఈ లోపు మళ్లీ ఖాళీల సంఖ్య భారీగా పెరిగింది. మరోవైపు వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి నల్లగొండతో పాటు, కొడంగల్‌లో మూడు కొత్త కళాశాలలు, పశు వైద్య విశ్వవిద్యాలయ పరిధిలో కొడంగల్‌లో ఓ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఖాళీల భర్తీ, కొత్త నియామకాలు అవసరమని, ఆయా విశ్వవిద్యాలయాల పాలకవర్గాలు గుర్తించాయి. ఖాళీల వల్ల కలుగుతున్న ఇబ్బందులను వైసన చాన్సలర్లు ఇటీవలే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది. దీంతో ప్రభుత్వం ఈ వ్యవసాయ, దాని అనుబంధ రంగాల విశ్వవిద్యాలయాల్లో ఖాళీల వివరాలను సేకరిస్తోంది. కాగా ఈ వ్యవసాయ, అనుబంధ విశ్వ విద్యాలయాల్లో సహాయ ఆచార్యుల పోస్టులను ప్రత్యక్ష నియామక విధానం ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా అందుకు అనుగుణంగా మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి ఇప్పటి వరకూ ఇవే మార్గదర్శకాలు అమలవుతున్నాయి. తాజా ఉత్తర్వుల్లో వీటి ప్రస్తావన లేదు. దీంతో పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టిన తర్వాత అవే మార్గదర్శకాలను పాటించాలని ప్రభుత్వం ఆదేశిస్తే పాలకమండళ్లు అమలు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వని పక్షంలో వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య విశ్వ విద్యాలయాలు అవే మార్గదర్శకాలను తాము అడాప్ట్ చేస్తామని తీర్మానం చేయాల్సి ఉంటుంది. ప్రత్యేక విధానం అమలు చేయాలనుకుంటే అందుకు ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలని అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా ఈ మూడు విశ్వ విద్యాలయాల పరిధిలో ప్రస్తుతం వేయి మందికి పైగా పీహెచ్‌డీ అభ్యర్థులు పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు.

# పారదర్శకంగా సంక్షేమ గురుకులాల్లో సీట్లు కేటాయింపు

## ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వర్షిణి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికిగాను సీట్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి స్పష్టం చేశారు. మెరిట్ ప్రకారం సీట్లు కేటాయిస్తామని వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. గురుకులాల్లో ఇప్పటికే ఫేజ్1 సీట్ల కేటాయింపు జరగగా, త్వరలో ఫేజ్ 2లో సీట్లను భర్తీ చేస్తామని చెప్పారు. ఒక జిల్లాలో నిర్ధిష్ట కేటగిరీలో సీట్లు కేటాయించటానికి సరిపడా విద్యార్థులు లేకపోయినట్లయితే పక్క జిల్లా విద్యార్థులకు సీట్లు కేటాయించామని సెక్రటరీ పేర్కొన్నారు. ఇక తెలంగాణ వ్యాప్తంగా అన్ని గురుకులాల్లో పెద్ద ఎత్తున సీట్లు ఉన్నాయన్నారు. ఈ సీట్ల కేటాయింపు విషయంలో ఏ విద్యార్థికి అన్యాయం జరగదని తేల్చిచెప్పారు. గురుకుల సీట్ల కేటాయింపులో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, సొంత జిల్లాలో కాకుండా ఇతర జిల్లాల్లో సీట్లు కేటాయిస్తున్నట్లు వస్తున్న వార్తలను, సోషల్ మీడియా ప్రచారాలను స్టూడెంట్స్, తల్లిదండ్రులు నమ్మొద్దని సూచించారు. సీట్ల కేటాయింపు తర్వాత దివ్యాంగులు, ఆర్ఫాన్స్, ఫిషర్మెన్, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్, ఏజెన్సీ, ఎంబీసీ కేటగిరీల విద్యార్థులకు 4 వేల సీట్లు కేటాయించామని వివరించారు. ఈ సీట్లు భర్తీ కాకపోతే మెరిట్ ఉన్న అభ్యర్థులకు సొంత జిల్లాలో కేటాయిస్తామని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో మైనారిటీలకు కేటాయించే సీట్లు కూడా ఖాళీగా ఉంటే అందులో కూడా అవకాశం ఇస్తామని చెప్పారు.

# ఎప్‌సెట్‌కు 3,06,796 దరఖాస్తులు


## అపరాధ రుసుంతో ముగిసిన గడువు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2025కి దరఖాస్తు గడువు గురువారం(ఏప్రిల్ 24)తో ముగిసింది. అపరాధ రుసుం రూ. 500తో దరఖాస్తు చేయడానికి గడువు ముగిసింది. గురువారం సాయంత్రం వరకు 3,06,796 మంది ఎప్ సెట్‌కి దరఖాస్తు చేశారు. వారిలో ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 86,493 దరఖాస్తులు వచ్చాయి. రెండింటికి 254 దరఖాస్తులు వచ్చినట్టు ఎప్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టియూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎప్ సెట్-2025 నిర్వహణకి సంబందించి అన్ని ఏర్పాట్లు చేసినట్టు వారు తెలిపారు. ఈ నెల 29, 30 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను.. మే 2 నుంచి 4 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 112 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఇంజనీరింగ్ పరీక్షలకు 124 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈసారి మొదటిసారిగా విద్యార్థులకు జారీ చేసిన హాల్ టికెట్లపై క్విక్ రెస్పాన్స్(క్యూఆర్) కోడ్‌ను ముద్రించారు. క్యూఆర్ కోడ్ మూలంగా విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను తెలుసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. విద్యార్థులు చేయాల్సిందల్లా హాల్ టిక్కెట్లపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేయడం. స్కాన్ చేసిన తర్వాత గూగుల్ మ్యాప్స్ అప్లికేషన్‌లో ఒక లింక్ తెరుచుకుంటుంది, ఇది విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలకు వారి రూట్ మ్యాప్‌ను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. దాంతోపాటు ట్రాఫిక్‌ను పరిగణనలోకి తీసుకుని వారి కేంద్రం ఎంత దూరంలో ఉంది.. అక్కడికి చేరుకోవడానికి ఎంత సమయం పడుతుందో కూడా విద్యార్థులు నిర్ధారించుకోవడానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

# భూభారతి చట్టంతో రైతు సమస్యలకు చెక్

## చట్టంపై అవగాహన సదస్సులో రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### పాల్గొన్న ఆర్డీఓ చంద్రకళ, ఎమ్మార్వో గౌతమ్‌కుమార్




మొయినాబాద్ మండల రైతులకు భూభారతి చట్టం-2025పై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆర్డీవో, చంద్రకళ, ఎమ్మార్వో గౌతమ్ కుమార్.

**మొయినాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి 2025 నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ.వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని ఈ ట్టం వందకు వంద శాతం రైతులకు మేలు కోరే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిందని, రైతుల భూసమస్యలకు చెక్ పెడుతుందని, జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి అన్నారు, రంగా రెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మున్సిపాలిటిలో భూబారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి హాజరయ్యారు, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందు పరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు, ప్రధానంగా భూభారతిలోని కీలక అంశాలపై మాట్లాడుతూ ధరణి స్దానంలో కొత్త భేమి హక్కుల రికార్డు భూభారతి వచ్చిందని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఇస్తూ రిజిస్ట్రేషన్ చేయడానికి ముందు భూముల సర్వేమ్యాప్ తయారీ విధానం భూభారతి చట్టంలో అందుబాటులోకి తెచ్చారన్నారు, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదన్ అసైన్డ్ ఎండోమెంట్ వక్స్ భూములకు పట్టాలు పోందితో రద్దు చేసే అధికారం అధికారులకు అందిందన్నారు, భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు, 18 నిబంధనలు ఉన్నాయని, తెలిపారు, ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భేమికి సంబింధించిన సర్వే చేసి కొలతలు హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో భూధార్ తీసుకురాబోతుందని పేర్కోన్నారు, ఈ చట్టం ద్వారా భేముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని భూమి రిజిస్ట్రేషన్, మూట్యేషన్‌కు ముందు, తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని, పేర్నోన్నారు, మ్యుటేషన్ షీస్ క్రింద ఎకరాకు 2500 రూపాయలు ఉంటుందన్నారు, ప్రస్తుతం పెండిగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వ్యవస్ద మరింత నిబద్ధతతో పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు, భూ సమ్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్ద రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తుందని తెలిపారు, ఇంటి స్దలాలు ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్దను సమగ్రంగా అభివృద్ది చేయడంతో పాటు భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటుంన్నామని తెలిపారు, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తునే మెసపూరితంగా పోందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టం ద్దారా కల్పించబడిందని భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కోన్నారు, గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఈ చట్టం పై అవగాహన కార్యాక్రమాలు చేపడతామని భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూబారతి చట్టం పై అవగాహనను ఏర్పర్చుకోవాలని రీనిని పూర్తి స్దాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన భూ భారతి చట్టం భూ వివాధాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు, ఎధైనా ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చినప్పుడు పూర్తిగా క్షేత్రస్దాయిలో తెలుసుకోవాలని రైతులకు సూచించారు. ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోచ్చిన భూ భారతి చట్టం 2025 ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పవర్ ప్రాజెక్టును స్క్రీన్ పై రైతులకు పూర్తిగా అవగాహన కల్పిస్తు, పవర్ ప్రసెంటేషన్ చేశారు, ఈ కార్యాక్రమంలో తహసిల్దార్ గౌతమ్ కుమార్, జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ మధుసుదన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్, రైతు సహకారం సంఘం ఛైర్మెన్ మంధాడి చెంద్రారెడ్డి, ఎంపీడివో సంధ, మాజి ఎంపీటిసి రాంరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ అనురాధ, ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

25-4Pg9.qxd:25-4Pg9.qxd 1/1/02 7:35 AM Page 1



# చార్‌ధామ్‌యాత్రకోసం భారీ బందోబస్తు





## విదేశీ యాత్రీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

### 103 దేశాలనుంచి వస్తున్న భక్తులు

**డెహ్రాడూన్, ఏప్రిల్ 24:** ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను చేస్తోంది. ఇప్పటికే చార్ ధామ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 19.5 లక్షలకు చేరుకున్నాయి. అందులో 17 వేల మంది విదేశీ పర్యటకులు సైతం ఉన్నారు. అయితే, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఉత్తరాఖండ్ సర్కార్ అప్రమత్తమైంది. చార్ ధామ్ యాత్రకు వచ్చే విదేశీ భక్తుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనుంది. చార్ ధామ్ యాత్రకు భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ఏటా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా ఏర్పాట్లను మెరుగుపరిచే పనిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైంది. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులు తమతో పాటు చార్ ధామ్ యాత్ర గురించి ఓ సానుకూలమైన సందేశాన్ని తీసుకెళ్లేలా చేయాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తోంది. ఇందుకోసం విదేశీ భక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. చార్ ధామ్‌ను సందర్శించడానికి 17 వేలకు పైగా విదేశీ పౌరులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో యూఎస్, యూకే, మలేసియా, నేపాల్, ఆస్ట్రేలియాతో సహా 103 దేశాల పౌరులు ఉన్నారు.

పర్యాటకశాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం, కేదార్ నాథ్ ధామ్‌కు 6100, బద్రీనాథ్‌కు 4800, గంగోత్రి ధామ్‌కు 3150, యమునోత్రికి 2750 మంది విదేశీ యాత్రికులు నమోదు చేసుకున్నార్లు.ఓవరాల్‌గా చార్ ధామ్ యాత్ర కోసం 19,95,929 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

కేదార్‌నాథ్ ధామ్‌కు 6,81,81, బద్రీనాథ్‌కు 6,01,278, గంగోత్రి ధామ్‌కు 3,54,649, యమునోత్రికి 3,23,551, హేమకుండ్ సాహిబ్‌కు 34,633 మంది భక్తులు నమోదు చేసుకున్నారు. ఇప్పటివరకూ17 వేలకు పైగా విదేశీ భక్తులు చార్‌ధామ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇలాంటిపరిస్థితిలో ప్రభుత్వం విదేశీభక్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నిస్తోంది. అలాగే గంగా హారతి ఎక్కడ నిర్వహించినా విదేశీ భక్తులకు అందుబాటులో ఉండేలా చేయాలి. తద్వారా చార్ ధామ్ యాత్రను విదేశాలలో ప్రచారం చేయవచ్చని ఉత్తరాఖండ్ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి సత్పాల్ మహారాజ్ తెలిపారు. చమోలి జిల్లాలో చార్ ధామ్ యాత్రకు బద్రీనాథ్ హైవేపై ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేలా జిల్లా మేజిస్ట్రేట్ సందీప్ తివారీ సూచనల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి.

ఈనెల 30న గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో చార్ ధామ్ యాత్ర ప్రారంభమవుతుంది. కేదార్ నాథ్ తలుపులు మే 2న, బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుస్తారు. గంగా హారతి హరిద్వార్, రిషికేశ్ లలో జరుగుతుంది. అయితే విదేశీ భక్తులను రిషికేశ్‌లో గంగా హారతిలో పాల్గొనడానికి ఈసారి అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో పర్యటకుల భద్రతపై సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. కొండలు ఉన్న రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యటకుల రక్షణ కోసం భద్రతా చర్యలు తీసుకోవాలని, టూరిస్టులు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో సాయుధ బలగాలను మోహరించాలని కేంద్ర హోం శాఖ, ఆయా రాష్ట్రాలను ఆదేశించాలని సుప్రీంకోర్టులో న్యాయవాది విశాల్ తివారీ పిటిషన్ దాఖలు చేశారు.



## ఉగ్రదాడితో పాక్ వెన్నులో వణుకు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. అయితే, దాడి ఘటన తర్వాత భారత్ ఎలాంటి చర్యలు తీసుకుబోతోందని పాకిస్థాన్ భయాందోళనకు గురవుతున్నది. ఈ క్రమంలో ఈ నెల 24,25 తేదీల్లో జరిగిన ఎకనామిక్ జోన్‌లో కరాచీతీరంలో ఉపరితలం నుంచి ఉపరితలం వరకు లక్ష్యాలను ఛేదించే క్షిపణులను పరీక్షించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, పరిణామాలన్నింటిని భారతీయ ఏజెన్సీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. గతంలో ఉగ్రవాదులు దాడులకు ఆత్మాహుతికి పాల్పడడంతో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పాకిస్తాన్‌పై భారత్ సైర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మళ్లీ భారత ఎలాంటి దాడులు చేస్తుందోనని పాకిస్థాన్ ఆందోళనకు గురవుతున్నారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సింధు జలాల ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ దేశంపై ఆందోళన మరింత పెరిగింది. భారత్ దాడి చేస్తుందని పాకిస్థాన్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే మిస్సైల్స్‌ని పరీక్షిస్తుంది. పాకిస్థాన్ వైమానిక దళం, నావికదళానికి నోటీసులు జారీ చేసింది. ఏదైనా దాడి జరిగితే ప్రతిస్పందించాలని సైన్యాన్ని అప్రమత్తం చేసింది. పాకిస్థాన్ నేవీ విన్యాసాలు మొదలుపెట్టిందని భారత్‌లో రక్షణ, భద్రతా సంస్థల వర్గాలు తెలిపాయి. భారత కదలికలను పాక్ పరిశీలిస్తూ వస్తున్నది. పహల్గాం దాడిఘటనకు పాల్పడినవారితో పాటు వారి స్పాన్సర్లను జవాబుదారీగా చేస్తామని భారత్ స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో జరుగుతున్న కార్యకలాపాలను భారత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయి.

పాకిస్థాన్ సైన్యం సన్నాహాలను పర్యవేక్షిస్తున్నారు. పహల్గాం దాడి తర్వాత భారతదేశంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గాం దాడితో పాకిస్థాన్ సంబంధాలపై చర్చించారు. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును ఉపసంహరించుకునే వరకు.. 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు కేంద్రం చర్యలు తీసుకున్నది. అయితే, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణం ప్రభావం చూపకపోయినా.. దీర్ఘకాలికంగా ఇబ్బందులుపడే అవకాశాలున్నాయి. అలాగే, అట్టారిలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కూడా తక్షణమే మూసివేశారు. ఎస్ఏఏఆర్సీ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ జాతీయులను భారత్‌లో పర్యటించేందుకు అనుమతించరు. గతంలో పాక్ జాతీయులకు జారీ చేసిన వీసాలు రద్దయ్యాయి. వీసాలు రద్దయిన నేపథ్యంలో భారత్‌ను విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం ఉంటుంది.



## పహల్గాం దాడివేళ పాక్ హైకమిషన్‌లోకి కేక్! నెటిజన్ల ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై పెద్ద ఎత్తున ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌వద్ద ఆందోళనలు చేసారు. అయితే ఈక్రమంలో ఒక వ్యక్తి కేక్‌బాక్స్‌తో పాక్ హై కమిషన్ కార్యాలయానికి వెళుతున్నట్లు కనిపిస్తున్న ఒక విడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఏసంబరాలకోసం మీరు కేక్ తీసుకెళుతున్నారు. మీరు పాకిస్థాన్ హైకమిషన్‌కు చెందిన వ్యక్తేనా ఈ బాక్స్‌లో ఏముంది. కేక్ తీసుకెళ్లే సందర్భం ఏమిటి అని మీడియా ప్రతినిధులు ప్రశ్నలు వేసినా ఎలాంటి సమాధానం చెప్పకుండానే ఆ వ్యక్తి వెళ్లిపోయినట్లు విడియోల్లో కనిపిస్తోంది. దీనిపై నెటిజన్లు మండిపడుతున్నారు. పహల్గాం ఘటనతో విషాదం నెలకొన్న వేళ సంబరాలేమిటి అని ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్ హైకమిషన్‌లోపనిచేస్తున్న ఆ దేశ సైనిక సిబ్బందిని దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అలాగే పాక్‌ప్రభుత్వ అధికారిక ఎక్స్ ఖాతాను కూడా భారత్‌లో నిషేధించారు.

# అమెరికాలో భారత విద్యార్థులకు ఊరట



## వీసాల రద్దు నిలిపివేతకు కోర్టు ఆదేశం

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపివేసిన ఎస్ఇవిఐఎస్ (స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందిన వారున్నారు. అమెరికా విదేశాంగ శాఖ వీరి వీసాలను రద్దు చేయడంతో పాటు ఎస్ఇవిఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు కోర్టును ఆశ్రయించారు. మరో వైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలో పడ్డారని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు.

ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొంటున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగించారన్నారు. 'క్యాచ్ అండ్ రివోక్' పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో విద్యార్థి వీసా ఉన్న వారి పరిస్థితిని ఎఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.

అమెరికాలో చాలామంది భారతీయులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ కింద ఉన్నారు. దీంతో వారికి తాత్కాలికంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా స్టెమ్ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి ఈ అవకాశం లభిస్తుంది. దాదాపు 36 నెలలపాటు అక్కడ పని చేయవచ్చు. ఈ సమయాన్ని వారు హెచ్-1బి వర్క్ వీసా వంటివి సాధించేందుకు వారధిగా వాడుకొంటారు. ఒపిటి స్టేటస్ పోతే అమెరికాలో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది.

తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది.

ఒక విద్యార్థిపై గృహహింస కేసే నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దయిన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటున్నారు.



## న్యూజెర్సీలో కార్చిచ్చు బీభత్సం

**న్యూజెర్సీ(అమెరికా), ఏప్రిల్ 24:** అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. పైన్ బారెన్స్‌లో దావాగ్ని ధాటికి 45 చదరపు కిలోమీటర్ల పరిధిలోని అటవీ ప్రాంతం కాలి బూడిదైంది. బలమైన గాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. కార్చిచ్చును అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. న్యూజెర్సీలోని పైన్ బారెన్స్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు అంతకంతకూ విస్తరిస్తోంది. భారీ ఎత్తున పొగలు వెలువడుతున్నాయి. దావాగ్నిని అదుపులోకి తీసుకొచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. చిన్న తరహా విమానాలతోనూ మంటలార్పుతున్నారు. బలమైనగాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. దీంతో దావాగ్నిని అదుపు చేయడం ఫైర్ సిబ్బందికి సవాలుగా మారింది. సహాయక చర్యల దృశ్యాలు వొళ్లు గగుర్పొడిచేవిధంగా కనిపిస్తున్నాయి. కార్చిచ్చు నేపథ్యంలో సమీపంలోని లేసీ, ఓషన్ టౌన్‌షిప్‌నకు చెందిన 5 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సమీపంలోని జనావాసాలకు మంటలు వ్యాపించడంతో పలు ఇళ్లు, వాహనాలు కాలిబూడిదయ్యాయి. దావానలం కారణంగా ఎవరూ గాయపడలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ వారాంతంలో వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్న అధికారులు మంటలు అదుపులోకి వస్తాయని భావిస్తున్నారు. రెండో అతి పెద్దది న్యూజెర్సీలో గత 20 ఏళ్లలో సంభవించిన కార్చిచ్చుల్లో ఇది రెండో అతి పెద్దదని అధికారులు తెలిపారు.

2007లో సంభవించిన కార్చిచ్చు అతి పెద్దదని, ఆ సమయంలో 67 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం కాలిబూడిదైనట్టు వివరించారు. పైన్ బారెన్స్‌లో కార్చిచ్చులు సాధారణంగా సంభవిస్తాయనితెలిపారు. మరోవైపు, దక్షిణ కొరియాలో కార్చిచ్చులు బీభత్సం సృష్టిస్తున్నాయి. దావానలం కారణంగా మరణించినవారి సంఖ్య 24కు పెరిగింది. కార్చిచ్చులనుఅదుపులోకి తెచ్చేందుకు వేలాది మంది అగ్ని మాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. గత శుక్రవారం ప్రారంభమైన కార్చిచ్చులు గతంలో ఏర్పడిన అనేక కార్చిచ్చుల కంటే తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు హాన్‌డక్‌అన్నారు. బలమైన గాలుల వల్ల మంటలను ఆర్పడానికి ఫైర్ సిబ్బందికి ఇబ్బంది ఎదురవుతోందని చెప్పారు. దాదాపు 4వేల650 మంది అగ్నిమాపక సిబ్బంది, సైనికులు, ఇతర సిబ్బంది 130 హెలికాప్టర్ల సహాయంతో మంటలను ఆర్పడానికి యత్నిస్తున్నట్టు తెలిపారు.

# వాణిజ్య ఒప్పందంపై చర్చలు షురూ..

## భారత్ సుంకాలు తగ్గిస్తుందన్న డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** భారత్ సుంకాలు తగ్గిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. కొన్ని రకాల వస్తువులపై భారత్ సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఓవల్ ఆఫీసులో పాత్రికేయులతో ఈ మేరకు మాట్లాడారు. అయితే ఏ ఉత్పత్తులపై తగ్గింపు ఉంటుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై భారత్, అమెరికా అధికారులు ఈ నెల 23న వాషింగ్టన్‌లో చర్చలు ప్రారంభించారు. భారత్‌తో ఒప్పందం వల్ల అమెరికా వస్తువులకు కొత్త మార్కెట్లు తెరుచుకుంటాయని, ఇరు దేశాల్లోని రైతులు, ఉద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కొత్త అవకాశాలు వస్తాయని అమెరికా ఇప్పటికే పేర్కొంది. టారిఫ్, టారిఫేతర



అడ్డంకులను అమెరికా తగ్గించుకోవాలనుకున్నట్లు యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ పేర్కొన్నారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన షరతుల (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్)కు ఇరు దేశాలు తుదిరూపునిచ్చాయి కూడా. 90 రోజులపాటు టారిఫ్ అమలుకు అమెరికా విరామం ప్రకటించిన నేపథ్యంలో ఈ మూడు రోజుల చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. భారత్ తరపు బృందానికి వాణిజ్య విభాగ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహిస్తున్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ మాత్రం విభిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడిన సంగతి తెలిసిందే. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఈ నేపథ్యంలోనే చర్చలు జరుగుతున్నాయి.

## 10నిమిషాల్లోనే కుట్రపూర్తిచేసిన ఉగ్రముష్కరులు

**పహల్‌గాంవ్, ఏప్రిల్ 24:** ప్రశాంతంగా ఉండే కశ్మీర్ లోయ తూటాల శబ్దంతో మార్మోగిపోయింది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు నరమేధం సృష్టించారు. విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 27మంది అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో పచ్చిక బయలుపై కూర్చుని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై మంగళవారం మధ్యాహ్నం ఈ దాడి జరిగింది. పైన్ అడవి నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకుల వైపు దూసుకెళ్లింది. పురుషులే లక్ష్యంగా కాల్పులకు తెగబడింది. ఐదారుగురు ఉగ్రవాదులు మూడు ప్రదేశాలవైపుకు ఏకే47 రైఫిల్స్‌తో పరుగులు తీశారు. మధ్యాహ్నం 1:50 గంటల సమయంలో తొలి తూటా పేల్చిన ఉగ్రవాదులు.. 10 నిమిషాల్లోనే పని పూర్తి చేసుకొని వచ్చినదారినే అడవిలోకి పారిపోయారు. ఇక దాడి జరిగిన అరగంట తర్వాత పోలీసులు సమాచారం అందినట్లు తెలుస్తోంది. అప్పటికే ఉగ్రమూక తప్పించుకుని పారిపోయింది. ఇక ఉగ్రవాదులు బాడీ కామ్‌లు, హెల్మెట్‌లో అమర్చిన కెమెరాలు ధరించారని, మొత్తం దాడి దృశ్యాలను రికార్డు చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబూతల్హాగా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

సైనికదుస్తులు, కుర్తా పైజామాలు ధరించి వచ్చిన ఐదారుగురు ఉగ్రవాదులు ఈ దాడిలో పాల్గొన్నట్టు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. దాడికి కొన్ని రోజుల ముందే ఈ గ్రూపుసహా పలువురు పాకిస్థానీ ఉగ్రవాదులు కశ్మీరులోకి చొరబడినట్టు నిఘా వర్గాలు వెల్లడించాయి. పెహల్‌గామ్ ఉగ్రదాడి జరిపింది తామేనంటూ నిషిద్ధ లష్కరే తాయిబా అనుబంధ గ్రూపు ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్ఎఫ్) ప్రకటించిన నేపథ్యంలో లష్కరే తాయిబా ముఖ్య నాయకుడు సైఫుల్లా కసూరీ ఈ దాడికి సూత్రధారిగా వ్యవహరించినట్టు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి.

# బిన్‌లాడెన్‌కు పాక్ ఆర్మీచీఫ్‌కు తేడా ఏమీలేదు!

## పెంటగాన్‌మాజీ అధికారి మైఖేల్ రూబిన్



**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన భీకరదాడిపై అమెరికా మాజీ అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. కరుడుగట్టిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్, పాకిస్థాన్ ఆర్మీఛీఫ్ అసీం మునీర్‌కు పెద్ద తేడా లేదని పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ వ్యాఖ్యానించారు. బిన్‌లాడెన్ అప్పుడు కలుగులో దాక్కుడున్నాడని, ఇప్పుడు మునీర్ ప్యాలెస్‌లో జీవిస్తు న్నాడని అన్నారు. ఇదొక్కటే వారి మధ్య తేడా అని చెప్పారు. అప్పుడు అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఇలాంటి దాడే జరిగిందని మైఖేల్ రూబిన్ గుర్తుచేశారు. మళ్లీ ఇప్పుడు అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తుండగా పహల్గాంలో ముష్కరులు నరమేధానికి పాల్పడ్డారని అన్నారు. అయితే దాడిపై పాక్ స్పందిస్తూ తమకు సంబంధం లేదని స్థానికులే ఘోరానికి పాల్పడ్డారని నిందిస్తోందని చెప్పారు. ఇలాంటి నాటకాలు ఎన్ని ఆడినా ఆదేశ వక్రబుద్ధి ఎలాంటిదో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. పాక్‌ను ఉగ్రవాద ప్రేరేపితదేశంగా, మునీర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించాలని కోరారు. ఇదిలా ఉండగా, పహల్గాంలోని ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు భీకరదాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే.

కాగా, కొద్ది రోజులు క్రితం పాక్ ఆర్మీచీఫ్ అసీం మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. మన ఉద్దేశం స్పష్టం. కశ్మీర్ గతంలోనూ మన జీవనాడిలా ఉండేది. భవిష్యత్తులోనూ ఉంటుంది. దానిని మనం ఎప్పటికీ మరిచిపోలేం. ఈ పోరాటంలో కశ్మీరీ సోదరులను ఒంటరిగా వదిలేయం అని వ్యాఖ్యానిం చారు. ఆ తర్వాతే పాశవిక దాడి జరగడం చర్చనీ యాంశంగా మారింది.

వేళ్లన్నీ ఆయనవైపే పాకిస్థాన్ వైపే చూపించాయి. అయితే అసీం మునీర్‌కు భారత్‌పై తీవ్రమైన ద్వేషంతో ఉంటాడన్న పేరుంది. ఆయన ప్రకటనలు కూడా ఎప్పుడూ ఉగ్ర దాడికి పురిగొల్పేలానే ఉంటాయి. ఇప్పుడే అదే జరిగిందని అంతా భావిస్తున్నారు. కానీ దీనిపై మునీర్ ఇంకా స్పందించలేదు.

## దేశ సమగ్రతే అన్నింటికన్నా ప్రధానం..

### సర్కారుకు అండగా ఉంటాం: కర్ణాటక డిప్యూటీ సిఎం



**చామరాజనగర్, ఏప్రిల్ 24:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సిఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డికె శివకుమార్ స్పందించారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబతామని అన్నారు. కొందరు దీన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కలిసి శాంతిని కాపాడుకోవాలని, ఈ సమయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు.

మరోవైపు, పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయిక మండలి సిడబ్ల్యుసి తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే హిందువులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాల పైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది.

అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించేందుకు ఈ నెల 25న దేశవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ తెలిపారు.

## జమ్ముకాశ్మీర్‌కు వెళ్లకండి.. యుఎస్ పౌరులకు అమెరికా హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడి తర్వాత జమ్ముకశ్మీర్‌కు అమెరికన్లు వెళ్లొద్దని ఆ దేశ ప్రభుత్వం సూచించింది. మళ్లీ ఉగ్రదాడులు జరగడంతోపాటు పౌర అశాంతి నెలకొనే అవకాశం ఉందని పేర్కొంది. అందుకే జమ్ముకశ్మీర్‌కు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పరోక్షంగా తెలిపింది. ఈ మేరకు బుధవారం ట్రావెల్ అడ్వైజరీ జారీచేసింది. సరిహద్దులకు 10 కిలోమీటర్ల వరకు వెళ్లవద్దు కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితి తలెత్తే లేదా ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉంది. ఆప్రాంతానికి వెళ్లవద్దు. తూర్పులద్దాఖ్, దాని రాజధానిలేహ్‌కు వెళ్లొచ్చు. ఇక నియంత్రణ రేఖ వద్ద కూడా హింసాత్మక ఘటనలు జరగొచ్చు. కశ్మీర్ లోయలోని శ్రీనగర్, గుల్‌మార్గ్, పహల్గాంలో హింస చెలరేగవచ్చు. సైనిక ఘర్షణకు అవకాశాలు ఎక్కువగా ఉండటంతో సరిహద్దులకు 10 కిలోమీటర్ల వరకు వెళ్లవద్దు అని అమెరికా విదేశాంగశాఖ పేర్కొంది. భారత్‌కు అమెరికా సంపూర్ణ మద్దతును ప్రకటించింది. పహల్గాం దాడిని ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా ఖండించారు. దాడి జరిగిన కొన్ని గంటల్లోనే ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఆయన ప్రధాని మోదీకి నేరుగా కాల్ చేసి మాట్లాడారు. ఉగ్రవాదులను పట్టుకోవడంలో భారత్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

# 'కాళాంకి బైరవుడు' ఇంటెన్స్ ఫస్ట్ లుక్

శ్రీరాముడింట శ్రీక్రిష్ణుడంట, నివాసి చిత్రాల తరువాత గాయత్రీ ప్రొడక్షన్ నిర్మిస్తున్న చిత్రం "కాళాంకి బైరవుడు". హారర్, థ్రిల్లర్ జోనర్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో రాజశేఖర్ వర్మ, పూజ కిరణ్ హీరో, హీరొయిన్‌గా నటిస్తున్నారు. హరి హరన్.వి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కె.ఎన్.రావు, శ్రీనివాసరావు.ఆర్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని రాజశేఖర్ జీవిత లాంచ్ చేశారు. హీరోని ఇంటెన్స్ లుక్‌లో పవర్ ఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో ఆమని, రితిక చక్రవర్తి, నాగ మహేష్, బలగం



జయరాం, భవ్య, మహమద్ బాషా, బిల్లి మురళి నటిస్తున్నారు. ఈ చిత్రం హారర్, థ్రిల్లర్ ఎలి మెంట్స్‌తో తియ్యడం జరిగింది. దాదాపు షూటింగ్ మొత్తం కంప్లీట్ అయ్యి పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలో ఈ చిత్రం విడుదల చెయ్యడం జరుగుతుంది అని నిర్మాతలు తెలియజేశారు.

నిర్మాతలు: కె.ఎన్.రావు, శ్రీనివాసరావు.ఆర్, రచన, దర్శకత్వం: హరి హరన్.వి, డీవోపీ: అశోక్ అన్నెబోయిన, ఎడిటర్: సాయి కిషోర్.కె, సంగీతం: పెద్దపల్లి రోహిత్ (పి.ఆర్), యాక్షన్: రామ్ సుంకర, ఆర్ట్ డైరెక్టర్: బి. జగన్, లైన్ ప్రొడ్యూసర్: రామకృష్ణ.ఆర్., మేకప్: వి.నాయుడు, పీఆర్వో: తేజస్వి సజ్జా.

# గోపీచంద్ కొత్త మూవీ షురూ

ప్రతిష్టాత్మకమైన, అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థ, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ మార్గదర్శకత్వంలో వరుసగా సక్సెస్‌లను సాధిస్తోంది. ప్రస్తుతం ఈ విజయ వంతమైన నిర్మాణ సంస్థ మాచో స్టార్ గోపీచంద్‌తో సినిమా చేయబోతోంది. సాహసం తర్వాత గోపీచంద్ మళ్లీ ఈ బ్యానర్‌లో సినిమా చేస్తున్నారు. అలాంటి ఈ క్రేజీ ప్రాజెక్ట్ గురువారం (ఏప్రిల్ 24) నాడు అధికారికంగా ప్రారంభమైంది. ఈ ఆసక్తికరమైన థ్రిల్లర్‌తో కుమార్ సాయి దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. సాహసం తర్వాత ప్రతిభావంతులైన సినిమాటోగ్రాఫర్ శామ్‌దత్ కూడా ఈ టీంలో జాయిన్ అయ్యారు. ఈ టీం బాక్సాఫీస్ వద్ద మరోసారి సంచలనాన్ని సృష్టిస్తుండటం ఖాయమనిపిస్తోంది. అద్భుతమైన కథనం, గోపీచంద్ యాక్షన్, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ చిత్రం రాబోతోంది. ఈ మూవీ అత్యున్నత స్థాయి నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మలయాళ నటి మీనాక్షి దినేష్ ఈ థ్రిల్లర్‌లో గోపీచంద్ సరసన కథానాయికగా నటించనుంది. బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, బాపినీడు సమర్పిస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.



నటీనటులు, ఇతర సిబ్బంది గురించి మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. నటీనటులు: గోపీచంద్, మీనాక్షి దినేష్ తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్‌విసిసి) సమర్పణ: బాపినీడు, నిర్మాత: బివిఎస్ఎన్ ప్రసాద్ దర్శకుడు: కుమార్ సాయి, డిఓపి: శామ్‌దత్ ఐఎస్‌సి.

# 'రౌడీ వేర్' ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ షురూ



స్టార్ హీరో విజయ్ దేవర కొండ తన ఫ్యాషన్ బ్రాండ్ రౌడీవేర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పటిదాకా ఆన్ లైన్‌లోనే అందుబాటులో ఉన్న ఈ బ్రాండ్ ఇప్పుడు ఆఫ్ లైన్‌లోకి తీసుకొచ్చారు. రౌడీ వేర్ ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్‌ను హైదరాబాదులో ప్రారంభించారు విజయ్ దేవరకొండ. బంజారాహిల్స్ బ్రాడ్ వేలో రౌడీ వేర్ స్టోర్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా, హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, రౌడీ వేర్ ఆఫ్ లైన్ స్టోర్ కోసం చాలా డిమాండ్ ఉంది. ఎప్పటినుంచో ఫ్యాషన్ లవర్స్ మమ్మల్ని రిక్వెస్ట్ చేస్తూ వస్తున్నారు. హైదరాబాదులో మా ఫస్ట్ ఆఫ్ లైన్ స్టోర్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇది నా ప్లేస్, వీళ్లంతా నా వాళ్లు. ఏ గుర్తింపు లేని స్థాయి నుంచి స్టార్ హీరోగా గుర్తింపు సంపాదించుకోవడం నన్ను చాలా ఎగ్జైట్ చేస్తుంటుంది అన్నారు.

# 'సారంపాణి జాతకం' నుంచి థీమ్ సాంగ్

మల్లేశం, బలగం, 35, కోర్ట్.. ఇలా వరుస విజయాలతో ప్రియదర్శి దూసుకుపోతోన్నారు. ప్రియదర్శి హీరోగా, రూపా కొడవయూర్ హీరోయిన్‌గా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం సారంగపాణి జాతకం ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. బుధవారం నాడు టీం అంతా కూడా విజయవాడలో సందడి చేసింది. సారంగపాణి జాతకం టీం దుర్గమ్మని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకుంది. రేపు వైజాగ్‌లో హంగామా చేయబోతున్నారు. వైజాగ్ లో ప్రీమియర్ షో కూడా ప్లాన్ చేశారు. ఇక ఇదే ఊపులో సారంగపాణి జాతకం నుంచి స్పెషల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీ కథ ఏంటో చెప్పేలా సాగే ఈ సారంగపాణి జాతకం థీమ్ పాట ప్రస్తుతం శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది.

తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను
చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను
తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను
ఏదోటి చూస్తానే ఉంటది
చూడాలెగాని చుట్టూ బోలెడంత ఫన్ను
వద్దన్నా కంటపడతనంటది
ఎప్రిడే
కష్టమూ నష్టమూ సోది
సొంత లైఫు లోన ఉండనే ఉంది
చుట్టుపక్క తయ్యతక్క చూసి
కాస్త నవ్వుకుంటే నష్టమేమిటుంది
హో జిందగీ కామెడీ సంత
పిచ్చ కామెడీనే భూప్రపంచమంతా
అంతా....



అంటూ సాగే ఈ సారంగపాణి జాతకం థీమ్ సాంగ్‌కు రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించారు. వివేక్ సాగర్ క్యాచీ ట్యూన్‌కు రామ్ మిర్యాల గాత్రం మరింత ఆకర్షణగా నిలిచింది. సారంగపాణి జాతకం సినిమా ఎలా ఉంటుందో ఈ ఒక్క పాటలోనే చెప్పే ప్రయత్నం చేశారు. ఈ పాటతో సినిమా మీద మరింత ఇంట్రెస్ట్ కలగేజేసే ప్రయత్నం చేశారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా సారంగపాణి జాతకం ఆడియో మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సారంగపాణి జాతకం టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లా ఈ చిత్రం ఉండబోతోందని అర్థం అవుతోంది. ప్రియదర్శితో పాటుగా ఈ చిత్రంలో తణికెళ్ల భరణి, నరేష్, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిషోర్, వైవా హర్ష వంటి వారంతా నవ్వించబోతోన్నారు. ఈ సినిమాలో ప్రియదర్శికి జంటగా రూప కొడువయూర్ నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 25న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. నటీనటులు: ప్రియదర్శి, రూపా కొడువయూర్, వీకే నరేష్, తణికెళ్ల భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిషోర్, వైవా హర్ష తదితరులు, సాంకేతిక బృందం: బ్యానర్: శ్రీదేవీ మూవీస్, నిర్మాత: శివలెంక కృష్ణ ప్రసాద్, దర్శకుడు: మోహనకృష్ణ ఇంద్రగంటి, సంగీత దర్శకుడు: వివేక్ సాగర్, కెమెరామెన్: పీజీ విందా, ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్.



## శ్రీలీల నయా లుక్

# చిన్న సినిమాలకు అండగా 'సోదరా'

అభిరుచి గల నిర్మాతగా పేరుపొంది, బేబీ లాంటి కల్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించి మరోసారి తన జడ్జ్‌మెంట్‌ను నిరూపించుకున్న నిర్మాత ఎస్‌కేఎన్. స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగిన ఈ నిర్మాతకు చిన్న సినిమాలంటే అమితమైన ప్రేమ, గౌరవం. పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమా కూడా విజయం సాధించాలని ఆయన ఎప్పుడూ కోరుకుంటాడు. వీలున్నంత వరకు చిన్న సినిమా ప్రమోట్ అవ్వడానికి తన వంతు సహాయం అందిస్తుంటాడు. ఇప్పుడు ఈ కోవలోనే ఇటీవల సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటించిన సోదరా ట్రైలర్ విడుదల వేడుకకు అతిథిగా హాజరైన ఎస్‌కేఎన్, ఈ చిత్రం ఓ స్పెషల్ ప్రీమియర్‌ను తను సొంతంగా థియేటర్ బుక్ చేసుకుని, తన స్నేహితులకు, శ్రెయోభిలాషులకు ఈ సినిమా చూపిస్తానని మాటిచ్చాడు. అయితే సాధారణంగా సినీ పరిశ్రమలో మాట మీద నిలబడటం చాలా తక్కువగా ఉంటుందని, ఒకవేళ ఏదైనా సపోర్ట్ చేస్తామని చెప్పిన అది ప్రకటనల వరకు పరిమితం అవుతుందనే అపోహ కొందరిలో ఉంటుంది. అయితే ఎస్‌కేఎన్ మాత్రం తను ఒకసారి మాట ఇస్తే తప్పకుండా నేరవేరుస్తుంటాడు. ఈ కోవలోనే ఎస్‌కేఎన్ సోదరా చిత్రం స్పెషల్ ప్రీమియర్‌ను తన సొంత ఖర్చుతో గురువారం ఏప్రిల్ 24న సాయంత్రం ఏషియన్ అల్లు అర్జున్ (ఎఎఎ) మల్టీప్లెక్స్ థియేటర్‌లో ఏర్పాటు చేశాడు. సోదరా చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. సాధారణంగా ఎస్‌కేఎన్ ఎవరికైనా ఆపద ఉందని తెలిసినా ఆర్థికంగా ఆదుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి.



# 'ఓదెల 2' బ్లాక్ బస్టర్ చేసిన ఆడియన్స్‌కు థాంక్స్

తమన్నా భాటియా లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ఓదెల 2. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం తమన్నా నాగ సాధువుగా అదరగొట్టారు. వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న విడుదలైన ఓదెల2 అన్ని చోట్ల బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్ర పోషించిన యాక్టర్ వశిష్ఠ ఎన్. సింహ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**మీరు సింగర్‌గా కెరీర్ స్టార్ట్ చేశారని విన్నాం?**
అవును. కన్నడలో పాతిక పైగా సినిమాలకి పాడాను. తెలుగులో సింగర్ గానే ఎంట్రీ ఇచ్చాను. అజినీష్ నన్ను సింగర్‌గా లాంచ్ చేశారు. ఓదెల వలన కొన్నేళ్ళుగా పాడలేక పోతున్నాను.

**ఓదెల 2 కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**
ఓదెల కోసం బరువు పెరిగాను. వర్క్ ఔట్స్ మానేశాను. ఆ సినిమా పూర్తయిన తర్వాత మళ్ళీ రెగ్యులర్ రొటీన్ లో పడ్డాను. ఓదెల 2 గురించి చెప్పిన తర్వాత మళ్ళీ పాత రొటీన్ లోకి వచ్చాను. కాస్త టాన్ అయ్యాను. ప్రోస్తటిక్ మేకప్ వేసుకున్నాను. ఈవిల్ క్యారెక్టర్ కోసం స్పెషల్ వాయిస్ మాడ్యులేషన్ ప్రాక్టీస్ చేశాను. నా వాయిస్ క్యారెక్టర్‌కి ప్లస్ అయ్యింది.

**సంపత్ నంది ఈ కథ చెప్పినపుడు ఎలా అనిపించింది?**
సంపత్ నంది అమేజింగ్ ఫ్యామిలీ మ్యాన్. ఆయన ఓదెల 2 ఐడియా చెప్పిన తర్వాత చాలా సర్ ప్రైజ్ అయ్యాను. షాక్ అయ్యాను. కథ విన్న తర్వాత చాలా కొత్తగా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ ఎప్పుడూ చేయలేదు. ఇలాంటి కథ ఎక్కడా వినలేదు. తప్పకుండా అద్భుతంగా చేయాలని అనిపించింది.



యాక్టర్ వశిష్ఠ ఎన్. సింహ

**తమన్నాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
తమన్నా వండర్ ఫుల్ హ్యూమన్ బీయింగ్. అందరితో కలివిడిగా వుంటుంది. ఇదే మొదటి సినిమా అన్నట్టుగా క్యురియాసిటీతో వర్క్ చేస్తుంది. తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. తన ప్రజెన్స్ సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళింది.

**మీ క్యారెక్టర్‌కి వచ్చిన రెస్పాన్స్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?**
ఇందులో నేను చేసిన తిరుపతి క్యారెక్టర్ సీన్‌లో వున్నా లేకపోయిన తన నామ స్మరణ సినిమా అంతా వుంటుంది. ఇందులో కథానాయకుడు ఎవరైనా వుంటే అది తిరుపతి క్యారెక్టర్ అనే చెప్పాలి. ప్రేక్షకులు తిరుపతి క్యారెక్టర్‌కి కనెక్ట్ అయ్యారు. ఆ క్యారెక్టర్‌కి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**డైరెక్టర్ అశోక్ తేజ గురించి?**
అశోక్ తేజ మంచి ఫ్రెండ్. పని రాక్షసుడు. చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్.

**నిర్మాత మధు గురించి?**
సినిమాని నమ్మి ఎక్కడా రాజీ పడకుండా సినిమాని గ్రాండ్‌గా నిర్మించారు. కథకు కావాల్సిన ప్రతిది సమకూర్చారు.

# 'కర్మణి' మూవీ ప్రారంభోత్సవం

నాగమహేష్, రూపాలక్ష్మి, బాహుబలి ప్రభాకర్, రచ్చ రవి తదితరులు ప్రధాన పాత్రల్లో, రమేష్ అనెగౌని దర్శకత్వంలో, మంజుల చవన్, రమేష్‌గౌడ్ అనెగౌని నిర్మాతలుగా, రామారాజ్యం మూవీ మేకర్స్, అనంతలక్ష్మి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న మూవీ కర్మణి. ఈ మూవీ తాజాగా ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేవుని చిత్రపటాలపై సీనియర్ నటుడు నాగమహేష్ క్లాప్ కొట్టారు. నిర్మాత మంజుల చవన్ కెమెరా స్విచాన్ చేశారు. 2022లో డైరెక్టర్ రమేష్ అనెగౌని తెరకెక్కించిన మన్నించవా.. మూవీకి అప్పట్లో ప్రేక్షకుల నుంచి మంచి ఆధరణ లభించింది. అదే ఉత్సాహంతో, అదే టీమ్‌తో కలిసి చేస్తున్న తాజా క్రేజీ ప్రాజెక్ట్ కర్మణి. ఈ సినిమా ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు రమేష్ అనెగౌని మాట్లాడుతూ, ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ప్రారంభోత్సవం జరిగే సినిమాలు సూపర్ హిట్ కొడతాయి. ఈ సెంటిమెంట్ మా కర్మణి సినిమాకు కూడా కలుగుతుందని విశ్వాసం ఉంది. మే మొదటి వారంలో తొలి షెడ్యూల్ ప్రారంభిస్తున్నాం. పూర్తి వివరాలు త్వరలోనే తెలియపరుస్తాం అని అన్నారు. నిర్మాత మంజుల చవన్ మాట్లాడుతూ, ఫిలింనగర్ దైవసన్నిధానంలో మా కర్మణి సినిమా ప్రారంభోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. మంచి టాలెంట్ ఉన్న టీమ్‌తోనే సినిమా చేస్తున్నాం. ఇండస్ట్రీకి ఒక మంచి సినిమా అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు. నటీనటులు: నాగమహేష్, రూపాలక్ష్మి, బాహుబలి ప్రభాకర్, రచ్చ రవి తదితరులు.



బ్యానర్:రామారాజ్యం మూవీమేకర్స్, అనంతలక్ష్మి ప్రొడక్షన్స్. నిర్మాతలు: మంజుల చవన్, రమేష్‌గౌడ్ అనెగౌని. కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: రమేష్ అనెగౌని. కెమెరామెన్: జగదీష్ కొమరి. సంగీతం: జాన్ భూషన్, ఎడిటర్: వి.నాగిరెడ్డి. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: బలరాం బొమ్మిశెట్టి. కోడైరెక్టర్: బిక్షు. పీఆర్వో: కడలి రాంబాబు, అశోక్ దయ్యాల.

# ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'చౌర్య పాఠం'

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ ట్రైలర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరో ఇంద్ర రామ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ నేపధ్యం ఏమిటి? ఈ సినిమా ఎలా మొదలైయింది?**
మాది విజయవాడ. అక్కడే చదువుకున్నాను. ఢిల్లీ యూనివర్శిటీ ఇంజనీరింగ్ చేశాను. చదువుతో పాటు జిమ్నాస్టిక్స్ డ్యాన్స్ నేర్చుకున్నాను. సినిమాలు అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. ఆ ఇంట్రస్ట్ ఇటు వైపు తీసుకొస్తుందని భావిస్తున్నాను. నక్కిన గారు ఈ ప్రొడక్షన్ హౌస్ పెడుతున్నారని తెలిసి ఆయన్ని కలిశాను. అలా ఈ జర్నీ మొదలైయింది. ఈ సినిమాలో కథే మెయిన్ హీరో. ఈ సినిమాని హానెస్ట్‌గా చేశాం. నక్కిన త్రినాథ్ గారు చాలా పాషన్‌తో ఈ సినిమాని నిర్మించారు.

**ఈ సినిమా కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?**
చాలా హోం వర్క్ చేశాం. ఇలాంటి సినిమా చేయడానికి ఎలాంటి రిఫరెన్స్ వుండదు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఈ సినిమాలో టన్నల్స్ క్రియేట్ చేయడానికి చాలా కేర్ తీసుకున్నారు. ఇదొక డిఫరెంట్ వరల్డ్. చాలా కష్టపడ్డాం. అది స్క్రీన్ పై కనిపిస్తుంది. ఇందులో ఒక ఫిక్షనల్ విలేజ్‌ని క్రియేట్ చేయడం జరిగింది.

**రాజీవ్ కనకాల క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**
రాజీవ్ కనకాలకి సినిమా కంటెంట్ చాలా నచ్చింది. ఇందులో ఆయన పాత్ర కూడా స్ట్రాంగ్‌గా వుంటుంది. ఆయన కూడా సినిమా ప్రమోషన్స్‌లో పార్ట్ కావడం ఆనందంగా వుంది.

**ఇంతకుముందు ఏమైనా సినిమాలు చేశారు?**
నాకు రామ్ గోపాల్ వర్మ ఇష్టం. సినిమా అవకాశం కోసం ఆయన దగ్గరికి వెళ్లాను. వంగవీటి సినిమా సమయంలో ఓ క్యారెక్టర్ ఇచ్చారు. అలాగే దర్శకుడు అజయ్ భూపతితో నాకు జర్నీ వుంది. ఆర్ఎక్స్ 100 నేను చేయల్సిన సినిమా. కానీ కొన్ని కారణాల వలన కుదరలేదు. కార్తికేయ అద్భుతంగా చేశాడు. నేను హీరోగానే కాకుండా కీ రోల్స్ చేయడానికి కూడా సిద్ధం. మంచి యాక్టర్ అనిపించుకోవడమ నా లక్ష్యం.



**హీరోయిన్ పాయల్ రాధకృష్ణ గురించి?**
పాయల్‌కి తెలుగు వచ్చు. దాంతో వర్క్ చేయడం ఇంకా ఈజీ అయ్యింది. తను మంచి యాక్టర్. ఇందులో తన పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది.

**డైరెక్టర్ నిఖిల్ గురించి?**
డైరెక్టర్ నిఖిల్ చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్. ప్రతిది పర్ఫెక్ట్‌గా రాసుకున్నారు. ప్రతిది ప్లాన్డ్‌గా తీశారు. ఈ సినిమాకి విజయ సేతుపతి, నాగచైతన్య, వరుణ్ తేజ్ అన్న అందరూ సపోర్ట్ చేశారు. అలాగే సజ్జనార్ ఇంటర్వ్యూ కూడా చాలా హెల్ప్ అయ్యింది. విజయ సేతుపతి ట్రైలర్ చూసి సినిమాని తమిళ్‌లో రిలీజ్ చేయమని చెప్పారు. దాదాపు అరగంట పాటు నాతో మాట్లా డారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో తమిళ్‌లో కూడా ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాం.

**నిర్మాత త్రినాథ్ నక్కిన గురించి?**
త్రినాథ్ సినిమాకి కావాల్సిన ప్రతిది ఫుల్ ఫ్లెడ్జ్‌గా ఇచ్చారు. ఎక్కడా

ఆట

# సహజ ఓటమి



న్యూఢిల్లీ: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య మహిళల డబ్ల్యూ100 చార్లోట్స్ విల్లె ఓపెన్ టోర్నీలో తెలంగణ క్రీడాకారిణి యామలపల్లి సహజ మెయిన్ డ్రా కు అర్హత సాధించడంలో విఫలమైంది. అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలోని చార్లట్స్ విల్లె నగరంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో సహజ టోమి చెందింది. ప్రపంచ ర్యాకింగ్స్ లో 320వ స్థానంలో ఉన్న సహజ క్వాలిఫయింగ్ తొలి రౌండ్ మ్యాచ్‌లో 6-0, 6-1తో బ్రెజిల్‌కు చెందిన మరియా కరోలినా ఫెరీరా టర్బెటోపై విజయం సాధించింది. అయితే క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్ మ్యాచ్‌లో సహజ 4-6, 1-6తో ప్రపంచ 556వ ర్యాంకర్, రష్యాకు చెందిన మరియా కొజి రివా చేతిలో ఓటమిపాలైంది. 93 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ 4 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తన సర్వీస్‌ను ఏడు సార్లు కోల్పోయిన ఆమె ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేసింది. సహజ ఫస్ట్ సర్వ్‌లో 17 పాయింట్లు, సెకండ్ సర్వ్‌లో 11 పాయింట్లు సాధించింది. కాగా పుణేలో ఈ నెల తొలి వారంలో జరిగిన బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాక సహజ ఆడిన తొలి టోర్నమెంట్ ఇదే కావడం గమనార్హం.

### మహిళల ముక్కోణపు వన్డే..

# భారత్‌తో శ్రీలంక ఢీ

### ఆతిధ్య జట్టులో భారీ మార్పులు



న్యూఢిల్లీ: స్వదేశంలో టీమిండియాతో జరగనున్న మహిళల ముక్కోణపు వన్డే టోర్నమెంట్ కోసం శ్రీలంక జట్టు భారీ మార్పులు చేసింది. ఈ టోర్నీలో శ్రీలంకతో పాటు, భారత్, దక్షిణాఫ్రికా జట్టు పాల్గొంటున్నాయి. ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న ఈ ముక్కోణపు టోర్నీ కోసం శ్రీలంక జట్టు 8 మార్పులు చేసి 17 మందితో కూడిన జట్టునున ప్రకటించింది. గత నెలలో న్యూజిలాండ్ చేతిలో శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు 0-2తో సిరీస్ కోల్పోవడంతో జట్టును ప్రక్షాళన చేసింది. సీనియర్ బ్యాటర్ చమరి ఆటపట్టు లంక జట్టుకు సారథ్యం వహిస్తుండగా, న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆకట్టుకున్న మీడియం పేసర్ మల్లీక మదారాకు తొలిసారి వన్డే జట్టులో చోటు దక్కింది. ఈ టోర్నమెంట్‌లో ఒక్కో జట్టు మిగిలిన రెండు జట్లతో రెండేసి సార్లు తలపడనుంది. మ్యాచ్‌లన్నీ ప్రేమదాస స్టేడియంలోనే జరగనున్నాయి. వచ్చే నెల 11న ఫైనల్ జరుగుతుంది. తొలి మ్యాచ్‌లో ఆతిధ్య శ్రీలంకతో భారత్ అమ్మాయిల జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. ఇక శ్రీలంక జట్టులో చమరి ఆటపట్టు (కెప్టెన్), హర్షిత సమరవిక్రమ, విష్మి గుణరత్నే, నీలాక్షిక సిల్వ, కవిషా దిల్హారి, అనుష్క సంజీవని, మనుడి ననయక్కర, హాసిని పెరెరా, ఆచిని కులసూర్య, పియూమి బడాల్గే, దేవ్‌మి విహంగ, హాన్సిమ కరుణరత్నె, మల్కి మదారా, ఇనోషి ప్రియదర్శిని, సుగంధిక కుమారి, రష్మిక, ఇనోక రణవీర ఉన్నారు.







### నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్‌లో..

# విధ్యా, మీనా, నీహారిక, దమ్నీ సింగ్‌కు స్వర్ణాలు

### గౌతమ్, రీగన్‌కు రజతం, కాంస్యం



న్యూఢిల్లీ: కొచ్చిలో జరిగిన నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ పోటీలో మహిళల విభాగంలో 400 మీటర్ల హర్డిల్స్‌లో ఒలింపియన్ విధ్య రామ్‌రాజ్ 56.04 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణం గెలుచు కుంది. అంతేకాకుండా 2025 ఆసియా ఛాంపియన్‌షిప్‌కు అర్హత సైతం సాధించింది. ఆమె సమయం సరితాబెన్ గయాక్వాడ్ 2019 మార్కు 57.21 సెకన్లను అధిగమించి కొత్త మీట్ రికార్డును కూడా సృష్టించింది. అను ఆర్ 58.26 సెకన్లతో రెండవ స్థానంలో, అశ్విని ఆర్ 1 నిమిషం 2.41 సెకన్లతో మూడవ స్థానంలో నిలిచారు. కేరళలో జరుగుతున్న నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ కాంపిటీషన్-2025లో భాగంగా పోల్‌వాల్ట్ క్రీడలో సరికొత్త జాతీయ రికార్డు నమోదైంది. పురుషుల విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన దేవ్‌కుమార్ మీనా 5.35 మీటర్లు ఎత్తుకు దూకాడు. తద్వారా గతంలో తన పేరిటే ఉన్న (5.32 మీటర్ల) రికార్డును బ్రేక్ చేసి స్వర్ణం సాధించాడు. ఈ పోటీలలో తమిళనాడు అథ్లెట్లు గౌతమ్ (5.15 మీటర్లు), రీగన్ (5.10 మీటర్లు) వరుసగా రజతం, కాంస్యం గెలుచుకున్నారు. పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో యశస్ పలాక్ష 49.32 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయంతో స్వర్ణం సాధించాడు. పురుషుల హ్యామర్ త్రోలో దమ్నీత్ సింగ్ 68.30 మీటర్లు దూకి స్వర్ణం గెలుచుకోగా, ప్రవీణ్ కుమార్ రజతం, గుర్దేవ్ సింగ్ కాంస్యం సాధించారు. మహిళల ట్రిపుల్ జంప్‌లో నిహారిక వశిష్ట్ 13.49 మీటర్లు దూకి స్వర్ణం సాధించింది.

# పాక్ సూపర్ లీగ్‌లో న్యూజిలాండ్ విధ్వంసకర వీరుడి హావా

### పాక్ ప్లేయర్‌ను సొంత అడ్డాలో నిలదీత

న్యూఢిల్లీ: న్యూజిలాండ్ విధ్వంసకర వీరుడు కొలిన్ మున్రో ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్-2025 ఆడుతున్నాడు. ఈ లీగ్‌లో అతను డిఫెండింగ్ ఛాంపియన్ ఇస్లామాబాద్ యునైటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇస్లామాబాద్ ముల్తాన్ సుల్తాన్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్లఓ ఇస్లామాబాద్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపులో మున్రో కీలకపాత్ర పోషించాడు. 28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 45 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో మున్రో ఆటతీరుతో కాకుండా వార్తలో ప్రముఖంగా నిలిచాడు. మున్రో బ్యాటింగ్ చేస్తుండగా సుల్తాన్స్ బౌలర్ ఇఫ్తికార్ అహ్మద్‌తో గొడవ జరిగింది. ఇన్నింగ్స్ 10వ ఓవర్ మూడో బంతిని ఇఫ్తికార్ బ్లాక్ హోల్‌లోకి వేయగా, మున్రో దాన్ని విజయవంతంగా అడ్డుకున్నాడు. అయితే ఇఫ్తికార్ చక్ (చట్ట విరుద్ధమైన బౌలింగ్ శైలి) చేస్తున్నాడని మున్రో ఆరోపించాడు. దీంతో ఒక్కసారిగా సహనం కోల్పోయిన ఇఫ్తీకార్ మున్రో వైపు దూసుకొచ్చి ఏదో అన్నాడు. దీనికి మున్రో కూడా ధీటుగానే సమాధానం చెప్పాడు. చకింగ్ చేస్తున్నావని చెప్పడంలో తప్పేముందని నిలదీశాడు. మధ్యలో సుల్తాన్స్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ జోక్యం చేసుకున్నాడు. అతను కూడా మున్రోతో వాగ్వాదానికి దిగాడు. దీంతో మైదానంలో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు అంపైర్ల జోక్యంతో పరిస్థితులు చక్కబడ్డాయి. లీగ్ వారిదే కావడంతో మున్రో చేసేదేమీ లేక బ్యాటింగ్‌ను కొనసాగించాడు. ఛేదనలో తన జట్టు విజయానికి మంచి పునాది వేసి ఔటయ్యాడు. అండ్రీయస్ గౌస్ (80 నాటౌట్) చివరి వరకూ క్రీజ్‌లో ఉండి ఇస్తామాబాద్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఈ మ్యాచ్‌లో ఇఫ్తికార్ 2 ఓవర్లు వేసి వికెట్ లేకుండా 20 పరుగులు సమర్పించుకున్నాడు.



# ఆరెంజ్ ఆర్మీ దారుణ ప్రదర్శన

### అద్భుతం జరిగితేనే ప్లే ఆఫ్స్

### బలహీనంగా మారిన బలమైన బ్యాటింగ్

న్యూఢిల్లీ: ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ దారుణ ప్రదర్శన కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్‌తో 23ఏ ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ఆరెంజ్ ఆర్మీ 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇది సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆరో ఓటమి. హాట్ ఫేవరేట్‌గా, డిఫెండింగ్ రన్నరప్‌గా ఈ సీజన్ బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ చెత్త ప్రదర్శనతో దాదాపుగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. అద్భుతం జరిగితే తప్పా ఆరెంజ్ ఆర్మీ ప్లే ఆఫ్స్ చేరలేదు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 286 పరుగుల రికార్డ్ స్కోర్ నమోదు చేసి భారీ విజయంతో ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో ఘోర పరాజయాలను చవిచూసింది.

పంజాబ్ కింగ్స్‌తో 246 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి రెండో విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఆరెంజ్ ఆర్మీ.. అనంతరం ముంబై ఇండియన్స్‌తో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడి 6 పరాజయాలతో పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో కొనసాగుతోంది. లీగ్ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇంకా 6 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లే ఆఫ్స్ చేరాలంటే సన్‌రైజర్స్ ఈ 6 మ్యాచ్‌లకు 6 గెలవాలి. అప్పుడే 16 పాయింట్లతో టోర్నీలో ముందడుగు వేయగలదు. ఈ 6 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ ఓడినా ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. సన్‌రైజర్స్ నెట్ రన్‌రేట్ (-1.361) కూడా దారుణంగా ఉంది. కాబట్టి తదుపరి 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించడమే కాకుండా నెట్ రన్‌రేట్ కూడా మెరుగుపర్చుకోవాలి. మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడితే మాత్రం సన్‌రైజర్స్ హైదరాబాద్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమిస్తోంది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో చెన్నై సూపర్ కింగ్స్‌తో ఈ నెల 25న, గుజరాత్ టైటాన్స్‌తో మే 2న, ఢిల్లీ క్యాపిటల్స్‌తో మే 5న, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో 10, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో 13న, లక్నో సూపర్ జెయింట్స్‌తో మే 18న ఆడనుంది.

ఇందులో రెండు మ్యాచ్‌లు మాత్రమే హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో ఉన్నాయి. ఈ 6 మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ విజయం సాధించాలంటే అద్భుత ప్రదర్శన కనబర్చాలి. ఇక సన్‌రైజర్స్ ప్రధాన బలమైన బ్యాటింగే బలహీనంగా మారింది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి ఘోర వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. పరిస్థితులతో సంబంధం లేకుండా బ్యాట్‌ను ఊపుతూ సన్‌రైజర్స్ బ్యాటర్లు మూల్యం చెల్లించుకుంటున్నారు. జట్టులో ఒక్క స్ట్రోక్ మేకింగ్ బ్యాటర్ లేకపోవడం బలహీనతగా మారింది. పేలవ బ్యాటింగ్‌కు తోడు చెత్త బౌలింగ్ జట్టుకు తీవ్ర నష్టం చేస్తోంది. స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకపోవడం, అనుభవం కలిగిన మహమ్మద్ షమీ తేలిపోతుండటం, సిమర్జిత్ సింగ్, ఉనాద్కత్, ఇషాన్ మలింగా వంటి బౌలర్లపై నమ్మకం ఉంచే పరిస్థితి లేకపోవడం సన్‌రైజర్స్ కష్టాలను రెట్టింపు చేస్తోంది.

## వాణిజ్యం

# 7.39 లక్షల మందికి కొత్తగా ఇపిఎఫ్ఒ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఇపిఎఫ్ఒ సామాజిక భద్రతా పథకం కిందకు ఫిబ్రవరి నెలలో నికరంగా రూ.16.10 లక్షల మంది సభ్యులు చేరారు. 2024 ఫిబ్రవరి నెలలో సభ్యుల నికర చేరికతో పోలిస్తే 4శాతం ఎక్కువ మందికి ఉపాధి లభించినట్లు ఇపిఎఫ్ఒ పేరోల్ గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఇందులో 7.39 లక్షల మంది కొత్తగా చేరారు. పెరుగుతున్న ఉపాధి అవకాశాలు, ఉద్యోగుల ప్రయోజనాలపై విస్తృతమవుతున్న అవగాహన, ఇపిఎఫ్ఒ అవగాహన కార్యక్రమాలు కొత్త సభ్యుల చేరిక పెరిగేందుకు కారణమని కార్మిక శాఖ తన ప్రకటనలో పేర్కొంది. కొత్త సభ్యుల్లో 4.27 లక్షల మంది 18-25 యేళ్ల వయసు నుంచి ఉన్నారు. మొత్తం కొత్త సభ్యుల్లో వీరి వాటాయే 58 శాతంగా ఉంది. అంటే సంఘటిత రంగంలో వీరు మొదటిసారి ఉపాధి పొందినట్లు తెలుస్తోంది. సుమారుగా 13.18 లక్షల మంది సభ్యులు ఒక సంస్థను వీడి మరో సంస్థలో చేరిపోయారు. గతేడాది ఇదే నెలలో పోల్చి చూస్తే 12శాతం పెరుగుదల నమోదైంది. పాత ఖాతాను మూసివేయకుండా, కొత్త సంస్థకు బదిలీ చేసుకున్నారు. ఫిబ్రవరిలో ఇపిఎఫ్ఒలో నికరంగా చేరిన సభ్యుల్లో 3.37 లక్షల మంది మహిళలు కావడం గమనార్హం. 2024 ఫిబ్రవరి గణాంకాలతో పోలిస్తే 9.23శాతం పెరుగుదల నమోదైంది. ఇందులో 2.08 లక్షల మంది కొత్తగా చేరారు. 2024 ఫిబ్రవరితో పోలిస్తే కేవలం 1.26 శాతమే పెరిగింది. అత్యధికంగా మహారాష్ట్ర నుంచి ఫిబ్రవరిలో 20.90 శాతం సభ్యులు నికరంగా చేరారు. ఆ తర్వాత తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, హర్యానా, ఢిల్లీ, తెలంగాణ, యుపి నుంచి 5శాతానికిపైన సభ్యులు నమోదయ్యారు. ఫిష్ ప్రాసెసింగ్, నాన్ వెజిటేరియన్ ఆహార కేంద్రాలు, సొసైటలు, క్లబ్‌లు, స్వీపింగ్‌సేవల్లో సభ్యుల చేరిక పెరిగింది. ఎగుమతి సేవల్లో సభ్యుల చేరిక 41.72శాతంగా ఉంది.




# సెన్సెక్స్, నిఫ్టీ లాభాలకు బ్యాంకింగ్ బ్రేక్



ముంబై, ఏప్రిల్ 24: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకే తాలు, లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడం వంటి కారణాలతో సూచీలు నష్టాలు చవిచూశాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు కొనసాగగా, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, అమెరికా చైనా మధ్య వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టడంతో సూచీలు మోస్తరు నష్టాలకు పరిమితమయ్యాయి. మొత్తానికి సూచీల ఏడు రోజుల లాభాల ర్యాలీకి బ్రేక్ పడింది. సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్కు దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,058.43 (క్రితం ముగింపు 80,116.49) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 79,724.55 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 315 పాయింట్ల నష్టంతో 79,801.43 వద్ద ముగి సింది. నిఫ్టీ సైతం 82 పాయింట్లు నష్టంతో 24,246 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 17 పైసలు బలపడి రూ.85.28గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.47 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,344 డాలర్ల వద్ద ట్రేడయింది.

# ప్రభుత్వ బాధ్యతల నుంచి మస్క్ వెనక్కి



వాషింగ్టన్, ఏప్రిల్ 24: ప్రపంచ కుబేరుడు, దిగ్గజ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనతో చేపట్టిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)లో తన ప్రమేయాన్ని గణనీయంగా తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. డోజ్‌కు కేటాయిస్తున్న సమయాన్ని వచ్చే నెల నుంచి తగ్గించబోతున్నట్లు చెప్పారు. టెస్లాపై దృష్టిసారించాలనే ఉద్దేశంతో వారానికి ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే డోజ్‌కు సమయం కేటాయిస్తానని మస్క్ పేర్కొన్నారు. టెస్లాపై దృష్టిసారిస్తూ అధిక సమయం దానికే కేటాయించబోతున్నట్లు మస్క్ తీసుకున్న నిర్ణయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఎలాన్ మస్క్ డోజ్ బాధ్యతలకు అధిక సమయం కేటాయించనప్పటికీ ట్రంప్ మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసిన సందర్భంగా మస్క్ తెలివి తేటలు, దేశభక్తిని కొనియాడారు. ఫెడరల్ సంస్కరణల్లో ఆయన చేసిన కృషిని సమర్థించారు. 2025 మొదటి త్రైమాసికంలో టెస్లా లాభాలు 71శాతం క్షీణించాయి. మస్క్ సంపద తగ్గడానికి తాను వ్యాపారాల్లో పెరుగుతున్న రాజకీయ ప్రమేయమే కారణమని తెలుస్తోంది. ట్రంప్ ఎన్నికల ప్రచారానికి మస్క్ భారీగా ఖర్చుచేశారు. దీంతో అమెరికా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ అధిపతిగా బాధ్యతలు స్వీకరించారు.

# ఆపిల్, మెటాలపై 'ఇయు' భారీ జరిమానా..

వాషింగ్టన్, ఏప్రిల్ 24: ఆపిల్, మెటాపై ఐరోపా సమాఖ్య వేసిన భారీ జరిమానాను అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. ఇదో కొత్తరకం దోపిడీ అని ఆగ్రహం వ్యక్తంచేసింది. అమెరికా కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటే సహించబోమని హెచ్చరించింది. అమెరికన్ కంపెనీలను ప్రత్యేకంగా లక్ష్యం చేసుకొని, బలహీనపరిచే, ఆవిష్కరణలను అణచివేసే, సెన్సార్ షిప్‌ను అనుమతించే చర్యలను ప్రత్యక్ష ముప్పుగా పరిగణిస్తాం అని పేర్కొంది. ఆపిల్, మెటాపై ఐరోపా సమాఖ్య నియంత్రణ సంస్థలు భారీ జరిమానా విధించాయి. యాపిల్‌పై 500 మిలియన్ యూరోల (దాదాపు రూ.5,000 కోట్లు) అపరాధ రుసుమును యూరోపి యన్ కమిషన్ విధించింది. యాప్ స్టోర్‌కు వెలుపల, తక్కువ ధర ఉండే ఆప్షన్లకు వెళ్లకుండా యాప్ తయారీదార్లను ఆపిల్ అడ్డుకుం టోందనే కారణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగదార్లను వ్యక్తిగతీకరించిన ప్రకటనలు చూడడం లేదా వాటిని చూడకుండా ఉండడానికి డబ్బులు చెల్లించేలా బలవంతం చేసినందుకు మెటా ప్లాట్‌ఫామ్స్‌పై 200 మిలియన్ యూరోల(సుమారు రూ.2000 కోట్లు) జరిమానా వేసింది. 60 రోజుల్లోగా యాపిల్, మెటా సంస్థలు యూరోపియన్ కమిషన్ నిర్ణయాలు అమలుచేయాలి. ఈయూ కూటమిపైనా ట్రంప్ సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికైతే 90 రోజుల విరామం ప్రకటించారు. అమెరికా విధించిన సుంకాలు అన్యాయంగా ఉన్నాయని, నష్టదాయకమైనవని ఈయూ భావిస్తోంది. దీనివల్ల ఇరువైపులా మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం ముప్పు వాటిల్లుతుందని యూరోపియన్ కమిషన్ పేర్కొంది. తాము ఆశించినట్లుగా ఇరుదేశాల మధ్య న్యాయమైన రీతిలో చర్చలు జరిగితే.. ప్రతీకార చర్యలను ఎప్పుడైనా నిలిపివేసే అవకాశం ఉంటుందని గతంలో తెలిపింది. ఈ నేపథ్యంలో ఈయూ జరిమానా, వైట్‌హౌస్ హెచ్చరికలు చోటు చేసుకున్నాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.